ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 174 పేజీలు: 10+4 వెల: 6.50



అమెరికా అధ్యక్ష ఎన్నిక బరిలోకి కమలాహ్యారిస్ 5లో

ఎటిఎల్‌వి ప్రయోగం విజయవంతం 7లో


## పార్లమెంటులో రాజకీయాలు వద్దు

### బడ్జెట్ సమావేశాలకు ముందు ప్రధాని మోడీ



పార్లమెంటు వద్ద మీడియాతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 22:** రాజకీయాలు చేసేందుకు పార్లమెంటు వేదిక కాదని దేశం కోసం ఉందని ప్రధానిమోడీ ప్రతిపక్షాలకు హితబోధచేసారు. పార్లమెంటు సమావేశాలకు ముందు ఆయన మాట్లాడుతూ మనం 2029 ఎన్నికల్లోమరోసారి పోటీ పడదామని అప్పటివరకూ పార్లమెంటును మహిళలు, రైతులు,యువ జీవితాలను బాగుచేసేందుకు వినియోగించుకుందాం అని పేర్కొన్నారు. సభలో నిరంతరం గందరగోళం వల్లకొందరు సభ్యులు తమ పాయింట్లను చెప్పలేకపోతున్నారని అన్నారు. ప్రజలు తీర్పు ఇచ్చేసారి చెప్పినమోడీ ఇక ఆ రాజకీయాలనుంచి పార్టీలు బయటకు వచ్చి దేశం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. కొన్ని పార్టీలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పార్లమెంటు సమయాన్ని ఉపయోగించుకున్నాయని, ప్రతికూల రాజకీయాలుచేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేసారు. గతసెషన్‌లో తనను మాట్లాడనీయకుండాచేయాలని విపక్షాలు యత్నించాయని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఎత్తుగడకు తావులేదన్నారు. ఈ సారిప్రవేశపెట్టబోయే బడ్జెట్ అత్యంత కీలకమైనదని ప్రధాని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లకు తమకు కార్యనిర్దేశంచేసేదిగా ఈ బడ్జెట్

>>2

# మూసీ ప్రక్షాళనకు రూ.10వేల కోట్లివ్వండి

### జల్‌శక్తి మంత్రి సిఆర్ పాటిల్‌ను కోరిన ముఖ్యమంత్రి రేవంత్

### కేంద్ర మంత్రులు హర్‌దీప్‌సింగ్, ప్రహ్లాద్ జోషీతో కూడా భేటీ

### గ్యాస్ సబ్సిడీ, పౌరసరఫరాలపై చర్చలు

### రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కేంద్రానికి వినతి



సోమవారం కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయిన సిఎం రేవంత్, డి. సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై22:** బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులు,కీలక ప్రాజెక్టులను సాధించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన చేపట్టారు. సోమవారంనాడు వరుసగా కేంద్ర మంత్రులు సిఆర్ పాటిల్,హర్‌దీప్ సింగ్ పూరీ,ప్రహ్లాద్ జోషిలతో భేటీ ఆయన ముఖ్యమంత్రి,పలు అంశాలపై వినతులు అందించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద రూ.10వేల కోట్లు కేటాయించాలని కేంద్ర జల్‌శక్తి మంత్రి సిఆర్ పాటిల్‌కు సిఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న మూసి నదిని దేశంలో మరెక్కడ లేని విధంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని కేంద్రమంత్రికి సిఎం వివరించారు. హైదరాబాద్ నగరంలోని మురికి నీరు అంతా మూసీలో చేరుతోందని, దానిని శుద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని జల్‌శక్తి మంత్రికి ముఖ్యమంత్రి తెలిపారు. మూసీ చేరే మురికి నీరును శుద్ధి చేయడం, వరద నీటి కాల్వల నిర్మాణం,స్థాయి పెంపు,మూసీ సుందరీకరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద దక్కన్ పీఠభూమిలోని నదుల పరిరక్షణ, అభివృద్ధికి కేంద్రం యోచిస్తున్నందున మూసీలో కలిసే మురికి నీటి శుద్ధి పనులకు రూ.4వేల కోట్లు కేటాయించాలని కోరారు.గోదావరి జలాలను ఉస్మాన్‌సాగర్,

>>2

# నిరంతరం అప్రమత్తం



భద్రాచలం వద్ద గోదావరిని పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి



భద్రాచలం వద్ద గోదావరిలోకి భారీగా చేరిన వరద నీరు

### ప్రాణనష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

### వాగుల వద్దకు ప్రజలు రాకుండా పర్యవేక్షించాలి

### సెప్టెంబర్ మొదటి వారం వరకు ఎవ్వరూ సెలవు పెట్టొద్దు

### వైద్య పరికరాలు, మందులు అందుబాటులో ఉండాలి

### విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగొద్దు

### ఫిర్యాదులు వస్తే అధికారులపై వేటు: మంత్రి పొంగులేటి

**భద్రాచలం, ప్రభాతవార్త:** భద్రాచలం వద్ద గోదావరి 55 అడుగులకు వచ్చే అవకాశం ఉన్నందున ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించడానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం సబ్‌కలెక్టర్

>>2

**గోదావరి కన్నెర్ర!**

భద్రాద్రి వద్ద 2వ ప్రమాద హెచ్చరిక దాటి ప్రవాహం

3లో

## కాళేశ్వరం వద్ద ఉగ్రరూపం

### మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు



కాళేశ్వరం వద్ద నిండు గోదావరి

**కాళేశ్వరం, జూలై 22, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం వారం రోజుల నుండి మహారాష్ట్ర నుండి

>>2

## నేటి నుంచి బడ్జెట్ అసెంబ్లీ

### మూడంచెల భద్రతతో సర్వం సిద్ధం

### పద్దులు 25న ప్రవేశపెట్టనున్న మంత్రి భట్టి

### ఆగస్టు 2 వరకు సభ కొనసాగే అవకాశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై22:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధమైంది. మూడంచెల భద్రతతో ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు మొదలవుతుండగా, బుధవారం నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. అసెంబ్లీ సమావేశాలకు ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా పోలీస్ శాఖ పటిష్ట భద్రత ఏర్పాటు చేసింది. సమావేశాలు జరిగేటప్పుడు వివిధ వర్గాలు ఆందోళనలు చేసే అవకాశం ఉండటంతో గన్‌పార్క్ వద్ద, అసెంబ్లీ ప్రవేశ ద్వారా వద్ద,అసెంబ్లీ పరిసరాలోన పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించనున్నారు. అసెంబ్లీ సమావేశాలకు సివిల్ పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ పోలీసులు కూడా బందోబస్తు నిర్వహిస్తారు. పాస్‌లు లేకుండా ఎవరినీ అనుమతించేది లేదని పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి. పాస్‌లు ఉన్నా కూడా తనిఖీలు నిర్వహించి తర్వాతే అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతి ఇస్తారని అధికారులు తెలిపారు. మొదటి రోజున ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లాస్య నందితకు సభలో నివాళులు అర్పిస్తారు. ఈ సందర్భంగా సభ మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగే అవకాశం ఉంది. ఆ తర్వాత అసెంబ్లీ బిజినెస్ అడ్వైజరీ కమిటీ(బిఏసీ) సమావేశం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన జరగనుంది. బిఏసీ సమావేశాల్లో బిఆర్ఎస్,బిజెపి,కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులతో పాటు అసెంబ్లీ సమావేశాల మంత్రి, సిఎం రేవంత్‌రెడ్డి కూడా పాల్గొంటారు. అసెంబ్లీ

>>2

## కొత్త న్యాయ చట్టాలపై రాష్ట్ర వైఖరేమిటి?

### సిఎం రేవంత్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై22:** దేశంలో అమలులోకి వచ్చిన నూతన న్యాయ చట్టాలపైన రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరివెల్లడించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సోమవారం బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ అంటేనే పోరాటల గడ్డ... ఉద్యమాల గడ్డ, పౌర హక్కుల పరిరక్షణ కోసం ఎంతటి త్యాగినికైనా సిద్ధపడే స్వభావం ఉన్న నేల ఇది అని,ప్రజాస్వామ్య హకునకల కోసం ఉక్కుపిడికిళ్లు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయని, అలాంటి తెలంగాణ రాష్ట్రంలోనూ ఇటీవల కేంద్రం తెచ్చిన చట్టాలతో అలజడి రేగోతోందన్నారు. దేశంలో అమలులోకి వచ్చిన నూతన న్యాయ చట్టాలపై అనేక అందోళనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ఐపిసి,సిఆర్పీసి,ఐఎవి స్థానంలో భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిఇక్ సురక్షా సంహిత,భారతీయ సాక్ష్య అధినియం అమలులోకి వచ్చాయని, వివిధ వర్గాల నుంచి నూతన చట్టాలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ చట్టాలలో ఉన్న పలు నిబంధనలను,సెక్షన్లు ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించేలా,వ్యక్తిస్వేచ్ఛను హరించేలా ఉన్నాయని హక్కుల సంఘాలు, ప్రజాసంఘాలు, మేధావులు అభిప్రాయం పడుతున్నారన్నారు. న్యాయమైన డిమాండ్ల పరిస్కారం కోసం నిరసనలు,ఉద్యమాలు చేసే ప్రజలకు ప్రతికూలంగా కొత్త చట్టాలు ఉన్నాయన్నారు.

## వచ్చే 5 నుంచి లాసెట్ కౌన్సెలింగ్

### 24న నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్, పీజీ లాసెట్-2024 కౌన్సెలింగ్‌ను ఆగస్టు 5 నుంచి ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 24న జారీ చేయనున్నారు. లాసెట్, పీజీ లాసెట్-2024 అడ్మిషన్ల కమిటీ సమావేశం సోమవారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగింది. సమావేశంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ వెంకటరమణ, ప్రొఫెసర్ మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్‌తోపాటు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రేమష్ బాబు పాల్గొన్నారు. అనంతరం కౌన్సెలింగ్‌కి సంబంధించిన షెడ్యూల్‌ను జారీ చేశారు. ఈ నెల 24న నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. ఆగస్టు5 నుంచి20 వరకు విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించారు. ఇదే సమయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా చేపట్టనున్నారు. ఇక స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఆగస్టు 7 నుంచి 10 వరకు నిర్వహిస్తారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను ఆగస్టు 21న విడుదల చేస్తారు. వెబ్ ఆప్షన్లను ఆగస్టు 22, 23 తేదిల్లో ఇవ్వనున్నారు. 24న ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. ఇక మొదటి విడత సీట్ల కేటాయింపును ఆగస్టు 27న చేపడతారు. సీటు పొందిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ట్యూషన్ ఫీజు చెల్లించి ఆగస్టు28 నుంచి 30తేదిల్లో ఆయాకాలేజీల్లో చేరాలని సూచించారు.

>>2



# 6.5-7% మధ్య భారత్ జిడిపి

### జిఎస్‌టి అమలు, ఐబిసి కోడ్‌తో అభివృద్ధికి బాటలు

### ఆర్థిక సర్వేలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, జులై 22:** భారత్ స్థూల దేశీయోత్పత్తి అంటే జిడిపి 2025 ఆర్థిక సంవత్సరంలో 6.5 నుంచి 7శాతానికి నమోదవుతుందని ఆర్థికసర్వే ప్రస్తావించింది. అంతేకాకుండా మార్కెట్‌నిపుణులు కూడా అంచనాలను మరింతగా ఎక్కువగా చూస్తున్నట్లు వెల్లడించింది. రిజర్వుబ్యాంకు 7.2శాతం ఆర్థికవృద్ధి నమోదవుతుందనిఅంచనా వేసింది. అందుకు అనుగుణంగానే ఏడుశాతం అంచనాలు ఉన్నాయని సర్వేలోప్రస్తావించారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ఆసియా అభివృద్ధి బ్యాంకులు కూడా ఆర్థికవృద్ధి 7శాతంగా ఉంటుందని అంచనావేసాయని సర్వేలోప్రస్తావించారు. జిఎస్టీ అమలు, ఐబిసి కోడ్ వంటివి నిర్మాణాత్మక సంస్కరణలతోనే ఆర్థికవృద్ధికి బాటలు వేసిందని సర్వేలోప్రస్తావించారు. గడచిన మూడేళ్లలో ప్రైవేటు మూలధన రూపకల్పన మరింతగాపెరిగిందని, అయితే విదేశాల నుంచి అతిగా కారుచౌకగా వస్తున్న దిగుమతులు భవిష్యత్తులో కొంతప్రభావంచూపిస్తాయన్నారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా వాస్తవ జిడిపి వృద్ధి 6.5నుంచి ఏడుశాతంగా ఉంటుందని తేలింది.అయితే మార్కెట్‌నిపుణుల అంచనాలు మాత్రం మరింత ఎక్కువ ఉంటున్నాయని సర్వే ప్రస్తావించింది. ప్రస్తుత జిడిపి అంచనాలు గత కరోనాకుముందున్న స్థాయిలో ఉన్నాయని, కరోనా తర్వాత రికవరీ స్థాయికి కూడా

>>2

## పద్మశ్రీ విజేతలకు 25 వేల పింఛన్

### జిఓ జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** కనుమరుగు అవుతున్న కళలను గుర్తించి వాటిని భవిష్యత్తు తరాలకు అందించే కళాకారులకు ప్రోత్సాహించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వం లోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అందులో భాగంగా పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న గడ్డంసమ్మయ్య, దాసరి కొండప్పకు ప్రతీ నెలా రూ.25 వేలు ప్రత్యేక పింఛన్ మంజూరు చేస్తూ జీవో జారీ చేశామన్నారు. కాగా, పద్మ విభూషణ్, పద్మశ్రీ పురస్కార విజేతలకు సన్మాన కార్యక్రమంలో పద్మశ్రీ పురస్కార గ్రహీతలకు రూ.25 వేలు పెన్షన్ ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారనీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉత్తర్వులు జారీ చేశామన్నారు. భాష, సాంస్కృతిక శాఖ ద్వారా వీరికి పింఛన్ డబ్బులు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయనున్నారు.

# వరంగల్ రైతు సభకు రండి

### రాహుల్ గాంధీని ఆహ్వానించిన సిఎం రేవంత్

### సోనియా, ప్రియాంక గాంధీలతో కూడా భేటీ



సోమవారం న్యూఢిల్లీలో రాహుల్ గాంధీతో భేటీ అయిన సిఎం రేవంత్, డి. సిఎం భట్టి, మంత్రి ఉత్తమ్ తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై22:** టిపిసిసి అధ్యక్షుడు,ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సోమవారం ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడిపారు.పలువురు కేంద్ర మంత్రులను కలిసిన తర్వాత కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీని కలిసి తెలంగాణలో తాజా రాజకీయ పరిణామాలపై వివరించారు. రైతులకు మొదటి విడతలో చేసిన రుణ మాఫీ అంశాన్ని సోనియాగాంధీకి సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వివరించారు. సోనియా గాంధీ నివాసంలో కాంగ్రెస్ అగ్రనేత,పార్లమెంట్‌లో విపక్ష నేత రాహుల్‌గాంధీని కలిశారు. ఆయన వెంట డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ ఉన్నారు. ఈ సందర్భంగా రైతు రుణ మాఫీ, వరంగల్ సభపై రాహుల్‌తో చర్చించారు. అనంతరం వరంగల్ సభకు రావాలని రాహుల్‌కు సిఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. అయితే వరంగల్ సభను సిఎం రేవంత్ టీమ్ అమెరికా పర్యటన ప్రారంభం(ఆగస్టు 3) కాక ముందే నిర్వహించాలనుకుంటే అసెంబ్లీ సమావేశాలను తొందరగా ముగించుకోవాల్సి ఉంటుంది. లేదా సిఎం అమెరికా పర్యటన ముగిసిన(ఆగస్టు 11) తర్వాతే నిర్వహించే అవకాశం ఉంటే అగస్టు 15 తర్వాత సభను నిర్వహించవచ్చునని తెలుస్తోంది. ఆగస్టు 15లోగా రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ కార్యక్రమం

>>2

# రూ.10వేల కోట్లివ్వండి

>> హిమాయత్‌సాగర్‌లతో నింపేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టులకు రూ.6వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. ఈ 2 చెరువులను గోదావరి నీటితో నింపితే హైదరాబాద్ నీటి ఇబ్బందులు తీరడంతో పాటు మూసీ నది పునరుజ్జీవనానికి తోడ్పడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

**రూ.16,100 కోట్లు అవసరం...**



సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ అయిన సిఎం రేవంత్

జల్ జీవన్ మిషన్ కింద తెలంగాణకు నిధులు విడుదల చేయాలని జల్‌శక్తి మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. 2019 లెక్కల ప్రకారం జల్ జీవన్ మిషన్ కింద రాష్ట్రంలో 77.60 శాతం ఇళ్లకు నల్లా నీరు అందుతోందని వివరించారు. ఆఇళ్లతో పాటు పిఎంఎవై (అర్బన్),(రూరల్) కింద చేపట్టే ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని,ఇందుకు మొత్తంగా రూ.16,100 కోట్లు అవసరమవుతాయని కేంద్ర మంత్రికి సిఎం తెలియజేశారు. 2019లో జల్ జీవన్ మిషన్ ప్రారంభించినా నేటివరకు రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదని, ఈ ఏడాది నుంచి నిధులు విడుదల చేయాలని సిఎం కేంద్ర మంత్రిని కోరారు. గోదావరి జలాలను ఉస్మాన్‌సాగర్,హిమాయత్‌సాగర్‌లతో కలిపే పనులకు సాయంచేయాలని కోరారు.రాష్ట్రంలో 7లక్షల 85వేల ఇళ్లకు నల్లా కలెక్షన్లు లేవన్న సిఎం,జల్ జీవన్ మిషన్ నిధులు విడుదల చేయాలని మంత్రి సిఆర్ పాటిల్‌ను కోరారు. సిఎం వెంట డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, సిఎం కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి,ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు. అంతకు ముందు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సిఎం కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌లను వెంట తీసుకుని సిఎం రేవంత్‌రెడ్డి కలిశారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా తమ ప్రభుత్వం రాష్ట్రంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్న విషయాన్ని హర్దీప్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లిన రేవంత్‌రెడ్డి వినియోగదారులకు ఇచ్చే రాయితీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు చెల్లించే అవకాశం ఇవ్వాలని కోరారు. తాము ముందుగానే సబ్సిడీ చెల్లిస్తామని రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయాలని గ్యాస్ ఏజెన్సీలను గతంలోనే కోరినా సానుకూలత వ్యక్తం కాలేదన్నారు. ప్రస్తుతం వినియోగదారులు సిలెండర్‌కు పూర్తిగా డబ్బులు చెల్లించిన తర్వాత సబ్సిడీ అందుతుండటంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. గ్యాస్ సిలిండర్లకు చెందిన సబ్సిడీని ముందుగానే ఓఎంసీలకు చెల్లించేందుకు అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అలా చేస్తే వినియోగదారులు రూ.500 చెల్లించి సిలిండర్ తీసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ముందుగానే రాయితీని తాము ఓఎంసీలకు చెల్లిస్తున్నందున ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఆలా వీలుకాని పక్షంలో వినియోగదారులకు తమ ప్రభుత్వం చల్లెంచే సబ్సిడీని 48 గంటల్లోపు అందేలా చూడాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు.

**పౌరసరఫరాల శాఖ బకాయిలు విడుదల చేయండీ**

ధాన్యం సేకరణ,బియ్యం సరఫరాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నుంచి రావాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహేర,పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2014-15 ఖరీఫ్ కాలంలో అదనపు లేవీ సేకరణకు సంబంధించి రూ.1468.94 కోట్ల రాయితీని పెండింగ్‌లో పెట్టారని కేంద్ర మంత్రికి సిఎం తెలియజేశారు. అందుకు సంబంధించిన అన్ని పత్రాలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని గుర్తు చేశారు. అందువలన బకాయిపడిన ఆ మొత్తాన్ని విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు.ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన 89,987.730 మెట్రిక్ టన్నుల బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధృవీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. అలాగే 2021 మే నుంచి 2022 మార్చి వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఏ(నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ,79.09 కోట్లు వెంటనేప విడుదల చేయాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. సిఎం వెంట డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఖమ్మ,జహీరాబాద్ ఎంపీలు రామసహాయం రఘురామిరెడ్డి, సురేష్ షెట్కార్ తదితరులు ఉన్నారు.

# 6.5-7% మధ్య భారత్ జిడిపి

>> చేరినట్లు తేలిందన్నారు. అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లు గత ఏడాదిగా గరిష్టస్థాయిలకు వెళ్లాయని, ఇన్వెస్టర్లు కూడా ప్రపంచ ఆర్థిక విస్తరణపై బెట్టింగ్‌లతో ఉన్నట్లు సర్వేలో ఉటంకించారు. కుటుంబ ఆర్థిక స్థితులు, కార్పొరేట్ విలువలు వంటివి కొంతమేర వృద్ధికి ప్రతిబంధకాలు కావచ్చని చెపుతున్నారు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో నియామకాలు 2024లో తగ్గాయని అన్నారు. అయితే ఇక రానున్న కాలంలో ఎంతమాత్రం తగ్గవని, క్రమేపీ పెరుగుతాయని ఆర్థికసర్వే ప్రస్తావించింది.

**12రెట్లు పెరిగిన రక్షణరంగ ఎగుమతులు**

భారత రక్షణరంగంలో ఎగుమతులు రికార్డుస్థాయికి పెరిగాయని ఆర్థికసర్వేలో ప్రస్తావించారు. 2023-24 సంవత్సరంలో 2.5 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అంతకుముందు ఏడాది రెండు బిలియన్ డాలర్లనుంచి మరో 50కోట్ల డాలర్లు పెరిగాయనిఆర్థిక మంత్రి వివరించారు. మిలిటరీ సామగ్రి, వ్యవస్థలు 12 రెట్లు ఎగుమతులు పెరిగాయని 2017లో కేవలం 20 కోట్లు డాలర్లకు మాత్రమే ఉన్న ఎగుమతులు 12 రెట్లు పెరిగాయన్నారు. 2015నుంచి 2019 వరకూ భారత్ ఎక్కువ ఆయుధ దిగుమతులపైనే ఆధారపడిందని, ఈపరిస్థితిలో మార్పు వచ్చింది. ఇపుడు ఆయుధ ఎగుమతులుచేసే 25 దేశాల జాబితాలో ఒకటిగా చేరింది. భారత్‌లో రక్షణరంగ ఉత్పత్తి 74,054 కోట్లనుంచి 1,08,684 కోట్లకు పెరిగాయి. అంటే 1.09 లక్షలకోట్లుగా ఉన్నట్లు తేలింది. అంతకుముందు ఏడాదితోపోలిస్తే 2024 ఆర్థికసంవత్సరంలో 1.27 లక్షలకోట్లకు పెరిగింది. 16.7శాతం వృద్ధిని నమోదుచేసాయి. రక్షణ రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం ఎక్కువ పెరిగింది. రక్షణరంగ ప్రభుత్వ అండర్‌టేకింగ్స్ సంస్థలు గతంలో ఎన్నడూ లేనంతగా ఎగుమతులు చేస్తున్నట్లు ఆర్థిక సర్వేలోప్రస్తావనకు వచ్చింది. అలాగే ఎగుమతి దారుల సంఖ్యకూడా 1507 కోట్లకు పెరిగింది.

# నిరంతరం అప్రమత్తం

>> కార్యాలయంలోని సమావేశ మందిరంలో గోదావరి వరదల సమయంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలపై భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్, ఎస్పీ రోహిత్‌రాజ్, ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రమాదం అనేది చెప్పి రాదని, నిరంతరంగా వర్షాలు కురవడం వల్ల గోదావరికి పైన ఉన్నటువంటి నదుల నుంచి వరద ప్రభావం పెరిగిందని, ప్రవాహానికి తగినట్లుగా ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సన్నద్ధతో ఉన్నట్లు ఆయన అన్నారు. అధికార యంత్రాంగం 24 గంటలు నిరంతర సేవలో నిమగ్నమైనట్లు ఆయన వివరించారు. ప్రజల సంరక్షణ బాధ్యత, నిబంధ్ధత ప్రభుత్వంపై ఉందని ఆ ప్రకారమే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని విస్తా కాంప్లెక్స్ వద్ద స్లూయిస్‌ల మరమ్మత్తులు నిర్వహించి మోటార్లు ఏర్పాటు ద్వారా ఎప్పటికప్పుడు మురుగునీరు తొలగిస్తున్నామని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించడానికి మహిళా సమాఖ్య సభ్యుల ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, అలాగే వరద ముంపుకు గురయ్యే గ్రామాలకు వైద్యం సౌకర్యం పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అత్యవసర మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని గ్రామాలలో సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నామని, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూస్తున్నామని ఆయన అన్నారు. వరద ప్రభావిత సమస్యాత్మక ముంపు గ్రామాలు 111 ఉన్నాయని ఆ గ్రామాలను ఏడు సెక్టార్లుగా విభజించి ప్రతి సెక్టార్‌లో మొబైల్ బృందాలు పర్యవేక్షణ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. పునరావాస కేంద్రాలలో ఉండే ప్రజలకు ఆరోగ్యంతో పాటు పౌష్టికరమైన ఆహారం, మంచినీరు, శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పునరావాస కేంద్రానికి ప్రజలను తరలించడానికి ప్రత్యేక రవాణా సౌకర్యాలు కల్పించామని, వరద బాధితుల నుంచి ఏమైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులను సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. సమస్యాత్మక గ్రామాలలో మురుగునీరు నిల్వ ఉన్నచోట క్లోరినేషన్, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, అలాగే దోమల ప్రబలకుండా వైద్యశాఖ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పునరావాస కేంద్రాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఏఎన్ఎం, ఆశావర్కర్‌లు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని, గర్భిణీ స్త్రీలను దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య సిబ్బందికి ఆదేశించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థుల చదువు పాడు కాకుండా టీచర్లు ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీఈవోకు ఆదేశించారు. శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ముంపుకు గురయ్యే గ్రామాలలోని ప్రజలకు పునరావాస కేంద్రాలలో అందించే ఆహారాన్ని తప్పనిసరిగా జిల్లా కలెక్టర్, పీవో, ఎస్పీ ఇతర శాఖల అధికారులు తనిఖీ చేస్తూ ఉండాలని అన్నారు. వరద తాకిడికి రోడ్లపై వరద నీరు ప్రవహిస్తే ప్రజలు దాటకుండా చూడాలని అక్కడ తప్పనిసరిగా పోలీసు 24 గంటలు కాపలా కాయాలని, ప్రజలు ఎవరిని రోడ్డు దాటకుండా చూడాలని అన్నారు. పునరావాస కేంద్రాలలో క్రిమికీటకాలు, విషపూరితమైన పాములు సంచరిస్తూ ఉంటాయని, ఎవరికి ప్రాణహాని కలగకుండా చూడాలని, అలాగే గ్రామాలలోని పశువులకు కూడా ప్రాణహాని కలగకుండా చూసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. వరదలు తగ్గుముఖం పట్టి వాతావరణం ప్రశాంతత చేకూరే వరకు అనగా సెప్టెంబర్ మొదటి వారం వరకు అధికారులు కానీ, సిబ్బంది ఎవ్వరూ సెలవులు పెట్టవదని, అందరూ స్థానికంగా ఉండి వారికి అప్పగించిన పనులను బాధ్యతగా చేయాలని అన్నారు. అంతకుముందు కొత్తగా నిర్మించే కరకట్ట ప్రదేశాన్ని అనంతరం గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. గోదావరి వరద ప్రవాహం ఎక్కువగా వస్తున్నందున కూన వరం నుంచి వచ్చే వాహనాలను, ప్రజలను భద్రాచలం రాకుండా చూడాలని ఏఎస్పీకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్‌రావు, ఇరిగేషన్ సీఈ వెంకటేశ్వర్లు, ఈఈ రాంప్రసాద్, సీడబ్ల్యూసీ అధికారులు, వివిధ శాఖల అధికారులు, తహసిల్దార్‌లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే 5 నుంచి లాసెట్ కౌన్సెలింగ్

>> లాసెట్‌లో 72.66 శాతం మంది అర్హత సాధించారు. రాష్ట్రంలో 3, 5 సంవత్సరాల లా కోర్సుతోపాటు ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి 8190 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

**గత ఏడాది సీట్లు.. కాలేజీల వివరాలు..**

గత ఏడాది రాష్ట్రంలో 30 కాలేజీలకు అనుమతి ఉంది. వాటిలో 3 సంవత్సరాల లా కోర్సు కాలేజీలు 25 ఉంటే వాటిలో 4910 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 5 సంవత్సరాల లా కోర్సుకు సంబంధించి 22 కాలేజీలు అందుబాటులో ఉండగా.. వాటిలో 2280 సీట్లున్నాయి. ఇక పీజీ కోర్సుకు సంబంధించి 19 కాలేజీలు అందుబాటులో ఉంటే.. వాటిలో 990 సీట్లు ఉన్నాయి

## కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ ఆగస్టు 5కి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై22:** ఢిల్లీ లిక్కర్ పాలసీ సిబిఐ కేసులో డిఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని కోరుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వేసిన పిటిషన్‌పై విచారణను రౌస్ అవెన్యూ కోర్టు ఆగస్టు 5కి వాయిదా వేసింది. విచారణలో భాగంగా కవితపై సిబిఐ వేసిన చార్జిషీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. జూలై 26న కవితను వర్చువల్‌గా కోర్టులో హాజరుపర్చాలని సిబిఐని ఆదేశించింది. అలాగే,చార్జిషీట్ కాపీలను నిందితుల తరపు లాయర్లకు ఇవ్వాలని సూచించింది. కవిత సహా మరో నలుగురి పాత్రపై జూన్ 7న సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.



సోమవారం కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకతో భేటీ అయిన సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్

# వరంగల్ రైతు సభకు రండి

>> పూర్తవుతోంది. మొత్తంగా వరంగల్ సభను ఎప్పుడు నిర్వహిస్తారనే విషయంపై క్లారిటీ రావాల్సి ఉంది. కాగా, అంతకు ముందు హస్తిన పర్యటనలో భాగంగా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీతో రాష్ట్ర నేతలతో కలిసి సిఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ ఉన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముఖ్యమంత్రితో సహా మంత్రులు కుదిరితే సోమవారం అర్ధరాత్రి హైదరాబాద్‌కు రానున్నారు. లేని పక్షంలో మంగళవారం ఉదయం హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది. రాహుల్‌గాంధీతో సమావేశం ముగిసిన తర్వాత డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అగ్రనేతైన రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీలను కలిశామని తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్న అంశాలను వివరించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ,గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంట్,రైతు రుణమాఫీ చేసిన అంశాలపై అగ్రనేతలకు వివరించామని చెప్పారు. అంతేకాకుండా తెలంగాణ పర్యటనకు రావాలని కోరామని చెప్పారు. రూ.2లక్షల రైతు రుణమాఫీని అమలు చేస్తున్నామని తెలిపామన్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను కలిసి తెలంగాణ పిసిసి తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశామని డిప్యూటీ సిఎం తెలిపారు.

# నేటి నుంచి బడ్జెట్ అసెంబ్లీ

>> సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలి? ఏయే అంశాలపై చర్చ చేపట్టాలి? తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఆగస్టు 2 వరకు ఈ అసెంబ్లీ సమావేశాలు జరగే అవకాశం ఉందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ సమావేశాలు ఎప్పటి వరకు జరుగుతున్నాయనన్నది మంగళవారం బిఏసీ సమావేశంలో అధికారికంగా నిర్ణయం తీసుకున్న తర్వాత వెల్లడించనున్నారు. ఈనెల 25న అసెంబ్లీలో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి,డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టనున్నారు. అంతకు ముందు రోజు 24వ తేదీన అసెంబ్లీలో రైతుల రుణమాఫీపై అసెంబ్లీలో స్వల్పకాలిక వ్యవధి చర్చ జరుగనుంది. అదేరోజు శాసనమండలి సమావేశాలు ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. మండలిలో కూడా రుణమాఫీపై సభ్యులు చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో బిఆర్ఎస్ శాసనసభా పక్షం మంగళవారం సమావేశం కానుంది. శాసనసభ వాయిదా పడిన అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం బిఆర్ఎస్ఎల్పీ భేటీ జరగనుంది. బడ్జెట్ సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం,కార్యాచరణపై ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు పార్టీ అధినేత కెసిఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. మరోవైపు బిజెపిఎల్పీ సోమవారంనాడు సమావేశమైంది. ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాలు,అనుసరించాల్సిన ఎత్తుగడలపై ఎమ్మెల్యేలు చర్చించారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ హాజరై, శాసనసభలో అనుసరించాల్సిన వ్యూహాలు, కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు,వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టేలా మార్గ నిర్దేశనం చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 23-07-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
విదియ ఉ.10.24
ధనిష్ఠ రా.8.17
వర్జ్యం రా.2.52-4.20
దు.ఉ.8.28-9.20, 2) రా.12.04-12.56
శుభసమయం : ఉ.6.30-7.15
సా.5.15-6.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగాలలో స్థానమార్పులు. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటు పోటులను అధిగమిస్తారు.

**వృషభం :** సంఘంలో గౌరవం పొందుతారు. సంతానంనాకు నూతన ప్రయత్నాలు అనుకులం.

**మిథునం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** బంధువులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలగుతాయి. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

**కన్య :** సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం పొందుతారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఏర్పడిన అవరోధాలు తొలుగుతాయి.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. మిత్రుల నుండి కీలక సమాచారం అందు కొంటారు.

**కుంభం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ప్రశాంతత పొందుతారు.

**మీనం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. గృహ నిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఉగ్రరూపం

>> ప్రవహిస్తున్న ప్రాణహిత నదిలో భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో కాళేశ్వరం లోని త్రివేణి సంగమం వద్ద గోదావరి ఉగ్రరూపం దాలుస్తుంది దీంతో సోమవారం రోజున నీటిమట్టం 12'30 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహించడం వలన అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.భారీ వర్షాల నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కే. వెంకటేశ్వర్లు పుష్కర ఘాట్‌ను సందర్శించారు. పలు శాఖల అధికారులకు సూచనలు చేస్తూ రైతులు ప్రజలు మత్స్యకారులు బయటికి రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఘాట్ వద్ద చిరు వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరించారు. గోదావరి పరివాహక గ్రామాలైన పూసుకుపల్లి కుంట్లం పలుగుల అన్నారు. చంద్రుపల్లి గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉంచాలని అవసరమైతే పునరావాసాలకు తరలించే విధంగా అధికారులు అప్రమత్తంగా ఉంచాలని అవసరమైతే పునరావాసాలకు తరలించే విధంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. అదేవిధంగా కాళేశ్వరంలోఇ త్రివేణి సంగమం వద్ద నిర్వహించే శ్రద్ధాకర్మ పూజా కార్యక్రమాలను సోమవారం నుండ నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులు ప్రజలు గమనించి గోదావరి నదిలో స్నానాలు ఆచరించరాదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఒ వీరభద్రయ్య, మహదేవపూర్ తహసీల్దార్ ప్రహ్లద్ రాథోడ్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయాలు వద్దు

>> ఉంటుందన్నారు. అంతేకాకుండా వికసిత్‌భారత్‌కు ఇది పునాదులు వేస్తుందన్నారు. దాదాపు 60 ఏళ్ల తర్వాతమూడోసారి ఒకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. మూడోసారి ప్రభుత్వం ఏర్పాటుచేయడం గర్వంగా ఉన్నదన్నమోదీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేస్తామన్నారు. 2047 నాటికి వికసిత్‌భారత్ లక్ష్యాన్ని పూర్తిచేస్తామన్నారు. కేంద్రంలో ఎన్డీయే సర్కారు మూడోసారి కొలువుదీరిన తర్వాత తొలిసారి బడ్జెట్ సమర్పించేందుకు పార్లమెంటు సోమవారంనుంచి ప్రారంభం అయింది. ఈ సమావేశాలు ఆగస్టు12వరకూ కొనసాగుతాయి. మంగళవారం పూర్తిస్థాయి బడ్జెట్‌నుప్రవేశపెట్టనున్నారు. ప్రభుత్వం ఆరు బిల్లులను సభామోదం కోసం తీసుకురానుంది. కాగా నీట్ ప్రశ్నాపత్రంలీకేజీ,రైల్వేలభద్రత, కావడియాత్ర మార్గంలో హోటళ్లపై యజమానుల పేర్లు రాయాలనేనిబంధన వంటి అంశాల్లోకేంద్రాన్ని సమిష్టిగా నిలదీయాలని విపక్షం భావిస్తోంది. మరోవైపు బడ్జెట్ సమావేశాలు కార్యాచరణపై చర్చించేందుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది.


THE GOVERNMENT OF BODOLAND
Results of 22/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 575607
2nd Prize Rs.7000/- 01735
3rd Prize Rs.3500/-
02121 04636 16552 22248 25742
30510 38371 74913 78171 91648
4th Prize Rs.200/-
0471 0498 1675 2198 3719
3915 5494 7325 7890 9004
5th Prize Rs.100/-
0543 1934 2865 3138 3912
5339 6387 6767 7508 8569
6th Prize Rs.50/-
0100 1840 3369 5144 7064 8731
0347 2017 3500 5261 7113 8797
0358 2217 3585 5274 7188 8929
0378 2245 3612 5455 7262 9033
0444 2262 3673 5519 7286 9064
0618 2274 3931 5714 7502 9459
0822 2440 3968 5729 7576 9494
0968 2475 4032 5803 7759 9561
0997 2812 4144 5840 7854 9567
1088 2824 4176 6182 7968 9568
1178 3008 4318 6288 8023 9654
1298 3066 4400 6351 8331 9716
1440 3078 4467 6418 8423 9762
1530 3086 4484 6719 8527 9881
1532 3095 4629 6773 8593 9903
1547 3096 4916 6872 8612
1791 3213 5130 6933 8620

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 062719
2nd Prize Rs.7000/- 62014
3rd Prize Rs.3500/-
16331 19069 31403 36423 47167
49676 49966 66049 79128 87927
4th Prize Rs.200/-
2614 2706 3306 4446 5607
7327 7521 9119 9425 9453
5th Prize Rs.100/-
0987 2763 5093 6412 6419
7602 7829 8595 9355 9715
6th Prize Rs.50/-
0064 1925 3009 4800 6993 8932
0373 1981 3226 4911 7042 8991
0493 1998 3260 5114 7160 9104
0995 2301 3408 5409 7220 9108
1019 2317 3527 5428 7453 9124
1053 2350 3582 5454 7547 9163
1189 2416 4031 5610 7748 9174
1340 2508 4048 5618 7932 9306
1550 2510 4068 5645 8138 9395
1581 2525 4174 5665 8145 9494
1634 2735 4188 5696 8315 9720
1676 2745 4200 6095 8336 9725
1761 2779 4216 6116 8383 9758
1786 2808 4218 6388 8436 9803
1880 2816 4300 6536 8727 9937
1894 2929 4520 6609 8782
1911 2952 4646 6916 8825

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 454391
2nd Prize Rs.7000/- 75482
3rd Prize Rs.3500/-
09323 13919 14733 26270 34757
36280 57281 58236 67739 97400
4th Prize Rs.200/-
0434 1069 1088 1476 2391
5091 6165 7724 7925 8676
5th Prize Rs.100/-
0387 1436 3055 4550 5510
5515 6987 7001 7772 8278
6th Prize Rs.50/-
0113 1428 3509 4717 6770 7797
0149 1432 3563 4750 6787 7964
0269 1930 3571 4784 6807 8348
0276 1944 3591 4798 6818 8444
0313 2050 3749 5278 6828 8504
0481 2125 3896 5324 7020 8580
0492 2373 3966 5430 7026 8589
0535 2388 4028 5554 7083 8679
0575 2554 4071 5577 7092 8769
0625 2606 4165 5698 7133 8846
0664 2612 4316 5746 7148 8872
0955 2680 4390 5863 7387 8976
1018 2688 4469 6163 7415 9340
1028 2861 4533 6218 7504 9501
1137 2907 4640 6364 7746 9733
1214 3045 4655 6694 7778
1356 3124 4667 6710 7779

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 763443
2nd Prize Rs.7000/- 15360
3rd Prize Rs.3500/-
07980 07989 21638 23479 35159
72216 75949 89687 93373 99216
4th Prize Rs.200/-
1093 2047 2179 2354 5641
6119 8097 9438 9443 9756
5th Prize Rs.100/-
0437 1787 3349 3996 4318
5435 5655 6787 7755 8205
6th Prize Rs.50/-
0192 1730 3121 5449 7537 9094
0337 1755 3215 5451 7550 9097
0585 1764 3290 5502 7590 9182
0632 2092 3394 5589 7794 9287
0646 2106 3396 5857 7893 9291
0762 2381 3655 5894 7912 9303
0852 2439 3777 6019 7991 9318
0870 2497 3847 6158 8007 9335
0909 2546 3865 6397 8034 9489
0926 2554 3872 6851 8042 9549
1107 2688 4226 6905 8158 9629
1137 2848 4441 6943 8193 9696
1252 2867 4739 6964 8323 9710
1254 2888 4873 7050 8553 9754
1295 2926 5053 7205 8636 9774
1393 3046 5102 7243 9053
1419 3089 5291 7268 9056

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/07/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 119316
2nd Prize Rs.7000/- 98536
3rd Prize Rs.3500/-
05925 13682 44669 52582 54878
57960 59465 65700 95057 99453
4th Prize Rs.200/-
1105 1901 2310 4380 5923
6513 7424 9141 9639 9644
5th Prize Rs.100/-
3632 3661 3688 5947 5980
7007 7210 8655 9470 9797
6th Prize Rs.50/-
0127 1836 2999 4560 7118 8571
0149 1898 3231 4618 7183 8606
0152 1917 3353 4902 7195 8618
0351 1960 3367 5024 7306 8828
0405 2002 3405 5203 7320 8967
0420 2055 3643 5327 7331 8969
0442 2077 3654 5396 7338 8971
0520 2160 3706 5400 7358 9222
0673 2182 3801 5419 7362 9238
0965 2189 3808 5649 7451 9527
1046 2212 4035 5813 7460 9543
1078 2222 4074 5865 7556 9552
1083 2226 4190 6055 7908 9715
1430 2359 4226 6190 8112 9811
1459 2371 4339 6241 8426 9888
1521 2588 4388 6755 8512
1809 2731 4548 7019 8537

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 452927
2nd Prize Rs.7000/- 38324
3rd Prize Rs.3500/-
14033 17761 18110 21826 31129
41344 59724 70513 85818 89234
4th Prize Rs.200/-
1688 2452 2805 4843 7004
7109 7602 8140 8257 9016
5th Prize Rs.100/-
0326 1279 2836 3669 5707
6044 6641 7003 8317 8429
6th Prize Rs.50/-
0207 1564 4232 5836 7395 8824
0310 1567 4268 5873 7507 9304
0447 1610 4329 5877 7649 9318
0716 1620 4478 5938 7679 9367
0744 1918 4511 6086 7970 9450
0801 2012 4548 6252 8008 9561
0836 2058 4698 6270 8026 9566
1178 2071 4805 6436 8036 9587
1206 2212 4837 6748 8160 9756
1259 2493 5061 6877 8256 9774
1283 2950 5322 6903 8274 9817
1313 2969 5420 7024 8340 9837
1361 3385 5459 7045 8368 9880
1428 3522 5644 7187 8391 9905
1442 3675 5693 7204 8597 9966
1501 4066 5696 7231 8664
1532 4167 5755 7265 8817

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 275828
2nd Prize Rs.7000/- 66261
3rd Prize Rs.3500/-
04437 19730 32615 55841 55861
64413 71686 72310 86393 91233
4th Prize Rs.200/-
0062 0397 1309 3454 3697
5473 5986 6783 8639 9515
5th Prize Rs.100/-
0836 1552 1836 2936 7432
7463 8025 8098 8208 9482
6th Prize Rs.50/-
0112 1449 2869 4482 6187 8456
0134 1509 2977 4663 6374 8653
0136 1532 3049 4698 6505 8684
0177 1567 3228 4751 7002 8857
0179 1586 3229 4861 7068 9004
0404 1682 3415 5016 7097 9014
0417 1707 3421 5060 7335 9020
0421 1708 3476 5062 7351 9241
0558 1861 3552 5137 7431 9288
0583 2024 3661 5193 7577 9365
0801 2087 3694 5353 7658 9420
0850 2105 3729 5713 7808 9443
0905 2106 3895 5779 7834 9703
1034 2209 4083 5859 8078 9801
1139 2405 4231 5862 8092 9871
1210 2706 4241 6065 8107
1304 2713 4443 6156 8232

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 882814
2nd Prize Rs.7000/- 72734
3rd Prize Rs.3500/-
14256 15119 16131 17515 26633
44439 48858 91742 93315 99590
4th Prize Rs.200/-
0750 2166 2721 4513 5141
6174 6776 7282 8755 9250
5th Prize Rs.100/-
1287 1464 3948 4457 4481
4612 5505 6692 6729 7850
6th Prize Rs.50/-
0136 1632 2718 4955 6481 8707
0416 1683 2757 5085 6522 8749
0571 1713 2849 5155 7000 8902
0783 1741 2974 5226 7081 8960
0786 1956 3072 5249 7413 9063
0839 2039 3142 5352 7497 9066
0869 2099 3517 5420 7628 9277
1048 2112 3550 5747 7644 9355
1066 2164 3911 5943 7730 9367
1117 2194 3913 5992 7973 9411
1195 2280 3915 6132 8058 9416
1262 2332 3924 6133 8060 9479
1313 2498 4271 6139 8178 9524
1353 2588 4509 6239 8349 9614
1503 2611 4576 6333 8464 9722
1528 2685 4778 6357 8687
1605 2692 4798 6475 8704

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/07/2024
M.R.P. ₹.2/-

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 574591
2nd Prize Rs.7000/- 39896
3rd Prize Rs.3500/-
17923 28542 41582 52584 63131
63492 63942 85693 96301 96946
4th Prize Rs.200/-
0036 0044 0182 1367 2276
4219 5630 6682 8730 9198
5th Prize Rs.100/-
0519 0882 4050 6152 6622
7619 8228 8452 9182 9702
6th Prize Rs.50/-
0179 2235 3794 5113 6929 9070
0230 2318 3813 5150 7197 9112
0285 2321 3877 5152 7508 9148
0471 2365 3884 5661 7527 9150
0547 2458 3892 5721 7534 9304
0566 2649 3939 5828 7615 9332
0699 2676 3948 5925 7623 9448
0731 2747 4083 6017 7676 9482
0811 2830 4273 6252 7711 9523
0873 3371 4288 6340 7912 9550
1114 3385 4589 6361 8386 9555
1324 3419 4601 6404 8558 9637
1366 3424 4660 6494 8619 9653
1524 3655 4722 6519 8655 9838
1683 3686 4823 6673 8885 9942
1889 3732 5000 6695 8988
2138 3737 5089 6887 9048

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 527753
2nd Prize Rs.7000/- 84177
3rd Prize Rs.3500/-
16552 27483 38897 49700 51816
62742 73117 73432 84863 95284
4th Prize Rs.200/-
0323 2439 2612 3562 5784
6851 7154 8149 8213 8672
5th Prize Rs.100/-
0616 0757 0898 1061 1267
3948 4265 7286 7766 9696
6th Prize Rs.50/-
0086 1480 3046 4657 5971 7613
0089 1511 3155 4704 6071 7772
0305 1580 3231 4747 6132 8102
0307 1638 3322 4799 6388 8164
0478 1672 3342 4842 6534 8390
0520 1756 3367 4873 6763 8401
0707 1766 3559 4876 6774 8690
0709 1809 3652 5074 6807 8815
0713 2056 3951 5154 7000 9014
0725 2067 4058 5240 7003 9076
0847 2135 4183 5322 7032 9328
0873 2567 4237 5362 7110 9335
0900 2577 4303 5461 7288 9646
0917 2581 4373 5767 7348 9663
1140 2764 4435 5790 7372 9711
1265 2768 4551 5839 7426
1465 2865 4591 5892 7493

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:22/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 998560
2nd Prize Rs.1000000/- 324542
3rd Prize Rs.7000/- 96230
4th Prize Rs.3500/-
08835 18413 20189 33629 43297
46353 47368 59123 78998 81724
5th Prize Rs.200/-
0002 0320 0441 0718 2003
3761 3847 4123 7266 8479
6th Prize Rs.100/-
0134 2373 3340 4476 6238
7848 8030 9144 9167 9614
7th Prize Rs.50/-
017 153 246 367 481
583 624 708 854 967
8st Prize Rs.100000/- 998560
9st Prize Rs. 50000/- 98560
10st Prize Rs. 30000/- 8560
11st Prize Rs. 1000/- 560
12st Prize Rs. 100/- 60
13st Prize Rs. 10/- 0

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 668257
2nd Prize Rs.1000000/- 923745
3rd Prize Rs.7000/- 45520
4th Prize Rs.3500/-
16073 22338 24729 46635 58490
88126 88376 90703 92446 97981
5th Prize Rs.200/-
0181 2980 3570 7799 7987
8832 8873 9316 9431 9907
6th Prize Rs.100/-
3557 4196 4851 6577 7028
7773 7901 8395 9275 9416
7th Prize Rs.50/-
035 160 276 314 434
563 664 725 850 918
8st Prize Rs.100000/- 668257
9st Prize Rs. 50000/- 68257
10st Prize Rs. 30000/- 8257
11st Prize Rs. 1000/- 257
12st Prize Rs. 100/- 57
13st Prize Rs. 10/- 7

# ప్రపంచ నేతల ర్యాంప్‌వాక్

## ఎలాన్‌మస్క్ ఎఐ విడియోకు మిలియన్లలో స్పందన

**న్యూఢిల్లీ, జులై 22:** అమెరికా బిలియనీర్ పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్ ఏదిచేసినా సంచలనమే. ట్రంప్‌కు నెలకు 350 కోట్ల డాలర్ల విరాళం ఇస్తానని ప్రకటించిన మస్క్ తాజాగా సోషల్‌మీడియాలో పోస్టుచేసిన ఒక విడియోప్రపంచ దేశాల్లో వైరల్ అవుతోంది. కృత్రిమ మేధతో రూపొందించిన ఈ విడియో ప్రపంచనేతలు, టెక్ అధినేతలను భవిష్యత్తు ఫ్యాషన్ దుస్తుల్లో ఇలా ఉంటారని చూపించారు. ఎక్స్ ప్లాట్‌ఫామ్‌పై పోస్టు చేసిన ఈ విడియోలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌లు ర్యాంప్ వాక్‌చేస్తున్నట్లు చూపించారు. ఈ విడియోకు మస్క్ హైటైమ్‌ఫర్ ఎఐ ఫ్యాషన్‌షో అని వ్యాఖ్యను ట్యాగ్ చేసారు. ప్రధానిమోడీ ఈ విడియోలో విభిన్నరంగుల దుస్తుల్లో భోగోళిక చిహ్నాలున్న దుస్తులతోను, సన్‌గ్లాస్‌లతో ర్యాంప్ వాక్ చేస్తూ కనిపించారు. ఇక ఇతరత్రా రష్యా అధనయక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ల్యూయిస్ వ్యూట్టన్ సూట్‌లో కనిపించారు. బైడెన్ సన్‌గ్లాస్‌లు వీల్‌చైర్‌లో దర్శనమిస్తే విడియో పోస్టుచేసిన ఎలాన్ మస్క్ మాత్రం ఎక్స్ సింబల్‌తో ఉన్న సూపర్‌హీరో ఔట్‌లుక్‌తో కనిపించారు. ఉత్తరకొరియా నేత కిమ్‌జాంగ్‌ఉన్ మెడలో పెద్ద పసిడి నెక్లెస్‌తోను, మైక్రోసాఫ్ట్ బిల్‌గేట్స్ రన్‌అవే సింబల్‌తోను పోస్టుచేసారు. మాజీ స్పీకర్ నాన్సీ పెలోసీ సుప్రీంద్రెస్‌లో కనిపిస్తే యాపిల్ సిఇఒ టిమ్‌కూక్ ఒక ఐపాడ్‌తో ప్రత్యేక దుస్తుల్లో కనిపించారు. ఈవిడియోను కేవలం నాలుగు గంటల్లోనే సుమారు 33 మిలియన్లమంది వీక్షించారు.




# 16 రాష్ట్ర రోడ్లకు జాతీయ రహదారులుగా ఉన్నతి కల్పించండి

## ఆర్‌ఆర్‌ఆర్ భూసేకరణ పూర్తి.. టెండర్ ప్రక్రియ ఆరంభించండి

## నల్లగొండ బైపాస్‌కు వారం రోజుల్లో ఎస్‌ఎఫ్‌సి ఏర్పాటు

## రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** తెలంగాణలోని పదహారు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా ఉన్నతి కల్పించి వాటి ప్రమాణాలకు అనుగుణంగా అభి వృద్ధి పరచాలని రాష్ట్ర రోడ్లు భవనాలుశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. సోమవారం ఢిల్లీలో జాతీయ రోడ్డు రవాణా, జాతీయ రహదారులు (మోర్త్) శాఖ కార్యదర్శి అనురాగ్ జైన్ ను రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశమై పెండింగ్‌లో ఉన్న రోడ్ల అభివృద్ధికి తగిన చర్యలు చేపట్టా లని వివరించారు.

ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లా డుతూ రాష్ట్ర భవిష్యత్‌ను మార్చే గ్రోత్ ఇంజిన్ ప్రాం తీయ రింగురోడ్డు పనులు వేగవంతం చేయడంతోపాటు నల్లగొండ బైపాస్ తర్వగా చేయాలని ఆయన కోరారు. ఆర్‌ఆర్‌ఆర్ భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తి అయినదని టెండర్ ప్రక్రియ మొదలు పెట్టాలని సూచించారు.

నల్లగొండ పట్టణం పరిధిలోని ఎన్‌హెచ్ 565పై వివిధ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎఫ్ ఓ బి లేకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారని మంత్రి సెక్రటరీ అనురాగ్ జైన్‌కు వివరించారు. ప్రధానమంత్రికి కూడా ఇదే విషయంపై విద్యార్థులు విజ్ఞపులు పలుసార్లుచేశారని గుర్తుచేశారు. పిఎం కార్యాయలం కూడా ఈ సమస్యకు శాశ్వత పరిష్కా రం చూపాలని కోరింది. దాన్లో బాగం గా ఎఫ్‌ఓబి ఏర్పాటుకు రూ.9 కోట్ల అంచనాలతో డిపిఆర్ చేశారని మంత్రి వివరించారు. నల్లగొండ బైపాస్ రోడ్డు కోసం స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ మీటింగ్ వారంరోజుల్లో ఏర్పాటు చేస్తానని మాత్రమే అనురాగ్‌జైన్ మంత్రికి హామి ఇచ్చారు. మంత్రి అనే అభి వృద్ధి పథకాల కోసం జాబితాను ముందు పెడుతూ నల్లగొండ బైపాస్ త్వరగా చేపట్టేందుకు ఎస్‌ఆఫ్‌సి ఏర్పా టు చేసి తర్వరగా టెండర్ ప్రక్రియ ఆరంభించాలని కోరారు. ఈ సమా వేశంలో దాసరి హరిచందనతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# భద్రాద్రి వద్ద రెండో ప్రమాద హెచ్చరిక దాటి ప్రవాహం

## పలుచోట్ల రాకపోకలకు బ్రేక్

## వరద పరిస్థితిని పరిశీలించిన మంత్రి పొంగులేటి

## ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం ఏజెన్సీలో గోదావరి ఉరకలు పెడుతోంది. వరద ఉధృతితో డేంజర్‌జోన్‌లో భద్రాచలం చిక్కుకుంది. క్షణం క్షణం వరద పెరుగుతున్న నేపథ్యంలో ఏజెన్సీలో సర్వత్రా ఆందోళనలు అలుముకుంది. భద్రాచలం పుణ్యక్షేత్రం వద్ద సోమవారం ఉదయం 9 గంటలకు 47.30 అడుగులు ఉన్న గోదావరి మధ్యాహ్నం 2 గంటలకు 48 అడుగులకు చేరుకుంది. 11,44,645 క్యూసెక్కుల వరద నీరు నీటిని భద్రాచలం నుంచి దిగువ భాగానికి డిశ్చార్జ్ అవుతుంది. భద్రాచలం వద్ద 45 అడుగులకు గోదావరి చేరుకోవడంతో రెండవ ప్రమాద హెచ్చరికను జిల్లా అధికార యంత్రాంగం జారీ చేసారు. సోమవారం రాత్రి 8 గంటలకు 51.2 అడుగులకు గోదావరి చేరుకుంటుందని సీడబ్ల్యూసీ ఇప్పటికే వెల్లడించింది. వరద పరిస్థితిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులతో సోమవారం కలిసి సమీక్షించారు.



మంగళవారం ఉదయం నాటికి మరింత గోదావరి పెరిగే అవకాశం ఉందని, మూడో ప్రమాద హెచ్చరికను దాటి గోదావరి ప్రవహించవచ్చని తెలుస్తోంది. ఇప్పటికే భద్రాచలం పట్టణంలో గోదావరి కరకట్ట ప్రాంతం నీడితో నిండిపోయింది. స్నానఘట్టాలు, కళ్యాణ కట్ట జలమయమైంది. దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల రోడ్డుపై వరద నీరు చేరకుంది. సున్నంబట్టి, బైరాగులపాడు గ్రామాలకు వెళ్లే రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో ఆయా గ్రామాఆలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాతానికి తరలించేందుకు అధికా రులు ఏర్పాట్లు చేశారు. చర్ల మండలంలో కూడా వరద ఉధృతి పెరు గుతోంది. సోమవారం తాలిపేరు ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు చేరు కోవడంతో 25 గేట్లు పైకెత్తి 43,715 క్యూ సెక్కుల వరద నీటిని దిగువ భాగానికి విడిచి పెట్టారు. దండుపేట, వీరాపురం గ్రామాల ప్రజ లను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. నెల్లిపాక రహదారి మార్గంలో ప్రధాన రోడ్డుపైకి వరద నీరు చేరుకోవడంతో ఏపీ, తెలంగాణ రాకపోకలు స్తంభించాయి. సోమవారం ఉదయం నుంచి కూడా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో కుండపోత వానలు కురిసాయి. కూనవరం వద్ద శబరి తగ్గు ముఖం పట్టినట్లు సమాచారం. 53 అడుగులు దాటిన తరువాత గోదావరి తగ్గే అవకాశం ఉంది.

# నేడు మరో రూ.3 వేల కోట్ల అప్పు

**హైదరాబాద్, జులై 22, ప్రభాత వార్త:** తెలంగాణ ప్రభుత్వం మరో 3 వేల కోట్ల రూపాయల మేర అప్పు తీసుకోవాలని నిర్ణ యిం చింది. దీనికి సంబంధించి ప్రభుత్వం బాండ్లను రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో వేలానికి పెట్టింది. ఈ బాండ్లను ఈ నెల 23వ తేదీన బహిరంగ మార్కెట్‌లో వేలం వేయనుంది. ఒక్కొక్కటి 1,000 కోట్ల రూపాయల విలువైన మూడు బాం డ్లను వేలానికి జారీ చేసింది. వీటి ద్వారా 13 సంవత్సరాలు, 16 సంవత్సరాలు, 18 సంవత్స రాల కాలానికి 3 వేల కోట్ల రూ పాయలను సమీకరించ నుంది. దీంతో ఈ నెల రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు 7 వేల కోట్ల రూపా యలకు చేరుతుంది. అధికారం లోకి వచ్చిన 8 నెలల్లో మొత్తం 35 వేల కోట్ల రూపాయల మేర అప్పులు చేసినట్లవుతుంది.

# రైతు బీమా దరఖాస్తులకు 5వ తేదీ గడువు

**హైదరాబాద్, జులై 22, ప్రభాత వార్త:** తెలంగాణలో అర్హులైన కొత్త రైతుల నుండి బీమా నిమిత్తం సర్కార్ దరఖాస్తుల ప్రక్రియను ప్రారం భిం చింది. ఈ మేరకు దీనికి సంబంధిం కొత్త రైతులు దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 5వ తేదీగా వ్యవసాయ శాఖ గడువు పెట్టింది. అలాగే ఈ నెల 28వ తేదీ వరకూ పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు వెల్లడించింది. రాష్ట్రంలోని 18 ఏళ్ల నుండి 59 ఏళ్ల వరకూ వయస్సు కలిగిన రైతులు బీమా నిమిత్తం దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది. అర్హత కలిగిన రైతులు తమ దరఖాస్తులను స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలని సూచించింది. అర్హులైన రైతులు పట్టాదార్ పాస్ పుస్తకాలు లేదా డిజిటల్ సంతకం చేసిన డీఎస్ పేపర్, ఆధార్ కార్డు, నామినికి సంబంధించిన ఆధార్ కార్డును దరఖాస్తునకు జత చేయాలని సూచించింది.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD
O.A. No. 288 of 2024
ICICI BANK LTD. ...Applicant
AND
MR.SENAPATHI SAI KRISHNA AND ANOTHER ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. MR. SENAPATHI SAI KRISHNA S/o. Senapathi Jaganmohan Rao Age: 30 Years, Occ: Self Employee Flat No. G1, Sy No. 10, Vasavi Shantiniketan, While Fields, Near Ramalaya Temple, Kondapur, Hyderabad-500084, Telangana State.
Also At :
MR. SENAPATHI SAI KRISHNA S/o. Senapathi Jaganmohan Rao Age: 30 Years, Occ: Self Employee C/o.JSD Medical Business Management Services, Plot No. 12/2, Near Pride Honda Showroom, Sector L, Huda Techno Enclave, Madhapur, Hyderabad-500081, Telangana State. -Defendant No. 1
2. JSD Medical Business Management Services, Rep. by its Managing Director Mr. Senapathi Sai Krishna, Plot No. 12/2, Near Pride Honda Showroom, Sector- L, Huda Techno Enclave, Madhapur, Hyderabad-500081, Telangana State. - Defendant No.2
Please take the summons in the above OA/288/2024 filed by the Applicant for Recovery of money of Rs.23,47,062/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA", Telugu Daily, Hyderabad Edition newspaper and posted the matter to 28.08.2024.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(I) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets. You are hereby required to show cause on 28.08.2024 at 10:30 a.m at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 16th day of July,2024.
(By order of the Court)
Debts Recovery Tribunal-II
Hyderabad.

# దేశమంతా మెరిసిన సిద్దిపేట స్టీల్ బ్యాంక్

## ఎకనామిక్ సర్వే అఫ్ ఇండియా బుక్‌లో సిద్దిపేట స్టీల్ బ్యాంకు



స్టీల్ బ్యాంకు పరిశీలిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు నేతృత్వంలో ఏర్పా టు చేసిన స్టీల్ బ్యాంక్ దేశానికి అదర్శంగా నిలిచింది. పార్ల మెంటు ఎకనామిక్ సర్వే అఫ్ ఇండియా బుక్‌లో సిద్దిపేట స్టీల్ బ్యాంకు ప్రచురణ జరిగింది. ప్రతియేటా వెలువరించే బుక్‌లో దేశంలోని ప్రత్యేక కార్య క్రమాలు.. 2023-24 బుక్‌లో సిద్దిపేట స్టీల్ బ్యాం కుపై ప్రచురణ జరిగింది. ప్లాస్టిక్ రహితం గా మార్చేందుకు తీసు కున్న అద్భు తమైన.. గొప్ప కార్యక్రమం స్టీల్ బ్యాంక్ అని ఎకనామిక్ బుక్ ఆఫ్ ఇండియా కొనియాడింది. సిద్దిపే టలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకు దేశం మొత్తం అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. సిద్ది పేటను ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చే లక్ష్యంగా హరీశ్‌రావు నిర్ణయం తీసుకున్న విషయం తెలి సిందే. ప్రజలు ప్లాస్టిక్ గ్లాస్‌లు, ప్లాస్టిక్ ప్లేట్స్ వినియోగించకుంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని 34 వార్డులలో ఏర్పా టు చేయగా ఇదే స్ఫూర్తిగా గ్రామీణ ప్రాంతాలకు పాకింది. జాతీయ ఖ్యాతిలో సిద్దిపేట మరోసారి నిలవడం సిద్దిపేట ప్రజల భాగస్వామ్యమని ఈ సంద ర్భం గా సిద్దిపేట ప్రజలకు, అధికారులకు మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రధాని ప్రశంసలందుకున్న శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థి ఆదిత్య

## ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్-2024లో ప్రతిభ

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** విద్యారంగంలో అగ్రగామిగా నిలుస్తూ ఎందరో విద్యార్థులను విశ్వవిజేతలుగా తీర్చిదిద్దుతున్న శ్రీచైతన్య విద్యా సంస్థలు మరో మైలు రాయిని అధిగమించింది. ప్రపంచవ్యాప్తంగా ఎన్నోవేల మంది ప్రతిభ గల విద్యార్థులు పోటీపడిన ఇంటర్నేషనల్ మ్యాత్స్ ఒలింపియాడ్-2024లో భారత జట్టు అద్భుతమైన ప్రతిభాపాటవాలు ప్రదర్శించి ప్రపంచ వ్యాప్తంగా నాలుగోస్థానంలో నిలిచింది. ఇండియాకి చెందిన ఆరుగురు సభ్యుల విద్యార్థి బృందం ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ (ఐఎంవో) 2024లో ప్రపంచవ్యాప్తంగా నాలుగు బంగారు పతకాలు ఒక రజత పథకం మరియు ఒక గౌరవపదమైన ప్రస్తావనతో ప్రపంచవ్యాప్తంగా 4వ ర్యాంక్‌లో నిలిచింది. 6 మంది విద్యార్థులున్న భారత బృందంలో శ్రీచైతన్య టెక్నో స్కూల్ బావదాన్ పూణెకి చెందిన విద్యార్థి ఎంవి ఆదిత్య అత్యుత్తమ ప్రతిభ కనబరచడం విశేషం, యునైటెడ్ కింగ్‌డమ్‌లో బాత్‌లో ఇటీవల ముగిసన 65వ ఐఎంఒలో అరుదైన గౌరవం దక్కింది. ఐఎంవో 2024లో చారిత్రక విజయాన్ని




సాధించినందుకు శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థి ఆదిత్య మాంగుడిని ప్రధాని నరేంద్ర మోడి సామాజిక మాధ్యమమైన ఎక్స్ వేదికగా అభినందించారు. అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో భారత్ అత్యుత్తమ ప్రదర్శనలో 4వస్థానానికి చేరుకోవడం ఎంతో సంతోషం, గర్వించదగ్గ విషయం. మా బృందం 4 స్వర్ణాలు, ఒక రజక పతకాన్ని ఇంటికి తీసుకొచ్చింది. ఈ ఫీట్ అనేక ఇతర యువకులకి స్ఫూర్తినిస్తుంది. గణితాన్ని మరింత ప్రాచుర్యం పొందడంలో సహాయ పడుతుందని.. ఈ అసాధారణమైన విజయం దేశానికి గర్వకారణం అంటూ శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థి ఎంవీ ఆదిత్యకి మరియు ఇతర విద్యార్థి బృందానికి ప్రధాని మోడీ అభినందనలు తెలిపారు. శ్రీచైతన్య సంస్థ అకడమిక్ డైరక్టర్ సుష్మ, శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరక్టర్ సీమ అభినందనలు తెలిపారు. ఆరుగురు విద్యార్థుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎంవీ ఆదిత్య శ్రీచైతన్య టెక్నో స్కూల్ పూణే భావధాన్ విద్యార్థి కావడం తమకెంతో సంతోషం కలిగిస్తుందన్నారు. ఆదిత్య 6వ తరగతి నుంచే శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థేనని, ప్రస్తుతం 12వ తరగతి చదువుతున్నాడని, ఐఎంవో2024లో బంగారు పతకం సాధించడం వెనుక స్కూల్ స్థాయి నుంచి ఆదిత్య అంకితభావం, కృషి, అసాధారణమైన ప్రతిభ ఉన్నాయని కొనియాడారు.

# రాచకొండలో మరోసారి డ్రగ్స్ పట్టివేత




**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** రాచకొండలో మరో సారి డ్రగ్స్ పట్టుబడ్డాయి. మత్తుపదార్థాలు సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. రాచకొండ పోలీస్ కమీషనర్ జీ.సుధీర్ బాబు వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన ఓం ప్రకాశ్ అలియాస్ ఓమా(35), సన్వాల రామ్(33), మధ్యప్రదేశ్‌కు చెందిన వికాస్ ఊరఫ్ ముకేశ్(32)లుగా నిందితులను గుర్తించారు. కార్పెంటర్‌గాలు పని చేసే ఓం ప్రకాశ్, సన్వాల రామ్‌లు ఈజీ మనీకి ఆశపడి నార్కోటిక్ డ్రగ్స్ విక్రయించడానికి సిద్ధపడ్డారు. ఈ క్రమంలో కొన్ని నెలల క్రితం మధ్యప్రదేశ్‌కు చెందిన డ్రగ్ డీలర్ వికాస్ ఊరఫ్ ముకేశ్‌కు పరిచయమయ్యారు. బస్సులు, లారీలు, ఆటోల ద్వారా అతడి నుంచి వీరికి పలు దఫాల్లో డ్రగ్స్ గుట్టు చప్పుడు కాకుండా డ్రగ్స్ అందేవి. వాటిని పలు మార్లు హైదరాబాద్‌లో విక్రయించారు. ఈ నెల 21వ తేదీ ఆదివారం మరోసారి మత్తుపదార్థాలు విక్రయించేందుకు నగరానికి రాగా, అప్పటికే ముందస్తు సమాచారంతో నిఘా వేసిన జవహర్‌నగర్, ఎల్బీ నగర్ పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి 40 కిలోల పాపిస్ట్రా డ్రగ్, 10 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్, రూ.10వేల నగదు, 3 మొబైల్‌ఫోన్లు, ఒక వైఫై డాంగిల్ పరికరం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -II
AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD
O.A. No. 6 of 2024
Between : Axis Bank Ltd.,...Applicant...
And
M/s. Sri Sai Textiles & Anr ....Defendant/s
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To, 1. M/s. Sri Sai Textiles Represented by its Proprietor Mr. B Sai Kumar Office at # 15-145/12, Sri Kodanda Ram Nagar, Sharadha Theatre Lane, Saroornagar, Hyderabad District - 500060 (Defendant No.1)
2. Mr. Bodagama Sai Kumar S/o. Srisailam Aged About 26 Years, Occ: Proprietor of M/s. Sri Sai Textiles, R/o. H. No. 18-7-455/245, Lalithbagh, Patel nagar, Outside Gowlipura, Charminar, Hyderabad District - 500053
Also at : Mr. Bodagama Sai Kumar H. No. 15-145/12, Sri Kodanda Ram Nagar, Sharadha Theatre Lane, Saroornagar, Hyderabad District -500060
Also at : Mr. Bodagama Sai Kumar. No. HNo.18-1-101/3/121, Shivaji Nagar, Uppuguda Charminar, Hyderabad District - 500053 (Defendant No.2) ....Defendant/s
Please take the summons in the above O.A. No. 6/2024 filed by the applicant for recovery of money of Rs.41,44,370.32/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 22/08/2024. In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(I) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets. You are hereby required to show cause on 22/08/2024 at 10.30 a.m. at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 16th of July, 2024.

पंजाब नैशनल बैंक ...भरोसे का प्रतीक! punjab national bank ...the name you can BANK upon!
ZO: 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-04, ఫోన్: 040-24475118, ఇ-మెయిల్: zohydsec@pnb.co.in
దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన
తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ జోనల్ ఆఫీస్ వద్ద దాని శాఖలు/కార్యాలయాల వద్ద AMC ద్వారా CCTV సిస్టమ్ యొక్క నిర్వహణ మరియు సరఫరా, స్థాపన, టెస్టింగ్, కమిషనింగ్ (SITC) కొరకు SIs యొక్క జాబితా కొరకు టెండర్.
పంజాబ్ నేషనల్ బ్యాంక్, హైదరాబాద్ జోనల్ ఆఫీస్ క్రింద శాఖలు/కార్యాలయాలలో ప్రస్తుతం వున్న మరియు కొత్త CCTV సిస్టమ్‌లు నెలకొల్పడానికి CCTV సిస్టమ్ యొక్క నిర్వహణ మరియు SITC కు SIs యొక్క జాబితాకొరకు అర్హులైన SIs నుండి సీలు దరఖాస్తులు కోరబడుతున్నవి. OEMలు మరియు వాటి CCTV ఉపకరణాలు ఇప్పటికే బ్యాంక్‌చే జాబితా చేర్చు అయినది (అనుబంధం VIIగా జతపరచబడినది) పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంచే ఇప్పటికే అధీకృత విక్రేత (SI) ఒరిజినల్ ఉపకరణాల ఉత్పత్తిదారుని యొక్క ఛానల్ భాగస్వాములు (ఇకనుండి OEMలుగా పిలువబడతారు) M/s. సమృద్ధి ఆటోమేషన్ ప్రైవేటు లిమిటెడ్ (Sparsh) మరియు M/s. ఆదిత్య ఇన్ఫోటెక్ లిమిటెడ్ (CP ప్లస్) వంటి సిస్టమ్స్ ఇంటిగ్రేటర్‌లు (SIs) ఇప్పటికే జాబితాలో చేర్చబడినారు. అర్హతా ప్రమాణం (అనుబంధం-I) నియమాలు మరియు నిబంధనలు (అనుబంధం-III) జాబితాలో చేర్చబడిన CCTV ఉపకరణ ఏరియాలు, ఎంపానెల్‌మెంట్ డాక్యుమెంట్‌లో పేర్కొనబడినవి. ఆసక్తిగల SIs వారి దరఖాస్తు నిర్దేశిత ఫారంపై, నిర్దేశించబడిన డాక్యుమెంట్‌లతో సహా డిప్యూటీ జోనల్ మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ ఆఫీస్ హైదరాబాద్, 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ -500004 వారికి 05.08.2024న సా.16.00గం. లేదా ముందు అందేటట్లుగా దాఖలు చేయవచ్చును. మా వెబ్‌సైట్ https://www.pnbindia.in నుండి టెండర్ డాక్యుమెంట్‌లు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
తేది: 23.07.2024, ప్రదేశం : హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్

జాతీయ విద్యుత్ శిక్షణా సంస్థ
విద్యుత్ పద్ధతుల శిక్షణా సంస్థ
(విద్యుత్ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం)
బెంగలూరు : 560070
Telefax No. 080-26713758, 9900097375, E-mail: pstinpti.training@gmail.com
ప్రసారం మరియు పంపిణీ పద్ధతులు (XXXIII బ్యాచ్)లో 26 వారాలు PGDC ప్రకటిస్తోంది.
NPTI (PSTI) బెంగలూరు వద్ద సెప్టెంబరు 2024 నుండి 26 వారాల PGDC "ట్రాన్స్ మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ (XXXIII బ్యాచ్)లో ప్రారంభించబడుతోంది. ఈ కోర్సు అనుసరణకు EE, EEE, మరియు పవర్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్లు అర్హులు. మా వెబ్‌సైట్ www.nptibangalore.com నుండి ప్రోస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారం డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.
దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ : 23.08.2024.
CBC- 34107/12/0010/2425
విద్యుత్ రంగానికి అయిదు దశాబ్దాల సేవా నిరతి

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -II
AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD
O.A. No. 221/2024
Axis Bank Ltd ...Applicant..
AND
PALEM VENKAT REDDY ....Defendants..
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
PALEM VENKAT REDDY @ VENKAT NAGESH REDDY
S/o. PALEM PRAKASH REDDY Age: 58 Years, Occ: Doctor FLAT NO. 806, B BLOCK, BHAVYAS ANANDAM APARTMENTS, NIZAMPET ROAD, KUKATPALLY HYDERABAD - 500072, Ph:9989044977
Also at: PALEM VENKAT REDDY @ VENKAT NAGESH REDDY S/o. PALEM PRAKASH REDDY Age: 58 Years, Occ: Doctor SHOP NO. 12, BESIDE SAI RANGA THEATRE, MIYAPUR MAIN ROAD, SAI SUJANA ORTHOPAEDIC & FRACTURE CARE CENTER, HYDERABAD TELANGANA - 500072 Ph:9989044977
Also at: PALEM VENKAT REDDY @ VENKAT NAGESH REDDY S/o. PALEM PRAKASH REDDY Age: 58 Years, Occ: Doctor SHOP NO. 12, B R CONSTRUCTIONS, MIYAPUR, HYDERBAD - 50008 Ph:9989044977 ......Defendants
Please take the summons in the above OA.No.221/2024 filed by the Applicant for Recovery of money of **Rs.24,06,550 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vartha" Telugu Daily newspaper and posted the matter to 27-08-2024
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(I) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets. You are hereby required to show cause on 27/08/2024 at 10.30 a.m. at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 16th of July, 2024.
By order of the court
Debts Recovery Tribunal - II, Hyderabad

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -II
AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD
O.A. No. 222/2024
Axis Bank Ltd . Applicant
AND
TULLURU SRINIVAS ..Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
TULLURU SRINIVAS S/o. MADHAVA RAO TULLURU Age: 41 Years, Occ: Private Service PLOT NO 482, FLAT G1, REDDY AVENUE, NEAR AKRUTHI VENKATADRI TOWERS, N12 AMPET, MEDCHAL-MALKAJGIRI, HYDERABAD- 500090 Ph:9581297451
Also at: TULLURU SRINIVAS S/o. MADHAVA RAO TULLURU Age: 41 Years, Occ: Private Service Hexaware Technologies Ltd PLOT NO 11, FLAT GI, SM ENCLAVE, NEAR PRASOONA NAGAR, CHINTAL,HYDERABAD- 500004 Ph:958 1297451 ..Defendants
Please take the summons in the above OA.No.224/2024 filed by the Applicant for Recovery of money of **Rs.27,77,954 Ps** against you. The Hon''ble Tribunal ordered summons to you by way of paper publication in "Vartha" Telugu Daily newspaper andposted the matter to 27-08-2024
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(I) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets. You are hereby required to show cause on 27/08/2024 at 10.30 a.m. at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence. Given under my hand and seal of this Tribunal on this day 16th of July, 2024.
By order of the court
Debts Recovery Tribunal - II,
Hyderabad

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -II
AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD
O.A. No. 219/2024
Axis Bank Ltd.. .......Applicant
AND
M/S NEW AMMA HOSPITALS ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To, 1.M/S NEW AMMA HOSPITALS REP BY ITS MANAGING PARTNER MR. MOHAMMAD FAIAZ KHAN, R/o. 3-15-23, BAHAR 2/12, SAHARA STATES, MANSOORABAD, L B NAGAR, SAROOR NAGAR, RANGAREDDY - 500068 Ph:7337337315
2.MR. MOHAMMAD FAIAZ KHAN, S/o MOHAMMED MASUB KHAN Age: 48Years, Occ: Business PLOT NO. 3-15-23, H NO. 2-12, FIRST FLOOR, BAHAR, SAHARA STATE, MANSOORABAD, L.B. NAGAR, RANGAREDDY - 500068, Ph:7337337315
Also at: MR. MOHAMMAD FAIAZ KHAN, S/o MOHAMMED MASUB KHAN Age:48 Years, Occ: Business P NO. 28 8663, BAGH HAYATH NAGAR, K V RANGAREDDY, TELANGANA - 501505 Ph:7337337315
Also at: MR. MOHAMMAD FAIAZ KHAN, S/o MOHAMMED MASUB KHAN Age:48 Years, Occ: Business H.NO. 8-7-91/15/H/6, BESIDE SHAH ELECTRONICS, HASTHINA PURAM CENTRAL, RANGAREDDY DISTRICT - 500074 . Ph:7337337315 .t
3.MR. MOHAMMAD MASUB KHAN S/o. MOHAMMED MAHABOOB KHAN Age:71 Years, Occ: Business FLAT NO. 101, BASERA APPARTMENTS, MALLIKHARJUNA NAGAR, L B NAGAR, CHINTALAKUNTA CHECK POST, HYDERABAD — 500074 ...Defendants
Also at: MR. MOHAMMAD MASUB KHAN S/o. MOHAMMED MAHABOOB KHAN Age: 71 Years, Occ: Business H.NO. 18-1389, ASHOK NAGAR, MIRYALAGUDA, NALGONDA DIST., - 508207
4.MR. MOHAMMAD AMJAD KHAN S/o. MOHAMMED MASUB KHAN Age:44 Years, Occ: Business FLAT NO. 102, BASERA APPARTMENTS, MALLIKHARJUNA NAGAR, L B NAGAR, CHINTALAKUNTA CHECK POST, HYDERABAD - 500074
Also at: MR. MOHAMMAD AMJAD KHAN S/o. MOHAMMED MASUB KHAN Age: 44 Years, Occ: Business R/O. H.NO. 18-1389, ASHOK NAGAR, MIRYALAGUDA, NALGONDA - 508207 ...Defendants
Please take the summons in the above OA.No.219/2024 filed by the Applicant for Recovery of money of **Rs.27,35,586 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vartha" Telugu Daily newspaper and posted the matter to 27-08-2024
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(I) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets. You are hereby required to show cause on 22/08/2024 at 10.30 a.m. at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence. Given under my hand and seal of this Tribunal on this day 16th of July, 2024.
By order of the court
Debts Recovery Tribunal - II, Hyderabad

వార్త

నీది కాదని తెలిసిన దాన్ని కూడా
నీదనుకోవడం నిజంగా నేరం.

-ఠాగూర్

# స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయొద్దు

జాతిపిత మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని పాలక పెద్దలు ఏనాటి నుంచో చెప్తున్నా ఆచరణకు వచ్చే సరికి హామీలుగానే మిగిలిపోతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ గ్రామీణవ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. కనీసం రాజ్యాంగం కల్పించిన అధికారాలు కూడా స్థానికసంస్థల ప్రతినిధులకుఅప్పగించేందుకు పాలక పెద్దలకు మనసురావడం లేదు. అంతేకాదు స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులు నిబంధనలకు విరుద్ధంగా దారిమళ్లించేందుకు కూడా వెనుకాడడం లేదు. వాస్తవంగా గ్రామస్వరాజ్యం గురించి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎందరో నాయకులు పదేపదే వల్లిస్తూనే ఉన్నారు. కానీక్షేత్రస్థాయిలో వాస్తవంగా చూస్తే గ్రామ సర్పంచులకు ఒకవ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తూవస్తున్నారు. ఒకనాడు సర్పంచులకు ఉన్న ప్రాముఖ్యత నేడు కానరావడం లేదనేది కాదనలేని వాస్తవం. అధికారం లేని ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. అందుకు వీరూ వారూ అనేకంటే అధికారంలో ఎవరున్నా పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని చెప్పకతప్పదు. విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, వనరక్షణ సమితులంటూ రకరకాల కమిటీలు పెట్టి సర్పంచులను పక్కకుపెట్టారు. వారి ప్రమేయం లేకుండానే, వారికి తెలియకుండానే ఎన్నో కార్యక్రమాలు గ్రామాల్లో జరిగే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒక రకంగా చెప్పాలంటే సర్పంచులకు సమాంతరంగా పదవులు సృష్టించారు. ఆంధ్రప్రదేశ్‌లోఅయితే పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి సర్పంచుల పదవులను నామమాత్రం చేశారు. ఇలాంటి చర్యలతో గతంలోఉన్న ప్రాధాన్యత కూడా లేకుండాపోయింది. నేతల వాగ్దానాలతో ఏదో సాధించాలని సమాజానికి ఏదో చేయాలని నూతనోత్సాహంతో విద్యావంతులైన యువతీయువకులెందరో ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నో వ్యయప్రయాసలకులోనై సర్పంచులుగా ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధికి తాము చేసిన వాగ్దానాలు త్రికరణశుద్ధిగా పూర్తి చేసేందుకు నడుం కట్టారు. ఈ చట్టాల వలలో తాము ఏమి చేయలేమనే విషయం అర్థం కావడానికి వారికి చాలా కాలమే పట్టింది. అయితే గ్రామ ప్రజలకు తాము చేసిన వాగ్దానాలను పూర్తి చేసేందుకు తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి ఇటు తెలంగాణలోనూ, అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ కొన్ని పనులు పూర్తిచేశారు. అయితే ఎంతకూ ఆ బిల్లులు రాకపోవడంతో కార్యాలయాల చుట్టూ తిరిగితిరిగి, ఇంకొకపక్క అప్పులు, వడ్డీలు పెరిగి, మరొకపక్క గ్రామ ప్రజలముందు తలవంచుకోలేక డజన్ మందికిపైగా తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరెందరో పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంతైనా మెరుగుపడుతుందని ఆశించారు. ఇటీవల తెలంగాణలో వారిపదవీకాలం ముగిసిపోయింది. వారంతా మాజీలైపోయారు. ప్రత్యేక అధికారులను నియమించారు. ఆదేశాలు ఇచ్చి హుటాహుటిన వారి వద్ద నుండి రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. చేసిన అప్పులు మాత్రం అలానే ఉన్నాయి. బిల్లులు వస్తాయో రావో తెలియదు. వస్తే ఎప్పుడు వస్తాయో చెప్పేవారులేరు. అంతా అగమ్యగోచరంగా ఉంది. ఒకనాడు పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచులంటే ఎంతో గౌరవమర్యాదలు ఉండేవి. వారికి తెలియకుండా గ్రామాభివృద్ధికార్యక్రమాలు, లబ్ధిదారుల ఎంపిక జరగకపోయేవి. గ్రామాభివృద్ధికి సంబంధించిన అన్ని కార్యక్రమాల్లోనూ వారిభాగస్వామ్యం ఉండేది. భారతదేశంలో స్థానిక సంస్థలకు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందు గ్రామాలు, గ్రామ వ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామ సభలు ఉండేవి. గ్రామసభల నిర్ణయమే కీలకం. వాటి నిర్ణయాలకుఆనాటి రాజరిక వ్యవస్థ ఎంతోప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీనకాలం నుండి గ్రామవ్యవస్థ ఏదోఒక రూపంలో మనదేశంలో కొనసాగుతూనే వస్తున్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒకప్రతిపత్తి కల్పించారు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అనేది ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన నిధులు, విధులు, అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. 1952 నుంచి ఎన్నో కమిటీలు, మరెన్నో అధ్యయనాలు, మార్పులు, చేర్పులు చేశారు. ఎన్ని మార్పులు, చేర్పులు చేసినా స్థానికసంస్థల ప్రతినిధులకు అధికారాలు ఇవ్వాలనిస్పష్టంగా పేర్కొన్నా పాలకపెద్దలకు మాత్రం మనసు ఒప్పడం లేదు. రానురాను పంచాయతీరాజ్ వ్యవస్థను నామమాత్రంగా చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలతో ఎన్నికైన సర్పంచులను సస్పెండ్ చేసే అధికారం అధికారులకు కట్టబెట్టిన దురదృష్టపు పరిస్థితులు ఏర్పరిచారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్నోమార్పులు, చేర్పులు చోటుచేసుకున్నా ఎన్నిప్రభుత్వాలు మారినా వికేంద్రీకరణలో మాత్రం ఆదినుంచి అధికారంలో ఉన్న పెద్దలు జాగ్రత్తపడుతూనే ఉన్నారు. ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థ పునాది వంటిది. అందులో సర్పంచులు చాలా కీలకం. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని, కేంద్రం ముందు గావుకేకలు పెడుతున్న నాయకులు స్థానిక సంస్థలకు మాత్రం అధికారాలు ఇవ్వకపోవడం అత్యంత బాధాకరం. ఇప్పటికైనా ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ పదేపదే వల్లించే నేతలు పంచాయితీలను నిర్వీర్యం చేయడం ఏ కోణంలో చూసినా సమంజసంకాదు.

> ఎన్నో కష్ట నష్టాలు అనుభవించిన తరువాత కానీ మనిషికి వినయం, వివేకం రాదు.



ఫ్రాంక్లిన్

> పొగడ్త చాలా అద్భుతమైనది. ఇతరులలో ఉన్న గొప్ప నాకు కూడా అన్వయిస్తుందన్న భావనను కలిగిస్తుంది.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



### శుభ్రత పాటించాలి

అన్నా క్యాంటీన్లలో భోజనాలకు, టిఫిన్లకు స్టీల్ ప్లేట్స్ వాడులవలన అనేక ఇబ్బందులు ఉన్నాయి. అనేక అంటు వ్యాధులు ప్రబలుతున్న సందర్భాలు ఉన్నాయి. అన్నా క్యాంటీన్లలో క్యాటరింగ్ ప్లేట్స్ అందుబాటులోనికి తీసుకురావాలి. ఒక ప్లేట్ ఇచ్చిన తరువాత చిల్లరసమస్య తీర్చేందుకు ప్లేట్స్ ఇచ్చేవారు అన్నా క్యాంటీన్లు ప్లాస్టిక్ టోకెన్ మరొక ప్లేట్‌కొరకు అందచేయాలి. ఈ టోకెన్‌లలో క్యాంటీన్ల వివరాలుముద్రించాలి. టోకెన్ ఏక్యాంటీన్‌లో అయినా ఇచ్చి ప్లేట్ వినియోగదారులు తీసుకోవచ్చు. ప్రతి క్యాంటీన్లలో డ్వాక్రామహిళలకుప్లేట్స్ విక్రయించే బాధ్యతలను అప్పగించి ప్రత్యేక ఉపాధి చూపించవచ్చు. దీనివల్ల స్టీల్‌ప్లేట్స్ క్లీనింగ్‌కు వాడే నీరు ఆదాఅవుతుంది. ఈ ప్రాజెక్టును పరిశీలించి అనుమతులు ఇవ్వాలి.

-అళహరి వెంకటేష్, నెల్లూరు

### అసత్య ఆరోపణలు తగదు!

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చిన ముప్పై అయిదు రోజుల్లో ముప్పైఆరు రాజకీయ హత్యలు జరిగాయన్న పులివెందుల శాసనసభ్యులు జగన్మోహన్ రెడ్డి ఆరోపణల్లో నిజం లేదు. శాంతి భద్రతలు లేవంటూ గవర్నర్‌కు ఫిర్యాదుచేయడం, ఢిల్లీలో ధర్నాచేస్తాననడం హాస్యాస్పదంగాఉంది. హోంమంత్రి ఇచ్చిన సమాచారం మేరకు నాలుగు హత్యలుజరిగితే అందులో మూడు వైకాపా మద్దతుదారులు చేసినవే. ఆయనవాదనలో నిజాయితీ, బలం ఉంటే శాసన సభకు వచ్చి వాస్తవాలతో ప్రభుత్వాన్ని నిలదీయాలి. శాసన సభే సరైన వేదిక. ప్రజలు ఎన్నుకున్నది శాసనసభలో తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికే.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఆటోల్లో జేబుదొంగలు

ఉభయ రాష్ట్రాల్లోని కొన్ని ప్రముఖ నగరాల్లో ఆటోలో కనీసం ఎనిమిది మంది ప్రయాణికులను తీసుకెళ్తున్నారు. దీనివల్ల వాటిల్లే ప్రమాదాలు అందరికీ విదితమే. ఇదికాక మధ్యలో కొందరు జేబుదొంగలు, మహిళలు కూడా చేరి పక్కవారి బ్యాగుల్లోని ధనాన్ని దొంగలించి సులువుగా మధ్యలో ఎక్కడో దిగిపోతున్నారు. ఆటో ఓనర్ పేరు, డ్రైవర్ పేరు, ఆటోనంబర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### దిగజారుతున్న భద్రతా ప్రమాణాలు

ఈ మధ్యకాలంలో అనేక పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు నానాటికీ తీసికట్టుగా మారుతున్నాయి. మృతదేహాలను పోస్టుమార్టంకి తరలించడం, క్షతగాత్రుల్ని ఆస్పత్రులకు పంపిచడం, మృతుల కుటుంబాలకు నష్టపరిహార ప్రకటించడంతో తమ బాధ్యత తీరిపోయిందని ప్రభుత్వాలు భావించినంతకాలం ఇటువంటి దురదృష్టకర ఘటనలు జరుగుతూనే ఉంటాయి. కార్మికులకు గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యాలు ప్రమాదంజరిగాక, మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను ఆదుకోవడానికి కూడా ముందుకు రావడంలేదు. పరిశ్రమల్లో విధులకు వెళ్లిన కార్మికులు క్షేమంగా ఇల్లు చేరడం కష్టంగా మారింది. ముఖ్యంగా పలురసాయన పరిశ్రమల్లో కనీస రక్షణ చర్యలు లేకపోవడం. నైపుణ్యం గల కార్మికులు లేకపోవడం అధికప్రమాదాలకుకారణంగా చెప్పొచ్చు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బ్లూస్క్రీన్ కలకల

మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య ప్రపంచాన్ని కొన్ని గంటలపాటు చిగురుటాకులా వణికేలా చేసింది. అంతర్జాతీయవిమానయాన, బ్యాంకింగ్‌సేవలు, రైల్వేలు, ఆస్పత్రులపై ఈ ప్రభావంపడింది. ఏమి జరుగుతుందో తెలియక కంప్యూటర్, లాప్‌టాప్ వినియోగించేవారు ఆందోళనచెందారు. కంప్యూటర్ ఉపయోగిస్తున్నవారు ఒక్కసారిగా స్క్రీన్‌పై బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ సందేశం కనిపించడం, కంప్యూటర్ దానికదే రీస్టార్ట్ కావడం, షట్‌డౌన్ కావడం జరగడంతో భయాందోళన చెందారు. ఇదిహ్యాకర్స్ పనేమో అన్నట్లు పలువురు సాంకేతిక నిపుణులను సంప్రదించడం జరిగింది. విండోస్‌లో సాంకేతిక సమస్య కారణంగా ఇలా జరిగిందని మైక్రోసాఫ్ట్ ప్రకటించడంతో వినియోగదారులు ఊపిరి పీల్చుకున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పార్కింగ్‌లతో సమస్యలు

హైదరాబాద్ సిటీలో పాదచారులు నడిచే రోడ్లు కనుమరుగైపోయాయి. ఎక్కడ చూసినా చిన్న చిన్న అంగుళ్ల పేవమెంట్స్‌ని కబ్జా చేస్తే పెద్దపెద్ద మాల్స్ షాపింగ్ కాంప్లెక్సులు చక్కగా రోడ్డుమీదే పార్కింగులు పెట్టేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ యూటర్న్ కల్చర్ ఎక్కువయ్యాక దూరం పోలేక వాహనదారులు రాంగ్‌వేలో వచ్చి పాదచారులకు మరింత సమస్య అవుతోంది. ఇక ట్రాఫిక్ పోలీసు వారు ఎప్పుడో కానీ కనపడరు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# బొగ్గుగనుల ప్రైవేటీకరణ దేశానికి ప్రమాదకరం

*కోలిండియా పరిధిలో 260 బొగ్గుబావులను అమ్మేటందుకు చూస్తున్న మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేక చర్యలపై దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులు ఉద్యమించాలి. గతంలో సింగరేణి కార్మికులు దేశవ్యాప్తంగా బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందాలపైఅనేక ఉద్యమాలను నిర్వహించి దేశవ్యాప్త బొగ్గుగని కార్మికులకు ఆదర్శంగా నిలిచారు. ఇది సింగరేణికి ఒక్కదానికి సంబం ధించిన సమస్యగా కాకుండా దేశవ్యాప్త సమస్యగా చూసి అందరిని ఉద్యమంలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోల్ ఇండియాలో ఉన్న మొత్తం గని కార్మికులను ఉద్యమంలో భాగస్వాములను చేయడం వల్ల తగిన పరిష్కారం లభించే అవకాశం ఉంది.*

**జె.సీతారామయ్య**

చావుతప్పి కండ్లు లొట్టబోయినట్లు ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం బొగ్గు గనుల అమ్మకాలకు నవ్విపోదురుగాక నా కేమిటి సిగ్గు అన్నట్టుగా ఎలాంటి శషభిషలు లేకుండా కొనసాగిస్తున్నది. మంత్రివర్గ విస్తరణలో తెలంగాణ రాష్ట్రం నుండి బొగ్గు గనుల శాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కిషన్‌రెడ్డి వెను వెంటనే బొగ్గుగనుల వేలానికి ముహూర్తం పెట్టి ప్రకటనలు చేశారు. మొట్టమొదటి ప్రకటనలోనే సింగరేణికి చెందిన గనులను వేలం వేస్తామని ప్రకటనను మంత్రి వెల్లడించారు. మోడీ ప్రభుత్వం గత రెండుసార్లు అధికారంలో ఉన్నప్పుడు దేశ సంపదను, వనరులు, పరిశ్రమలను, అడవులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టింది. ఈసారి ఎన్నికల్లో బిజెపికి మెజార్టీ ఇవ్వకుండా ఓడించినా తగిన గుణపాఠం తీసుకోనకుండా పనిలోపనిగా మిగిలిన దేశ సంపదలను సంపూర్ణంగా కార్పొరేట్లకు అప్పగించడమే లక్ష్యం తీసుకున్నట్లు అర్థం అవుతున్నది. దేశవ్యాప్తంగా 260 బొగ్గు గనులను మోడీ ప్రభుత్వం అమ్మకానికి సిద్ధం చేసింది. ఇందుకోసం 1952 నాటి బొగ్గుగనుల చట్టానికి సవరణ చేశారు. కార్పొరేట్లకు అప్పగించే గనులలో సింగరేణికి సంబంధించిన జేవిఆర్ ఓసి కోయగూడెం ఓసి (టేకులపల్లి) శ్రావణపల్లి (శరీరాంపూర్) కళ్యాణఖని( మంచిర్యాల్)లు ఉన్నాయి. కోయగూడెం ఓసిలో అరబిందో కంపెనీ ఇప్పటికే టెండర్లు వేయడం జరిగింది. సింగరేణికి చెందిన నాలుగు బొగ్గు బావులను మోడీ ప్రభుత్వం బలిపీఠంపై పెట్టిన దానికి వ్యతిరేకంగా సింగరేణి కార్మిక సంఘాలు ఆందోళనకు పూనుకున్నాయి. బొగ్గుగనుల అమ్మకానికి వ్యతిరేకంగా సింగరేణిగని కార్మిక సంఘాలకు మద్దతుగా కేంద్ర కార్మిక సంఘాలైన ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్‌టియు, టిఎన్‌టియుసి తదితర సంఘాలు నడుం బిగించాయి. సింగరేణి బావుల రక్షణ కోసం కార్మిక సంఘాల ఆందోళనకు సంఘీభావంగా రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ మొత్తం ఆరు జిల్లాలకు సింగరేణి విస్తరించి బొగ్గు తవ్వకాలు జరుపుతున్నారు. సింగరేణిలో సర్వే చేసిన ప్రకారం 11,395 మిలియన్ టన్నుల బొగ్గు ఉంది. 2023మార్చి నాటికి 1686.74 మిలియన్ టన్నుల బొగ్గును తీశారు. అంటే 135యేళ్లలో తీసిన బొగ్గు అతి స్వల్పం మాత్రమే. బొగ్గు సమృద్ధిగా ఉన్నందున మరో 804 ఏళ్లు ఇప్పటికే సర్వేచేసి ఉన్న బొగ్గును తీసుకోవచ్చు. గోదావరి నది పరీవాహక ప్రాంతంలో ఉన్న బొగ్గు సంపదను కనుగొనడం తీసుకొనడానికి ఎన్ని శతాబ్దాలు పడుతుందో ఊహకు అందనిది. 134 యేళ్లలో సింగరేణిలో తీసిన బొగ్గు కేవలం 1686.74మిలియన్ టన్నులు మాత్రమే అంటే రానున్న ఎన్నో తరాలకు సరిపోయే బొగ్గు నిక్షేపాలు ఇప్పటికే సింగరేణి సంస్థచే సర్వేచేసి రెడీగా ఉంచబడింది. సింగరేణి బొగ్గును ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కేరళ, హర్యానా, ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్, గోవా, ఛత్తీస్‌గఢ్, తదితర రాష్ట్రాలకు పంపిస్తున్నది. తెలంగాణతోపాటు ఒడిశాలో బొగ్గు ఉత్పత్తిని సింగరేణి సంస్థ తీస్తున్నది. సింగరేణి కార్మికుల కష్టార్జితంతో వచ్చిన



లాభాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు చెల్లిస్తున్నది. 2014 నుండి 2023 వరకు 23,446.19 కోట్లు రాష్ట్రప్రభుత్వానికి 26,207.59 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో చెల్లించారు. ఒడిశా ప్రభుత్వానికి మరో 12.54 కోట్లు మొత్తంగా 49,663.32 కోట్లు పన్నులు చెల్లించారు. ఒక ప్రభుత్వరంగ సంస్థగా ఉన్న సింగరేణి సంస్థను ఆదుకొనకపోవడమే కాకుండా దాని నుండి ఇంత పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్‌సంస్థలకు అనేక రాయితీలు కల్పించి ఆదుకుంటున్నారు. తమ సంస్థలపై సవతితల్లి ప్రేమను చూపిస్తున్నారు. ఇదే విధంగా దేశవ్యాప్తంగా కోల్ ఇండియా ఆధీనంలో ఉన్న బొగ్గుఉత్పత్తి సంస్థలన్నింటిలో అనేక వందల బిలియన్ టన్నుల బొగ్గును కనుగొని ఉన్నారు. 2021 జనవరి నాటికి కోల్ ఇండియా పరిధిలో 666మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి నిలువ ఉంచారు. దేశ అవసరాలకు సరిపడా బొగ్గు ఉత్పత్తి చేయడంలో కోల్ ఇండియా లక్ష్యం సాధించి విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు అవసరమైన బొగ్గు సరఫరా చేస్తున్నారు. అంతేకాకుండా మిగులు బొగ్గును ఉత్పత్తి చేసి దేశానికి కోల్ ఇండియా సమర్థవంతమైన పాత్రను పోషిస్తున్నది. మోడీ ప్రభుత్వం దేశంలో అత్యంత విలువైన ఖనిజసంపదగా ఉన్న బొగ్గురంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అమ్ముకునేందుకు సిద్ధపడింది. కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టడం ద్వారా దేశ ప్రయోజనాలు ప్రజల ప్రయోజనాలు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది. దేశానికి, ప్రజలకు నష్టంచేసే ఏ నిర్ణయం అయినా దేశద్రోహం, ప్రజాద్రోహం అవుతుంది. సింగరేణి వందల కోట్లరూపాయలు ఖర్చు చేసి బొగ్గును కనుగొన్న ప్రాంతంలో ఈ రోజున ఒక్కపైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు సిద్ధపడింది. గత 30 ఏళ్లుగా వరుసగా లాభాలను సాధించి అందులో నుండి కార్మికులకు బోనసును ఇస్తున్న సింగరేణికి కొత్తబావులు తీసుకునే అవకాశం లేకుండా చేయడమేకాకుండా ఈ ప్రాంతంలోని నాలుగు బొగ్గు బావులను అమ్మకానికి పెట్టడం టెండర్లలో సింగరేణికూడా పాల్గొనాలని నిర్ణయించడం అత్యంత దుర్మార్గమైనది. సింగరేణి ప్రాంతంలో సింగరేణి డబ్బులతో సర్వే చేసి అభివృద్ధి చేసిన బొగ్గుగనులు తవ్వకానికి అనుమతి లేకుండా ప్రైవేట్ వాళ్లతో సమానంగా టెండర్లలో పాల్గొనడం అన్యాయమైనది. గతంలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో ఉండగా తాడిచర్ల, పునుకుడ చేలక, పెనుగడప తదితర ఏడు బొగ్గుబ్లాక్‌లను క్యాప్టివ్ మైన్స్ పేరుతో ప్రైవేటీకరణ చేయడానికి నిర్ణయం తీసుకున్నప్పుడు సింగరేణి గనికార్మికులు పెద్దఎత్తున ఆందోళన చేసి వెనక్కినెట్టారు. 2001లో కోయగూడెం ఓపెన్‌కాస్ట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 17 రోజుల పాటు కార్మిక సంఘాలు రాజకీయపార్టీలు ఐక్యంగా సమ్మె పోరాటం చేశారు. నేడు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి మరింత దూకుడుగా ప్రైవేట్ శక్తులకు దాసోహం చేస్తున్నది. మోడీ ప్రభుత్వం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా సింగరేణికి చెందిన నాలుగు బొగ్గుబ్లాక్‌లతోపాటు దేశంలో 260బొగ్గు బావులను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకున్నది. కోలిండియా పరిధిలో 260 బొగ్గుబావులను అమ్మేటందుకు చూస్తున్న మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేక చర్యలపై దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులు ఉద్యమించాలి. గతంలో సింగరేణి కార్మికులు దేశవ్యాప్తంగా బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందాలపైఅనేక ఉద్యమాలను నిర్వహించి దేశవ్యాప్త బొగ్గుగని కార్మికులకు ఆదర్శంగా నిలిచారు. ఇది సింగరేణికి ఒక్కదానికి సంబంధించిన సమస్యగా కాకుండా దేశవ్యాప్త సమస్యగా చూసి అందరిని ఉద్యమంలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోల్ ఇండియాలో ఉన్న మొత్తం గని కార్మికులను ఉద్యమంలో భాగస్వాములను చేయడం వల్ల తగిన పరిష్కారం లభించే అవకాశం ఉంది. ●

# ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ పనుల భారం తగ్గించాలి

**వాసిలి సురేష్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బోధనేతర పనులకే అధిక సమయాన్ని కేటాయించవలసి వస్తోంది. అదికూడా అధికంగా ఆన్ లైన్ పనులూ, యాప్స్‌లో సమాచారం అందించడానికి, ఫేషి యల్ అటెండెన్స్, మిడ్ డే మీల్ ఫొటోస్, టాయిలెట్స్ ఫొటోస్, స్టూడెంట్స్ ఆన్‌లైన్ అటెండెన్స్, స్టూడెంట్ కిట్స్, యుడైస్‌లో సమాచారం అందించడానికి, ఎగ్జామ్స్ రిజల్ట్స్ ఆన్‌లైన్‌లో ఉంచడం, ఆయాల అటెండెన్స్, వాచ్ మెన్ అటెండెన్స్, చిక్కిల ఇండెంట్, ఎగ్స్ ఇండెంట్, రాగి పిండి, బెల్లం పౌడర్ ఇండెంట్, వాటి రిసిప్ట్స్ ఆన్‌లైన్‌లో పొందుపర చడం, ఇలా చాలా పనులు ఇంటర్నెట్‌తో ముడిపెట్టి ఆన్‌లైన్ పనులు స్కూలుకువెళ్లినప్పటి నుంచి స్కూలు పూర్త య్యేవరకు ఉపాధ్యాయులు సతమతమవుతున్నారు. నిజా నికి విద్యార్థులకు పాఠ్యాంశాలబోధనే ఉపాధ్యాయుల ప్రధా నమైన పని. ఉపాధ్యాయులు విద్యార్థులను బాగా చదివేలా చేయడం, వారిచే క్లాస్ వర్క్, హోమ్‌వర్క్ పూర్తి చేశారా లేదా అనిగమనిస్తూ సరైన మార్గనిర్దేశనం చేస్తూ విద్యార్థుల ప్రగతి కొరకు కృషి చేయాలి. అదేవిధంగా పరీక్షల్లో మంచి మార్కులు వచ్చేలాచర్యలు తీసుకోవడం, విద్యార్థుల విద్యాపరమైన అంశాలను పరిశీలించడం ఉపాధ్యాయుల ప్రధాన మైన బాధ్యతలు. ఇటీవలి కాలంలో గతమూడు నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయులపై నిరంతరం మానిటరింగ్ పేరుతో క్రమేపీ ఆన్‌లైన్ పనులూ ప్రభుత్వం పెంచేసింది. ఇలా ఒక దాని తర్వాత మరొకటి అంటూ గత ప్రభుత్వం ఉపాధ్యాయుల మీద అనేక బోధనేతర పనుల భారం పెట్టింది. విద్యాహక్కు చట్టం ప్రకారం బోధనేతర పనులకు ఉపాధ్యాయులను వినియోగించకూడదన్న నిబంధన ఉన్నప్పటికీ దాన్ని కూడా పట్టించుకోలేదు. ఉదయం నుంచి విద్యా ర్థుల ఆన్‌లైన్ హాజరు, మధ్యాహ్న భోజనం తినే విద్యార్థుల వివరాలు, మరుగుదొడ్ల ఫొటోలు, భోజనం చిత్రాలు కోడి గుడ్లు, చిక్కీల నిల్వల నిర్వహణ, స్టూడెంట్ కిట్ లబ్ధిదారుల వివరాల నమోదు 'నాడు-నేడు' పనులు లాంటి అనేక పనులను ఉపాధ్యాయులకు కేటాయించింది. వీటిని తొలగించమని ఉపాధ్యాయులు బోధనపై దృష్టిపెట్టేలా అవకాశం కల్పించాలని గతంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు కోరినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వమైనా బోధనేతర పనులను తగ్గించాలని, ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే వినియోగించాలని కోరుతున్నారు. రోజూవారీ ఆన్‌లైన్ పనులు పెరుగుతున్నాయి. పాఠశాలల్లో చేపట్టిన నాడు- నేడు పర్యవేక్షణ పనులను ప్రధానోపాధ్యాయులకు అప్ప గించారు. మెటీరియల్ కొనుగోలు చేయడం, బిల్లులు అప్లోడ్‌తోపాటు నిర్మాణ పనులను దగ్గరుండి చేయిస్తున్నారు. వీటిని తొలగించాలని ప్రధానోపాధ్యాయులు కోరుతున్నారు. పాఠశాలల్లో నిర్వహించే ఫార్మెటివ్, సమ్మెటివ్ పరీక్షల మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, యూడైస్ ప్లస్లో విద్యార్థుల వివరాల నమోదు ఉపాధ్యాయులే చేస్తున్నారు. విద్యాకానుక కిట్, షూస్, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు మండల కేంద్రం నుంచి స్కూల్ వరకూ తీసుకొచ్చే పనులు కూడా ఉపాధ్యాయుల మీద పడింది. విద్యాకానుక కిట్లు పంపిణీ చేసిన తర్వాతలబ్ధిదారుల వేలిముద్రలు తీసుకునే పనినీ ఉపాధ్యాయులే చేస్తున్నారు. రాష్ట్రంలోని 12 వేలకుపైగా ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఈ పనులకే ఎక్కువ సమయంపోతుంది. పాఠాలు చెప్పడం తగ్గిపోతోంది. చాలా చోట్ల సిగ్నల్ సరిగా లేకపోవడం, ఇంటర్నెట్ పనిచేయకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందిపడుతున్నారు. దీంతోఅధిక సమయం వృధా అవుతుంది. ప్రభుత్వం డివైసెస్ సరఫరా చేయకుండానే ఉపాధ్యాయులచే ఆన్‌లైన్ పనులు చేయిస్తున్నారు. స్కూల్‌లో అధికసమయం ఆన్‌లైన్ పనుల కొరకే సరిపోతున్నది. ఉపాధ్యాయులు బోధనపై సమయాన్ని సద్వినియోగం చేయాలంటే ఈఆన్‌లైన్‌పనులూ తగ్గించాలి. స్కూళ్లలో ఆన్‌లైన్ పనులుచేయడానికి బోధనేతర సిబ్బందిని కేటాయించాలి. ప్రభుత్వం ఉపాధ్యాయులమీద పనిఒత్తిడి తగ్గించడానికి ప్రత్యామ్నాయ మార్గాలనుఅన్వేషించాలి. గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగులను ఉపయోగించుకోవాలి. ●

# రుణమాఫీతో రైతన్న ఇంట సంబురాలు

**బోరెడ్డి అయోధ్యరెడ్డి**


తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రక నిర్ణయాన్ని ప్రకటించింది. ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని ప్రకటించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఇటీవల పార్లమెంట్ ఎన్నికలలో సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీ అంశాన్ని ప్రచారం చేశారు. ఆగస్టు 15వ తేదీలోపు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ఘంటాపథంగా ప్రకటించారు. దీనిని ఓర్చుకోలేక కాంగ్రెస్ సర్కార్ రుణమాఫీ చేస్తే తన పదవికి రాజీనామాచేస్తానని హరీష్ రావు సవాల్ విసిరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రుణమాఫీ చేస్తామని రాజీనామాతో రెడీగా ఉండాలని ముఖ్యమంత్రి ప్రతిసవాల్ విసరడంతో రాష్ట్రంలో ఈ అంశం రాజకీయ సవాళ్లు ప్రతిసవాళ్లకు వేదికైంది. కాంగ్రెస్‌పార్టీ అలవిగాని, అమలు చేయలేని మితిమీరిన వాగ్దానాలు చేశారని బిజెపి, బిఆర్ఎస్‌లు కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశాయి. ఈ 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయడం అసాధ్యమని ప్రకటించాయి. రుణమాఫీకి డబ్బులెక్కడి నుంచి తెస్తారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో అన్నింటికన్నా పెద్దది రుణమాఫీ అంశమే. ఇదే ప్రజలను ప్రముఖంగా ఆకర్షించింది. ఎన్ని కష్టాలెదురైనా, ఎన్ని అడ్డంకులు వచ్చినా, ఇచ్చిన మాటపై నిలబడి రుణమాఫీ చేయడానికి ముఖ్యమంత్రి ముందడుగు వేశారు. అన్నం పెట్టేరైతన్నను ఆదుకోకపోతే తాను పదవిలో ఉండటం అనవసరమని ముఖ్యమంత్రి తలపోశారు. ప్రభుత్వానికి ఉన్న వనరులను, మార్గాలను సమీకరించి అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే రైతులకు రూ.31వేల కోట్లు రుణమాఫీ చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన అంశంగా ప్రజలంతా భావిస్తున్నారు. 2008 సంవత్సరంలో మన్మోహన్‌సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో మూడు కోట్ల మంది చిన్న రైతులకు రూ.65వేల కోట్లు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. 2019లో మహారాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిభా ఫూలే శేట్‌కార్ ఖర్జ్ యోజనపేరుతో రూ.2 లక్షలవరకు రైతు రుణమాఫీ చేసింది. ఇందుకోసమై రూ.20వేల కోట్లు ప్రభుత్వం వెచ్చించింది. 2014లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు రూ. 51వేల వరకు రుణమాఫీ చేసింది. మహారాష్ట్రతో పోలిస్తే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ చాలా తక్కువ. అయినప్పటికీ మహారాష్ట్ర కన్నా 11వేల కోట్లు ఎక్కువగా మన రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసి దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదర్శంగా నిలిచింది. రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకున్నది. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా ఆగస్టు 15 కన్నా నెల ముందుగానే రైతు ఖాతాల్లో జులై 18వ తేదీన మొదటి విడతగా 11.5 లక్షల మంది రైతు బ్యాంకుఖాతాల్లో రూ. 6800 కోట్లు జమ చేస్తున్నది. ఇది లక్ష రూపాయల వరకు రుణం ఉన్న రైతులకు వర్తిస్తుంది. ఆతర్వాత రెండు విడతలుగా మిగతా వారికి సైతం




రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. అధికారంలో ఉన్నవారు ప్రజాధనానికి కాపలాగా ఉండాలి. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడాలి. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైనవారు, నిజమైన రైతులు, అల్పాదాయ వర్గాల వారికి రుణమాఫీ చేయాలని భావించింది. అదే గత ప్రభుత్వం ధనవంతులు, రాజకీయ నాయకులు, వందల ఎకరాలు ఉన్నవారికి విచ్చలవిడిగా పప్పుబెల్లాలు మాదిరిగా విలువైన ప్రజాధనాన్ని పంచిపెట్టి దుర్వినియోగం చేసింది. దీనితో వేలకోట్ల డబ్బు అనర్హుల చేతుల్లోకి వెళ్లింది. అందుకే ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపైసాను అర్హులైన పేదలకే పంచి సద్వినియోగం చేయాలని నిర్ణయించింది. అందుకేమంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, మేయర్లు, జిల్లాపరిషత్ ఛైర్మన్లు, సివిల్ సర్వీసెస్‌లో ఉన్న వారికి రుణమాఫీ వర్తింపచేయవద్దని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారు. భూమి పాసుబుక్‌పై రుణం ఉన్న ప్రతికుటుంబానికి రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీ వర్తిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ చేస్తామని కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్‌కార్డు నిబంధన పెట్టినట్లుగా ఆయన స్పష్టంచేశారు. రేషన్ కార్డు నిబంధనపై ప్రతిపక్షాలు రైతులలో అనవసర భయాందోళన రేకెత్తించాలని చూశాయి. రేషన్‌కార్డు లేని రైతులకు రుణమాఫీ వర్తించదంటూ ప్రచారం చేశాయి. ముఖ్యమంత్రి ప్రకటనతో ఈ అనుమానానికి తెరపడింది. రేషన్‌కార్డులు లేని 6.30 లక్షల మందికి రుణాలున్నాయని, వారికి రుణమాఫీ వర్తిస్తుందని రేషన్‌కార్డు లేనంతమాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వమని ముఖ్యమంత్రి రైతులకు భరోసా ఇచ్చారు. కెసిఆర్ నాలుగున్నరేళ్ల రుణమాఫీ ఆలస్యం చేయడంతో రూ.లక్షకు 60వేలరూపాయలు రైతునెత్తిపై మిత్తి పడింది. రైతు రూ.60 వేలు రుణం తీసుకుంటే యేటా రెన్యువల్ చేసుకొని రైతులకు మిత్తితోకలిపి రూ.లక్షన్నర భారం పడింది. పంట రుణాలను యేడాదిలోపు చెల్లిస్తే నాలుగుశాతం వడ్డీ పడుతుంది. చెల్లించకపోతే ఈ వడ్డీ 14 శాతానికి పెరిగిపోతుంది. ప్రతి ఆరునెలలకు వడ్డీని లెక్కించడంతో, రైతులకు రుణం తలకు మించినభారంగా మారిపోయింది. ఒకవేళ కెసిఆర్ రూ. లక్ష మాఫీ చేశారంటే దానిలో రూ.60 వేలు బ్యాంకులకు వడ్డీ కింద పోతుండగా రైతు చేతికి వచ్చింది కేవలం రూ.40వేలు మాత్రమే. పేరుకు రూ.లక్ష రుణమాఫీ చెప్పినప్పటికీ రైతుకు దక్కింది రూ.40వేలు మాత్రమే. ఈ రుణమాఫీ కారణంగా బ్యాంకులకు అధికంగా లబ్ధి చేకూరింది తప్ప రైతులకు దక్కింది ఎంత? దీనిని కెసిఆర్ సమాధానం చెప్పాలి. 2023 జూన్ నాటికి తెలంగాణ రైతులఅప్పు రూ.1,12,492 కోట్లుగా ఉన్నదని కేంద్ర ఆర్థికశాఖసహాయ మంత్రి రాజ్యసభలో చెప్పారు. తెలంగాణ రైతులపై తలసరి అప్పు రూ.1,52,665గా ఉన్నట్లు ఆయన తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులపై వడ్డీభారం పడకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నది. గతంలో 2018లో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ యేడాదికి రూ.25వేల చొప్పున నాలుగేళ్లపాటు రుణమాఫీ చేయడంతో రైతులు బ్యాంకులవద్ద డిఫాల్టర్లుగా మారారు. దీనితో రైతులకు కొత్తగా అప్పు పుట్టక నానాఅవస్థలు పడ్డారు. ఈ బాధలు తప్పించడానికి రైతులను అప్పుల ఊబి నుంచి బయటపడేయడానికి ఎంత కష్టమైన ఆర్థిక వనరులను సమకూర్చుకుని ప్రభుత్వం ఒకేవిడత రుణమాఫీచేసింది. తాము నమ్మిఓట్లువేసిన ప్రభుత్వం తమఆశలను నెరవేర్చిందని, ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నదని రేవంతన్న రైతు బాంధవుడిగామారాడని రైతులుపండుగ చేసుకుంటున్నారు. ●

# అధ్యక్ష ఎన్నిక బరిలోకి కమలా హ్యారిస్!

## బైడెన్ విరమణతో డెమొక్రాట్ల మద్దతు ఆమెకే!



**వాషింగ్టన్,జులై 22:** అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసునుంచి డెమొక్రాట్ అభ్యర్థిగా ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ వైదొలగడంతోపాటు ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ అభ్యర్థిత్వానికి మద్దతు పలకడంతో ఇపుడు డెమొక్రాట్ల కళ్లన్నీ కమలాపైనే పడ్డాయి. కొత్త అధ్యక్ష నామినీగా అమె పేరు అమెరికా రాజకీయాల్లో ఇపుడు జోరుగా వినిపిస్తోంది. ఎన్నికలకు ఇంకా 109 రోజులున్నప్పటికీ కమలా తన అభ్యర్థిత్వం కోసం చివరి నిమిషం వరకూ కృషి చేస్తానని డెమొక్రాట్ల జాతీయ సదస్సులో తనపేరు ఖరారుచేస్తారన్న ధీమాతో ఉన్నారు. బైడెన్ నిర్ణయం వెలువడిన వెంటనే డెమొక్రాట్‌పార్టీనేతలు అత్యవసరంగా భేటీ అయి ప్రస్తుత కఠిన ఎన్నికల్లో ఎవరైతే గెలుపుసాధిస్తారన్న అంశంపై విస్తృత చర్చలు జరిపారు. అయితే అందరినోటా కమలా హ్యారిస పేరే వచ్చింది. ప్రస్తుతం అమెరికన్లలో పునరుత్పాదక స్వేచ్ఛ, తుపాకీ హింస కట్టడి, వాతావరణ పరిరక్షణ, న్యాయవ్యవస్థ ప్రక్షాళన, ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం వంటివి కీలకం అని ప్రభుత్వ డెమొక్రటిక్ కమిటీస్ అధ్యక్షుడు కెన్ మార్టిన్ అన్నారు. ప్రస్తుతం వీటిని గాడిలో పెట్టే సామర్థ్యం ఒక్క కమలా హ్యారిస్‌కే ఉన్నందున ఆమెకే అభ్యర్థిత్వం దక్కే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే మాజీఅధ్యక్షుడు బిల్ క్లింటన్, హిల్లరీ క్లింటన్‌లు ఆమెకు మద్దతుప్రకటించడంతో మరింతగా డెమొక్రాట్ ప్రతినిధులు ముందుకు వస్తున్నారు. అయితే రేసులో కమలా కాకుండా మరో ఇద్దరు గవర్నర్ల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. కాగా నవంబరు ఎన్నికల కోసం ఇప్పటికే 107 రోజులున్నందున దేశం మొత్తం పర్యటించి ట్రంప్‌ను ఓడించేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తానని కమలా హ్యారిస్ ప్రకటించారు. అయితే కొందరు పార్టీలోని శక్తివంతమైన నాయకులు కూడా ఆమెను వ్యతిరేకిస్తున్నారు. ఇందుకు సంబంధించి ప్రతినిధుల సభలో స్పీకర్ నాన్సీ పెలోసీ ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా మౌనంగానే ఉన్నారు. కాగా వచ్చేనెల 19 నుంచి 22వ తేదీల మధ్య చికాగోలో జరిగే సమావేశంలోనే అభ్యర్థిని ఎన్నుకుంటారు. సుమారు 4700 మంది డెమొక్రాట్ ప్రతినిధులు అధ్యక్ష అభ్యర్థిని ఎంపిక చేస్తారు. ప్రతినిధులతోపాటు,నూర్ డెలిగేట్లు, మాజీ అధ్యక్షులు, మాజీ ఉపాధ్యక్షులు మద్దతును హ్యారిస్ కూడగట్టాల్సి ఉంటుంది. జో బైడెన్ ఎన్నికల రేసునుంచి నిష్క్రమించడమే మంచిదని మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా కూడా హితవు పలికిన సంగతి తెలిసిందే. ఈకోణంనుంచి చూస్తే కమలా హ్యారిస్‌కు మాజీ అధ్యక్షుల నుంచి కూడా మద్దతు పెరుగుతున్నట్లు స్పష్టం అవుతోంది. తన వాగ్ధాటి, పాలనానుభవం, విదేశాంగ, రక్షణ విధానాలపై పూర్తి అవగాహన ఉన్న కమలా హ్యారిస్ అయితేనే అమెరికా మరోసారి గొప్పదేశంగా భాసిల్లుతుందన్న భావన డెమొక్రాట్లలో వ్యక్తం అవుతోంది. ఇందుకోసం వచ్చేనెలలో జరిగే మొత్తం డెలిగేట్ల సభకోసం దేశ పౌరులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. రిపబ్లికన్ ఉపాధ్యక్ష అభ్యర్థి భార్య ఉష చిలకూరి భారతీయ మూలాలున్న మహిళలాగే కమలా హ్యారిస్‌కు సైతం భారతీయ మూలాలున్నాయి. ఆమె కనుక అధ్యక్ష ఎన్నికల్లో గెలిచినట్లయితే అమెరికా మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలు కావడంతోపాటు మొదటిసారిగా ఆఫ్రో అమెరికన్ మహిళ అగ్రరాజ్యం అధ్యక్ష పీఠం అధిష్టించినట్లవుతుంది. ఇప్పటికే కమలా హ్యారిస్ డొనాల్డ్‌ట్రంప్‌ప్రాజెక్టు 2025ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ట్రంప్ గెలిస్తే అమెరికాలో మళ్లీ హింసప్రజ్వరిల్లుతుందన్న భావనను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ట్రంప్ వైఫల్యాలను ఎత్తిచూపిస్తూ బైడెన్ హయాంలో సాధించిన విజయాలు, అధిగమించినలక్ష్యాలను ఆమె చెపుతూ వస్తున్నారు. వచ్చేనెల 22వ తేదీతో కమలా హ్యారిస్ భవిష్యత్తు తేలిపోతుందని అంచనా. ఇప్పటివరకూ నాన్సీ పెలోసీకానీ,మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకానీ కమలా హ్యారిస్ పేరును ప్రస్తావించలేదు,మద్దతివ్వలేదు. కమలా హ్యారిస్‌తోపాటు ప్రస్తుతం పోటీలో మిచిగాన్ గవర్నర్ గ్రెట్చెన్ విట్‌మర్, కెంటకీ గవర్నర్ ఆండీ బెషీర్‌లు కూడా ఉపాధ్యక్ష రేసులో నిలిచారు. డెమొక్రాట్ నేషనల్ చైర్ చీఫ్ జైమీ హ్యారిసన్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో పార్టీ సత్వరమే తన నిర్ణయం ప్రకటిస్తుందన్నారు. కాలిఫోర్నియా అటార్నీ జనరల్‌గా పనిచేస్తూ 2020లో డెమొక్రట్ అధ్యక్ష రేసులోకి కూడా వచ్చారు. బైడెన్ నామినేషన్ సాధించి హ్యారిస్‌ను ఉపాధ్యక్షు రాలిగా ఆనాడు ప్రకటించారు. విదేశాంగ విధానాల్లో బైడెన్ విధానాలకే ఆమె మద్దతిచ్చారు. చైనా, ఇరాన్, ఉక్రెయిన్‌లపట్ల సానుకూలంగా ఉన్న హ్యారిస్ ఇజ్రాయిల్‌పట్ల మాత్రం గాజాయుద్ధంపై కఠినంగా వ్యవహరించారు. ఈనెల 15,16తేదీల్లో ఇప్సాస్ నిర్వహించిన పోల్ సర్వేలో హ్యారిస్, ట్రంప్ ఇద్దరుకూడా 44శాతం మద్దతును కూడగట్టుకున్నారు. అదే ట్రంప్ బైడన్ల మధ్య అయితే 43 శాతం, 41శాతంగా వచ్చాయి. రెండు పర్సంటేజి పాయింట్లు తేడా కనిపించింది. కమలా హ్యారిస్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంకోసం యాక్ట్‌బ్లూ అనే సంస్థ 46.7 మిలియన్ డాలర్లను సేకరించింది. ఇపుడుబైడెన్‌కు లభించిన 95మిలియన్ డాలర్లనుకూడా హ్యారిస్‌కేబదలాయిస్తారని ఒక అంచనా. కమలా పేరు ప్రకటించిన కొన్ని గంటల్లోనే చిన్నమొత్తాల్లో వచ్చినవిరాళాలే 27.5 మిలియన్ డాలర్లు ఉన్నట్లు యాక్ట్ బ్లూ ప్రకటించింది.



# అమెరికా నైట్ క్లబ్‌లో కాల్పులు ముగ్గురు మృతి

**వాషింగ్టన్, జులై 22:** అమెరికాలో మళ్లీ కాల్పుల మోత మోగింది. ఓ దుండగుడు నైట్ క్లబ్‌లోని 19 మందిపై విచక్షణ రహితంగా కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. 16 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మిసిసిపీలో చోటు చేసుకుంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. ఇండియాలోని చర్చి స్ట్రీట్‌లో ఉన్న నైట్ క్లబ్‌లో ఓ దుండగుడు తుపాకీ కాల్పులు జరిపాడు. మొత్తం 19 మందిపై కాల్పులు జరపగా ముగ్గురు యువకులు అక్కడిక్కడే మరణించారు. 16 మంది తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. అనంతరం నిందితుడు అక్కడినుంచి పరారయ్యాడు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితులను ఆస్పత్రికి తరలించారు. దుండగుడు కాల్పులు జరపడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇటీవల ఇం డియానాలో భారత సంతతి వ్యక్తిపై ఓ డ్రైవర్ కాల్పులు జరిపాడు.

కారును ఢీకొన్న విషయంపై ఇద్దరి మధ్య వాగ్వదం జరగడమే అదుకు కార ణం, దీంతో ఆగ్రహానికి గురైన డ్రైవర్ ఆవ్యక్తి మెడపై కాల్పులు జరిపాడు. చికిత్స పొందుతూ బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు.

# విశ్వాస పరీక్షలో నెగ్గిన ఓలీ



**ఖాట్మండు, జులై 22:** నేపాల్ ప్రధాని కెపిశర్మ ఓలి పార్లమెంటులో జరిగిన విశ్వాస పరీక్షలో నెగ్గారు. ఆయనకు మూడింట రెండొంతుల మెజారిటీ లభించింది. ఆయనకు అనుకూలంగా 188 ఓట్లురాగా వ్యతిరేకంగా 74ఓట్లే వచ్చాయి. 72 ఏళ్ల ఓలీకి విశ్వాస పరీక్షలో నెగ్గడానికి 138 ఓట్లు అవసరమయ్యాయి. అంతకంటే అధికంగా ఆయన మద్దతు సాధించారు. వారం కిందట ఆయన నేపాల్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. మరోవైపు ఓలీ నియామకాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను రాజ్యాంగ ధర్మాసనానికి నేపాల్ సుప్రీంకోర్టు సిఫార్సు చేసింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి నేపాలీ కాంగ్రెస్‌తో కుదుర్చుకున్న రహస్య ఒప్పందాన్ని ఓలీ బయటపెట్టారు. రెండేళ్ల తర్వాత అధికారాన్ని ఆ పార్టీ నేత షేర్ బహదూర్ దేవ్‌బాకు అప్పగించాలనేది ఆ ఒప్పంద సారాంశం.

# 26న కార్గిల్‌కు ప్రధాని మోడీ..

## విజయ్‌దివస్ రజతోత్సవాలకు హాజరు



**న్యూఢిల్లీ, జులై 22:** పాకిస్తాన్‌తో 1999లో జరిగిన యుద్ధంలో భారత్ విజయం సాధించింది. అందుకు గుర్తుగా ఈ యేడాది కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నారు. జులై 26న లద్దాక్‌లో జరిగే ఈ ఉత్సవాలలో ప్రధాని మోడీ పాల్గొంటున్నారు. తాజాగా లద్దాక్ లెఫ్టినెంట్ గవర్నర్, రిటైర్డ్ బ్రిగేడియర్ బిడి మిశ్రా ప్రధాని పర్యటనకు సంబంధించి సాగుతున్న సన్నాహాలను పరిశీలించారు. కార్గిల్ జిల్లాలోని ద్రాస్‌లో జులై 24 నుంచి 26 వరకు ఘనంగా వేడుకలు నిర్వహించనున్నారు. ప్రధాని మోడీ జులై 26న కార్గిల్ వార్ మెమోరియల్‌ను సందర్శిస్తారని, కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే వేడుకల్లో పాల్గొంటారని లెఫ్టినెంట్ గవర్నర్ తెలిపారు. ద్రాస్ హెలిప్యాడ్ వద్ద భద్రత, స్వాగతం, మోడీ కాన్వాయ్‌కు అవసరమైన ఏర్పాట్లు, స్మారక చిహ్నం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించే విధానం తదితర కార్యక్రమాల సన్నాహాలపై అధికారులతో లెఫ్టినెంట్ గవర్నర్ చర్చించినట్లు అధికారి ప్రతినిధి తెలిపారు. జులై 26 ఉదయం ద్రాస్ బ్రిగేడ్ హెలిప్యాడ్‌లో ప్రధాని దిగుతారని, ఆయనకు ఆర్మీ అధికారులు స్వాగతం పలుకుతారని మేజర్ జనరల్ మాలిక్ తెలిపారు. కార్గిల్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించే కార్యక్రమానికి ప్రధాని హాజరవుతారని, ఆ తర్వాత షహీద్ మార్గ్‌ను సందర్శిస్తారని ఆయన తెలిపారు

# భారత్‌లో పెరుగుతున్న మానసిక రుగ్మతలు

## ఆర్థిక సర్వేల్లో ప్రస్తావన



**న్యూఢిల్లీ,జులై 22:** దేశ ప్రజల్లోమానసిక ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయి. దీనివల్ల వ్యక్తుల శారీరక ఆరోగ్యంపైనా ఎక్కువప్రభావం పడుతున్నట్లు ఆర్థికసర్వేలో ప్రస్తావించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంటులో ఆర్థికసర్వేను ప్రవేశపెట్టారు. 2015-16 జాతీయ మానసిక ఆరోగ్యసర్వే ప్రకారం దేశవ్యాప్తంగా 10.6శాతం వృద్ధిలో ఈ మానసిక ఒత్తిళ్లు అధికంగా ఉన్నట్లు తేలింది. వీరంతా కూడా 70 నుంచి 92 శాతం విభిన్న మానసిక రుగ్మతలతో బాధపడుతున్నట్లు ఆర్థిక సర్వేలోప్రస్తావించారు. ఇందుకోసం ఒక ప్రత్యేవిధివిధానానిన రూపొందించాలని కూడా సిఫారసు చేసారు. మానసిక రుగ్మతల కారణంగా దేశంలో ఉత్పాదకత దెబ్బతింటుందని ఇందుకు పర్యావరణ సమతుల్యత కూడా ఒక కారణం అవుతుందని చెపుతున్నారు. ఈపరిస్థితులు గ్రామీణ ప్రాంతాలకంటే పట్టణప్రాంతాల్లోనే ఎక్కువ కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 6.9శాతం మందికి ఈసమస్య ఉంటే పట్టణ ప్రాంతాల్లో 13.5శాతంగా ఉంది. అలాగే పట్టణ నాన్‌మెట్రో నగరాల్లో 4.3శాతంగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్న ప్రజానీకం ఉన్నారు. 25నుంచి 44 ఏళ్ల మధ్యవసువారిలో ఎక్కువగా ఈ మానసిక అనారోగ్యం ప్రాప్తిస్తోందని సర్వేలో వెల్లడించారు. కొవిడ్ మహమ్మారితో ఈపరిస్థితి మరింతపెరిగింది. 11శాతం మంది విద్యార్థుల్లో ఎక్కువ మానసిక అసహనం, ఒత్తిడితో బాధపడుతున్నారు. 14శాతం మంది ఒక్కసారిగా తీవ్రస్థాయి ఉద్వేగానికి లోనవుతున్నారు. 43శాతం మంది తీరుతెన్నులు తరచూ మారిపోతున్నాయని పరీక్షల ఫలితాలు కూడా ఇందుకు ఒక కారణం అవుతున్నట్లు సర్వేలో ఉటంకించారు. మానసిక దౌర్బల్యం పెరుగుతుంటే ఆ ప్రభావం ఉత్పాదకతపై పడుతుందని, గైర్హాజరు ఎక్కువ ఉంటుందని, దీనివల్ల ఉత్పత్తి తగ్గుతుందని ఆరోగ్య వ్యయాలు మరింతగా పెరుగుతుం టాయని స్పష్టం చేసింది. ముఖ్యంగా ఈ మానసిక అనారోగ్యంపై అవగాహన లేకపోవడం కూడా కేసులు పెరగడానికి కారణం అవుతోంది. ప్రజల్లో చులకన భావం వస్తుందన్న భావన కూడా పెరుగుతుండటం కూడా కేసులు పెరుగుదలకు దోహదం చేస్తోంది. ఇందుకోసం క్షేత్రస్థాయినుంచి కార్యాచరణ అవసరం అవుతుందని, ముందు సామాజిక రుగ్మతలనుంచి బైటికి రావాలని, శారీరక రుగ్మతలను అందరూ సానుకూల స్వభావంతో అర్థంచేసుకునేవిధంగా అవగాహన పెంపిందించాలని, అదే సమయంలో సరైన చికిత్స కూడా అవసరం అవుతుందని ఆర్థికసర్వేలో ఉటంకించారు. చిన్నపిల్లలు, విద్యార్థులు, యుక్తవయసు వారిలో ఎకునకవగా కనిపిస్తోంది. ఇంటర్నెట్ అతిగా వినియోగించడం, సోషల్ మీడియాలో ఎక్కువసేపు గడపడం, చిన్నపిల్లలు కూడా ఎక్కువ నెట్ వినియోగించడం వంటివి సమస్యలుగా ఉన్నాయి. ముందు సైబర్ బుల్లీయింగ్ నిలిపివేయాలని కూడా సర్వేలో సూచించారు. 2021 అధ్యనంలో మొబైల్‌ఫోన్లు, ఇతర ఉపకరణాల వినియోగంవల్ల చిన్నారుల్లో మానసిక ఒత్తిడిప ఎరుగుతున్నట్లు గుర్తించారు. 23.8శాతం మంది చిన్నారులు స్మార్ట్‌ఫోన్లు వాడుతున్నారు. 37.2శాతం మంది చిన్నారులు ఈ ఫోన్ల వినియోగంవల్ల చదువుపై శ్రద్ధ చూపించలేకపోతున్నట్లు కూడా అధ్యయనంలో స్పష్టం అయింది.



# ఉత్పత్తి రంగానికి ప్రైవేటు పెట్టుబడులు మరింత అవసరం

## ఆర్థికసర్వే విశ్లేషణ

**న్యూఢిల్లీ, జులై 22:** ప్రైవేటురంగ పెట్టుబడులన ప్రోత్సహించడంద్వారా దేశంలోప్రతిభను ప్రోత్సహించి ఉత్పత్తిరంగాన్ని మరింత పెంచాలని పెట్టుబడులు పెంచుకోవడంతోపాటు మరింతగా నిపుణులైన ప్రతిభకలిగిన ఉద్యోగులు అవసరం అవుతారన్నారు. వ్యవసాయ రంగం, ఎంఎస్‌ఎంఇలు, విద్య, ఉపాధి, స్కిల్ డెవలప్‌మెంట్ రంగాలు ఎక్కువ కీలకం అవుతాయన్నారు. ద్రవ్యోల్బణ కట్టడికిసైతం మరింత చర్యలు చేపట్టాలన్న సర్వేపై నిపుణులు కూడా ఏకీభవిస్తున్నారు. ఆహార ద్రవ్యోల్బణం అరికట్టాల్సిన అవసరం ఎంతో ఉంది. మధ్యంతరకాలంలో అభివృద్ధికి, ద్రవ్యోల్బణం లింక్ అవుతుందని వీటిని సమన్వయంచేసుకుంటూనే వృద్ధిదిశగా భారత్‌ముందుకు పోతున్నట్లు సర్వేలో ప్రస్తావించారు. ప్రభుత్వరంగ పెట్టుబడులు, వ్యయంతోపాటు ప్రైవేటురంగ పెట్టుబడులు మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే నిపుణులైన ఉద్యోగులతో మరింతగా లక్ష్యసాధనకు దూసుకుపోవచ్చని, భౌతికంగాను, డిజిటల్ కనెక్టివిటీ పరంగా కూడా ప్రభుత్వ సామర్థ్యం మరింతపెరుగుతుందని ఆర్థికసర్వేలో ప్రస్తావించారు. భారత్‌లో పెట్టుబడులు కరోనాకు ముందున్న కాలం కంటే ఎక్కువగానే వస్తున్నట్లు ప్రస్తా వించింది. ఇందుకు సంబంధించి పెట్టుబడిదారులకు, విదేశీ పారిశ్రామికవేత్తలకు, సంస్థలకు ఇస్తున్న రాయితీలే కారణమని వెల్లడి అయింది.

# 'నీట్'పై విచారణ..ఐఐటి ఢిల్లీ డైరెక్టర్‌కు కీలక ఆదేశం: సుప్రీంకోర్టు




**న్యూఢిల్లీ, జులై 22:** నీట్‌యుజి 2024 పరీక్ష పత్రం లీకేజీ, అవకతవకలపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా నీట్‌యుజి పరీక్షలో ఇచ్చిన ఓ ప్రశ్న విషయంలో తీవ్ర చర్చ జరిగింది. ఒకే ప్రశ్నకు రెండు సరైన సమాధానాలు ఇచ్చారని, మార్కులు మాత్రం ఒక్కదానికే వేశారంటూ పిటిషనర్లు వాదించారు. దానికి మార్కులు ఇచ్చిన, ఇవ్వకపోయినా మెరిట్ లిస్టు మారే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ల విజప్తిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం సదరు ప్రశ్నకు సరైన సమాధానం కోసం సంబంధిత సబ్జెక్టుకు చెందిన ముగ్గురు నిపుణులను ఏర్పాటు చేసి జూన్ 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు దానిపై సమాధానం సమర్పించాలని ఐఐటి, ఢిల్లీ డైరెక్టర్‌ను ఆదేశించింది. తదుపరి విచారణ మంగళవారానికి వాయిదా వేసింది. అంతకు ముందు ఇదే అంశంపై వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం మే 4కు ముందే పేపర్ లీక్ అయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేసింది. బీహార్ పోలీసుల దర్యాప్తు నివేదికను ప్రస్తావిస్తూ స్ట్రాంగ్ రూం నుంచే ప్రశ్నపత్రం బయటకు వచ్చిందా? అని ప్రశ్నించింది.

# బీహార్‌కు ప్రత్యేక హోదా లేదన్న కేంద్రం



**న్యూఢిల్లీ, జులై 22:** బీహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని తాజాగా కేంద్రం వెల్లడించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమిలో భాగమైన జనతాదళ్, యునైటెడ్ బీహార్‌కు ప్రత్యేక హోదా లేదా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం నుంచి స్పందన వచ్చింది. ఆర్థికవృద్ధి, పారిశ్రామికీకరణను ప్రోత్సహించేందుకు బీహార్‌తో పాటు వెనుకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పించే ప్రణాళిక ఏదైనా ఉందా? అని జెడియు ఎంపి రామ్‌ప్రిత్ మండల్ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు. ఇందుకు ఆ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాతపూర్వక సమాధానం ఇచ్చారు. బీహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని పార్లమెంట్ వేదికగా వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్డీయే కూటమిలో జెడియూ కీలకంగా మారింది. 12 మంది సభ్యుల బలంతో కూటమిలో మూడో అతిపెద్ద పార్టీగా ఉంది. దాంతో ఇటీవల ప్రత్యేక హోదా ప్రతిపాదనను తెర పైకి తెచ్చింది. అదే తమ పార్టీ ప్రథమ ప్రాధాన్యం అని జెడియు ఎంపి సంజయ్‌కుమార్ ఇటీవల వెల్లడించారు. దానిని ఇవ్వడంలో కేంద్రానికి ఏదైనా సమస్య ఉంటే తాము ప్రత్యేక ప్యాకేజిని కోరతామని తెలిపారు. ఇక కేంద్రం నుంచి వచ్చిన స్పందనపై విపక్ష పార్టీ ఆర్జేడి విమర్శలు గుప్పించింది. కేంద్రంలో అధికారంలో భాగస్వామి అయిన జెడియు ఆ ఫలితాలను అనుభవించాలి. ప్రత్యేక హోదాపై వారి నాటకాలను కొనసాగించాలి అని ఎద్దేవా చేసింది.



# పార్లమెంట్‌లో 'నీట్ 'రగడ..

## విద్యాశాఖ మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు

**న్యూఢిల్లీ, జులై 22 :** నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. కేంద్రంలో ఎన్డీయే సార్కారు మూడోసారి కొలువుదీరిన తర్వాత బడ్జెట్ సమర్పించేందుకు సోమవారం నుంచిబడ్జెట్‌సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా దుమారం సృష్టిస్తోన్న నీట్ పేపర్ లీక్ అంశం చర్చకు వచ్చింది. కేంద్రవిద్యాశాఖమంత్రి ధరేంద్ర ప్రధాన్ నీట్ అంశంపై మాట్లాడుతుంటే విపక్షాలు నిరసన వ్యక్తంచేశాయి. ప్రతిపక్ష ఎంపీల నినాదాలతో సభలో గందగోళ వాతావరణం నెలకొంది. మరోవైపు ఈ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు చేశారు. భారత పరీక్ష వ్యవస్థ ఒక మోసమంటూ తీవ్రవ్యాఖ్యలు చేశారు. ఈ పేపర్ లీక్‌లపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తను తప్పకుండా అందరినీ నిందిస్తున్నారన్నారు. ధరేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ, 'గత ఏడేళ్ల కాలంలో పేపర్‌లీక్ జరిగిన దాఖలాలు లేవు. ఎన్టీఏ ఇప్పటివరకు 240 పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. ప్రస్తుతం నీట్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది' అని వెల్లడించారు. ఈ ప్రభుత్వం పేపర్ లీక్ విషయంలో రికార్డు సృష్టిస్తుందని ఎస్పీ అధినేత అకిలేష్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నంత కాలం విద్యార్థు లకు న్యాయం దక్కదన్నారు. ఇదిలా ఉంటే. కావడి(కన్వర్)యాత్ర మార్గంలో హోటళ్ల యజమానుల పేర్లు రాయాలంటూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనను విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. దీనిపై చర్చ జరపాలంటూ రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు ఇచ్చిన నోటీసులను ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ తిరస్కరించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లోని అసన్‌సోల్ నుంచి శతృఘ్న సిన్హా ఎంపీగా విజయం సాధించారు. ఆయన జూన్‌లో జరిగిన పార్లమెంట్ సమావేశాల సమయంలో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. ఇప్పుడు సభ ప్రారంభం కాగానే ఆయన ప్రమాణం చేశారు.

# ఆహారం కావాలంటే సైనికుల లైంగిక వాంఛలు తీర్చాల్సిందే

## ఇదీ సూడాన్‌లో కొందరు మహిళల దుస్థితి!



**ఖర్టౌమ్, జులై 22:** అక్కడ పట్టెడన్నం తినాలన్నా మహిళలు భయానక అనుభవం చవిచూడాల్సిన పరిస్థితి. సైనికుల లైంగిక వాంఛలు తీరిస్తేనే వారికి ఆహారం లభిస్తుంది. ఆఫ్రికా దేశమైన సూడాన్‌లోని ఒమ్డుర్మన్ పట్టణంలోని కొందరు మహిళల దుస్థితిఇది. ది గార్డియన్ పత్రిక దీనిపై కథనం ప్రచురించింది. ఈ పట్టణంలో జరుగుతున్న అంతర్యుద్ధం వల్ల చాలామంది పారి పోగా దాదాపు 24 మంది మహిళలు వారి కుటుంబాలతో సహా చిక్కుకుపోయారు. ఇక్కడ ఆహారం కేవలం సైన్యం వద్ద మాత్రమే లభిస్తోంది. ఇక్కడ ఫ్యాక్టరీల్లోనే వారు అత్యధిక ఆహార నిల్వలు ఏర్పాటు చేశారు. ఇంట్లోని వృద్ధ తల్లిదండ్రులు, పిల్లలకు ఆహారం తీసుకొనేందుకు వచ్చిన మహిళలతో సైనికులు లైంగిక వాంఛలు తీర్చుకొంటున్నారు. ఈ విషయాన్ని బాధిత మహిళలే స్వయంగా మీడియాకు వెల్లడించారు. గతేడాది ఏప్రిల్ నెలలో అంతర్యుద్ధం మొదలైన తొలినాళ్ల నుంచే ఈ పరిస్థితి నెలకొంది. అప్పట్లో సైన్యం, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ మధ్య ఘర్షణ ఈ సివిల్ వార్‌కు దారితీసింది. రెండు వర్గాలు తమను లైంగికంగా వేధిస్తున్నట్లు మహిళలు గగ్గోలు పెడుతున్నారు. అంతే కాదు ఖాళీ ఇళ్లలో మిగిలిపోయిన వస్తువులను తీసుకోవాలన్నా మహిళలు సైనికుల కోర్కెలు తీర్చాల్సిందే. 'ఇటువంటి పరిస్థితి పగవాళ్లకు కూడా వద్దు. కేవలం నా బిడ్డల ఆకలి తీర్చడానికే నేను వారు చెప్పినట్లు చేయాల్సి వచ్చింది' అని ఓ మహిళ ది గార్డియన్ పత్రిక వద్ద వాపోయింది. కొందరు సైనికులు పాడుబడిన ఇళ్ల వద్దకు మహిళలను తీసుకొచ్చి వరుసగా నుంచోపెట్టి నచ్చిన వారిని ఎంచుకొంటున్న దృశ్యాలను చాలా చూశామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 21 యేళ్ల ఓ మహిళ సైనికులు చెప్పినట్లు చేయ డానికి అంగీకరించకపోవడంతో ఆమె కాళ్లకు నిప్పు పెట్టారని స్థానికులు వివరించారు.



# స్పెయిన్ ప్రధానికి సమన్లు

**మ్యాడ్రిడ్, జులై 22:** ఒక అవినీతికేసులో ఏకంగా దేశ ప్రధానికే సమన్లు జారీ అయ్యాయి. స్పెయిన్‌ప్రధానమంత్రి పెడ్రో శాంచెజ్ సతీమణిపై ఆరోపణలు రావడంతో ఆయన సాక్ష్యం చెప్పాల్సిన పరిస్థితి ఎదురయింది. ఈ వ్యవహారంపై అంతర్జాతీయ మీడియాలో విస్తృత కథనాలు వెలువడ్డాయి. ప్రధాని షాంచెజ్ సతీమణి బెగొనా గోమెజ్‌పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. తాను నడుపుతున్న యూనివర్సిటీ మాస్టర్ డిగ్రీ కోర్సుకు స్పాన్సర్లకోసం ప్రధాని సతీమణి హోదాను ఉపయోగించుకున్నారంటూ గోమెజ్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారం కోర్టులో విచారణసాగుతోంది. ఈ క్రమంలో సాక్షిగా ప్రధానిని ప్రశ్నించేందుకు విచారణాధికారులు సమన్లు ఇచ్చారు. అధికారిక నివాసంలో జులై30న ఆయన్ను న్యాయమూర్తి ప్రశ్నించనున్నారు. ఆయన సాక్ష్యం ఈకేసుకు కీలకం కానుందని పేర్కొన్నారు. ఇటీవలే గోమెజ్ విచారణకు హాజరయినా జడ్జి ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. అలాగే తనపై వచ్చిన ఆరోపణలకు ఆమె ఇంతవరకూ బహిరంగంగా ఎలాంటిప్రకటనచేయలేదు. కానీ పెడ్రోమాత్రం విపక్షాల విమర్శల్ని తోసిపుచ్చుతున్నారు. ఇదిలా ఉంటే ఈ ఆరోపణల కారణంగా ఏప్రిల్‌లోనే ఆయన తన పదవికి రాజీనామాచేయాలని భావించి తన విధులనుంచి ఐదురోజుల పాటు బ్రేక్ తీసుకున్నారు. అయితే తర్వాత ఆ నిర్ణయం ఉపసంహరించుకున్నారు.

# ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనడంపై నిషేధం ఎత్తివేత



**న్యూఢిల్లీ,జులై 22:** రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్ కార్యకలాపాల్లో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనడంపై ఉన్న నిషేధాన్ని కేంద్రం ఎత్తివేసింది. ఈనిర్ణయాన్ని ఆర్‌ఎస్‌ఎస్ శ్లాఘించింది. దీనివల్ల దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత పటిష్టం అవుతుందని స్పష్టంచేసింది. అంతకు ముందున్న ప్రభుత్వాలు తమ సొంత రాజకీయ ప్రయోజనాలకోసం ఆర్‌ఎస్‌ఎస్‌లో ప్రభుత్వ ఉద్యోగులు చేరడంపై నిషేధం ప్రకటించాయని ఆరోపించింది. ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరడంకానీ, సంస్థ కార్యకలాపాల్లో పాల్గొనడంపైకానీ గతంలో అనేక కారణాలతో నిషేధం, ఆంక్షలు విదించారు. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడిన వెంటనే అనేక మంది ప్రతిపక్ష నాయకుడు ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకించారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి సునీల్ అంబేకార్ మాట్లాడుతూ ప్రస్తుత కేంద్రప్రభుత్వ నిర్ణయం సరైనదేనని ప్రజాస్వామ్య వ్యవస్థను భారత్‌లో మరింత బలోపేతం చేస్తుందని ప్రకటిం చారు. గడచిన 99 ఏళ్లుగా ఆర్‌ఎస్‌ఎస్ జాతినిర్మాణంలోను, దేశానికి సేవలందించడంలో విశేషంగా పాల్గొన్నదని అన్నారు. దేశభద్రత, సమైక్యత, సమగ్రతలకోసం ఆర్‌ఎస్‌ఎస్ సమాజంలో భాగస్వామి అవుతున్నదని, ప్రకృతి వైపరీత్యాలు, దేశంలో ఉన్న విభిన్న నాయకత్వాలతో కలిసి పనిచేసిందని ఆనాడు కూడా సంఘ్ పాత్రను ప్రశంసించిన సందర్భాలను ఆయన ప్రస్తావించారు. తన రాజకీయ ప్రయోజనాలకోసం ఆనాటి ప్రభుత్వం నిరాధారంగా ఆర్‌ఎస్‌ఎస్‌పై ఆంక్షలుప్రకటించిందని, ప్రభుత్వ ఉద్యోగులు ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో పాల్గొనకూడదని నిషేధం ప్రకటించిందని సునీల్ అంబేకార్ అన్నారు. అయితే నిర్మాణాత్మక సంస్థగా ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పటికీ కొనసాగుతుందని ఆయన చెప్పారు.

## ఐదు వారాలు పప్పు, బెల్లాలతో సాక పెట్టండి

### ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి.. పంటలు బాగా పండుతాయి

### 'రంగం'లో భవిష్యవాణి చెప్పిన మాతంగి స్వర్ణలత

**హైదరాబాద్ (బేగంపేట) జులై 22, ప్రభాతవార్త:** సికిందరాబాద్ ఉజ్జయినీ మహా కాళీ అమ్మవారి దర్శనానికి రెండు రోజులుగా భక్తులు పోటెత్తారు. ఆదివారం భక్తులు అమ్మవారికి ఆషాఢ బోనాలు సమర్పించారు. సోమవారం ఉదయం నుంచి భక్తులు ఆలయానికి ప్రవాహంలా వచ్చారు. రెండో రోజులో భాగంగా అమ్మవారి రంగం (భవిష్యవాణి) కార్యక్రమం కోసం భక్తులు ఆసక్తిగా ఎదురు చూనస్తుండగా మాతంగేశ్వరి ఆలయం ముందు పచ్చి కుండపై నిల్చొని మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.



ఈ యేడాది పూజలు సంతోషంగా, ఆనందంగా అందుకున్నాను. ఎవరికీ ఎలాంటి ఆటంకం లేకుండా చూసుకున్నాను. ఏ బోనం అయినా, ఎవరు ఎత్తుకొచ్చినా ఫర్వాలేదు. సంతోషంగా అందుకునేది నేనే. వాళ్ల వీళ్లే తేవాలని సందేహం పెట్టుకోకండి. ఎవరు తెచ్చినా సంతోషంగా అందుకునే బాధ్యత నాది. కోరినంత వర్షాలు వుంటాయి, మంచిగా చూసుకుంటాను. ఎటువంటి లోటులేదు. మీకు, మీరు ఆనందంగా, సంతోషంగా ఉండండి. అనుమానాలు పెట్టుకోకండి.

నన్ను నమ్ముకున్న వారిని కాపాడుకుంటా. నా దర్శనం చేసుకోవాలంటే ఆ మాత్రం కష్టపడాలి. లేదంటే సోమరిపోతులు అవుతారు. పిల్లలు, పెద్దలు, జంతువులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటాను. నా రూపం పెట్టాలి అనుకుంటున్నారు కదా. పెట్టండి. ఎవరు ఏం చేసినా, ఎవరెంత అడ్డుపడినా నా రూపం నేను శాశ్వతంగా పెట్టించుకుంటాను. తప్పనిసరిగా నా రూపాన్ని నేను నిలబెట్టుకుంటా. నా గ్రామ ప్రజలు అందరికీ నేను సంతోషంగా ఉండటానికి సాక పెడుతున్నారు. ఈసారి కూడా 5 వారాలు పప్పు బెల్లాలతో సాక పెట్టండి. పాడి పంటలు అంతా ఇది వరకులాగా పండించడంలేదు. మందులు ఎక్కువగా వాడుతున్నారు. అందుకే అనారోగ్యం. వాటిని తగ్గించుకుంటే మీకు వ్యాధులు తగ్గుతాయి. రక్త పాశం ఇవ్వడంలేదు.

మీకు నచ్చింది ఇస్తున్నారు. కానీ దానితోనే సంతోషపడుతున్నాను. సంతోషంగా, ఘనంగా పూజలు అందుకున్నాను. పిల్లలకు, గర్భిణులకు ఏంఇబ్బంది రానివ్వను. అందరినీ సంతోషంగా, ఆనందంగా ఉండేలా చూసుకుంటానంటూ స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.

## విభజన చట్టం మేరకు తెలంగాణకు వచ్చే నిధులు ఇప్పించండి

### నిధులు విడుదల చేయించే బాధ్యత కిషన్‌రెడ్డిదే

### ఫెడరల్ సిస్టమ్‌లో రాష్ట్రానికి రావాల్సిన ప్రతీ రూపాయిని అడుగుతున్నాం

### అభివృద్ధి కోసమే కేంద్రంతో సఖ్యత కొనసాగిస్తున్నాం

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త :** విభజన చట్టం ప్రకారం తెలంగాణకు రావాల్సిన నిధులను కేంద్రం వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలో నిధులు కేటాయించే విధంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషి చేయాలని స్పష్టం చేశారు. సోమవారం తెలంగాణ సచివాలయం మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ గతంలో మాదిరిగా రాష్ట్రం సహకరించడం లేదనే మాట చెప్పకుండా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో సఖ్యత కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఫెడరల్ సిస్టమ్‌లో రాష్ట్రానికి రావాల్సిన ప్రతీ రూపాయిని అడుగుతున్నామనీ, ప్రత్యేకంగా హైదరాబాద్‌కు సంబంధించి డీఎంఎఫ్‌టికి సంబంధించిన నిధులు కేటాయించడం లేదని వాటిని వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. మెట్రో వాటర్ వర్క్స్, మౌలిక సదుపాయాలు, చెరువుల అభివృద్ధి, 141 వాటర్ లాగింగ్ పాయింట్స్, మెట్రో, ఔటర్ రింగ్ రోడ్డు వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిధులు విడుదల చేసి రాష్ట్రానికి న్యాయం చేయాలన్నారు. పది ఏళ్లుగా తెలంగాణకు అన్యాయం జరిగిందనీ, తెలంగాణలోని అన్ని జిల్లాలకు న్యాయం జరిగేలా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్లు పెంచాలనీ, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డులు మంజూరు, ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని చేపట్టాలని చూస్తున్నదనీ, వీటన్నింటికీ అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు అనే సిద్ధాంతంతో తాము ముందుకు వెళుతున్నామనీ, 17 మంది లోక్‌సభ 8 మంది రాజ్యసభ సభ్యులు సమన్వయం చేసుకుని కలిసి పనిచేస్తామన్నారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడటానికి అన్ని చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామనీ, తెలంగాణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రావాల్సిన నిధులు కేంద్రం విడుదల చేయాలన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య సమస్యలు పరిష్కారం చేసుకోవడానికి అధికారులతో కమిటీ తరువాత మంత్రులు ఆ తరువాత ముఖ్యమంత్రులతో పరిష్కారం చేసుకుంటామన్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి రెండు రాష్ట్రాలకు ప్రయోజనాలు కలిగే విధంగా నిర్ణయాలు ఉంటాయని ఈ సందర్భంగా మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

## ఎప్ సెట్‌లో సీటు పొందిన వారు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు నేడు తుది గడువు

### ఇంజినీరింగ్‌లో 75,200 మందికి సీట్ల కేటాయింపు

### 89 కాలేజీల్లో 100 శాతం సీట్ల భర్తీ

### మొత్తం కన్వీనర్ సీట్లలో 95.6 శాతం సీట్ల అలాట్‌మెంట్

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** తెలంగాణ ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపును ఈ నెల 19న చేపట్టారు. అందులో సీటు పొందిన వారు ఆయా కాలేజీల్లో చేరడం కోసం సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి నేడు(మంగళవారం జులై 23) తుది గడువు. ఇప్పటికే సీటు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో సుమారు 80 శాతం సెల్ఫ్ రిపోర్టింగ్ చేసినట్టు తెలుస్తోంది. మిగిలిన వారు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి ఈ రోజు తుది గడువుగా ఎప్ సెట్ అడ్మిషన్ల అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలో మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 95.6 శాతం సీట్లను మొదటి విడతలోనే కేటాయించారు. రాష్ట్రంలోని 7 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు, 82 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో 78,694 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 75,200 సీట్లను మొదటి విడతలో కేటాయించారు. మరో 3494 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 95.6 శాతం సీట్లను మొదటి విడతలోనే కేటాయించారు. రాష్ట్రంలో 96,238 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. వారిలో 95,735 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 75,200 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 18 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా వాటిలో 5854 సీట్లున్నాయి. కోస్గిలో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో 195 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1368 సీట్లు ఉన్నాయి.. రాష్ట్రంలో 154 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 71,277 సీట్లు ఉన్నాయి. మొత్తంగా రాష్ట్రంలో ఉన్న 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 78,694 కన్వీనర్ కోటా సీట్లకు గానూ.. 75,200 సీట్లను కేటాయించారు. సీటు పొందిన విద్యార్థులు ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తయ్యే లోపు ఆగస్టు 1, 2 తేదిల్లోపు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని ఇప్పటికే అధికారులు స్పష్టం చేశారు.

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కొత్త పాలక మండలి ఏర్పాటు చేయాలి

### సిఎం రేవంత్‌కు బ్రాహ్మణ, శ్రీవైష్ణవ సేవాసమితి విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త :** తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నూతన పాలక మండలిని వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర బ్రాహ్మణ శ్రీవైష్ణవ సమితి విజ్ఞప్తి చేసింది.

దీంతో పాటు రూ.100 కోట్లు విడుదల చేసి నిరుపేద బ్రాహ్మణులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య, అఖిల భారత బ్రాహ్మణ, అర్చక సేవా సమాఖ్య అధ్యక్షుడు రాహుల్ దేశ్‌పాండే తెలంగాణ సచివాలయంలో సీఎం ఓఎస్డీకి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు స్వయం ఉపాధి పథకం కింద ఎంపికైన అర్హులు నిధులు రాక ఆందోళనలో ఉన్నారనీ, నిధులు విడుదల చేస్తే వ్యాపారంలో స్థిరపడి జీవితాలను కొనసాగిస్తారన్నారు. దేవాలయాలలో ఖాళీగా ఉన్న అర్చక, వేద పండితులు పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. అర్చకులపై మేనేజర్లు, సూపరింటెండెంట్ల వేధింపులు ఆపాలని కోరారు.

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఉద్యోగుల కాలపరిమితిని వెంటనే పొడిగించాలనీ, అలాగే, వారికి రావాల్సిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.



కేబినెట్ సబ్ కమిటీ మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్‌లకు వినతిపత్రం ఇస్తున్న పిఆర్‌టియు నాయకులు

## జిఓ 317 సమస్యలను పరిష్కరించాలి

### కేబినెట్ సబ్ కమిటీ మంత్రులకు పిఆర్‌టియు టిఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా జీవో 317 మూలంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలని పీఆర్‌టీయూ టీఎస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావుతోపాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ సోమవారం కేబినెట్ సబ్ కమిటీ మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్‌లను కలిసి ఉద్యోగ, ఉపాధ్యాయులను శాశ్వత ప్రాతిపదికన కేటాయింపు చేస్తూ జారీ చేసిన జీవో 317 మూలంగాణ ఏర్పడిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. వేర్వేరు జిల్లాల్లో పనిచేస్తున్న భార్యాభర్తలను ఒకే జిల్లాకు కేటాయించాలని, స్థానికత ఆధారంగా ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాకు బదలీ చేయాలని కోరారు. అలాగే సీనియారిటీకి రక్షణ కల్పిస్తూ పరస్పర బదలీలను అమలు చేయాలన్నారు. వివిధ జిల్లాల్లో ఏర్పడిన అసమానతలను తొలగిస్తూ కేడర్ స్ట్రెంగ్త్‌ను సరిచేయాలని, మెడికల్ మరియు వితంతు ప్రాధాన్యతలను గుర్తించాలని సబ్ కమిటీ సభ్యులను పీఆర్‌టీయూ టీఎస్ నేతలు కోరారు. ఈ కేటాయింపులను జరుపుటకు గానూ అవసరమైతే సూపర్ న్యూమరీ పోస్టులను మంజూరు చేయాలని మంత్రులకి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు త్వరలోనే అంశాలను ఖచ్చితంగా ప్రతిపాదనల రూపంలో ప్రభుత్వానికి సమర్పించి తగు ఉత్తర్వులు విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు తెలిపారు.

## త్వరలో రెండోవిడత రుణ మాఫీ

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** రెండో విడత పంట రుణాల మాఫీ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో మొదటి విడతగా లక్ష రూపాయల లోపు రుణాలకు సంబంధించి 11.50 లక్షల కుటుంబాలకు 6,098.94 కోట్ల రూపాయలు విడుదల చేశామన్నారు. అయితే ఈ మొత్తంలో కొన్ని సాంకేతిక కారణాలతో 17,877 మంది రైతులకు చెందిన 8.94 కోట్ల రూపాయలు ఇంకా జమ కాలేదని చెప్పారు. ఈ సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని తెలిపారు. అలాగే వ్యవసాయ సహకార సంఘాల రుణ ఖాతాల తనఖీ పూర్తయిన వెంటనే వాటిని కూడా మాఫీ చేస్తామని వెల్లడించారు. కాగా సోమవారం మరో 3 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలవర్గాలను నియమించడం జరిగిందని, దీంతో ఇప్పటి వరకూ రాష్ట్రంలోని 22 కమిటీలకు నియామకం జరిగిందని పేర్కొన్నారు.

## పంటలకు జీవం పోస్తున్న వర్షాలు

### ముమ్మరంగా సాగుతున్న వ్యవసాయ పనులు

### ఇప్పటి వరకూ 60.43 లక్షల ఎకరాల్లో సాగు

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** తెలంగాణలో గత కొన్ని రోజులుగా కురుస్తు వర్షాలు పంటలకు జీవం పోస్తున్నాయి. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. దండిగా పడుతునన వర్షాలతో చెరువులు, కుంటల్లోని నీరు సమృద్ధిగా చేరుతోంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజను ప్రారంభంలో అంతంత మాత్రంగానే వర్షాలు పడడంతో మందకొడిగా సాగిన పంటల సాగు, ఈ వర్షాలతో ఒక్కసారిగా వేగం పెరిగింది. ఈ నేపథ్యంలో గత రెండు రోజుల క్రితం వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 60.43 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి.

రాష్ట్రం మొత్తం మీద వానాకాలం సీజనుకు సంబంధించి 1,29,32,310 ఎకరాల సాధారణ విస్తీర్ణానికి గాను ఇంత వరకూ 46.73 శాతం మేర వివిధ పంటలు వేయడం జరిగింది. వరి, జొన్న, మొక్కజొనన, శెనగ, కంది, పెసర, మినుము తదితర ఆహార పంటల సాగు 19.84 శాతం మేర 13,39,611 ఎకరాల్లో నమోదైంది. అలాగే వేరుశెనగ, సోయాబీన్, సన్‌ఫ్లవర్ తదితర ఆయిల్ పంటలు 73.82 శాతం చొప్పున 3,54,187 ఎకరాల్లో సాగయ్యాయి. ఇక రాష్ట్రంలో వరి సాధారణ సాగు విస్తీర్ణం 57,18,577 ఎకరాలు కాగా, కేవలం 12.21 శాతం మేర 6,98,005 ఎకరాల్లోనే నాట్లు పడ్డాయి.

## లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్

**కీసర (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జులై 22, ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎస్.రాజమల్లయ్య ఓ వ్యక్తి నుంచి 30వేల రూపాయలు లంచం తీసుకుంటూ రెడ్యాండెడ్‌గా ఎసిబికి పట్టుబడ్డారు. సోమవారం మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య బాధితుడు సుదర్శన్ అనే వ్యక్తి నుంచి లంచం తీసుకుంటు ఉండగ ఎసిబి అధికారులు వలపన్ని పట్టుబడ్డారు. అయితే దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ఆహ్మద్‌గూడలో భూమి ఉందని భూవివాదంలో ఉందని కోర్టులో కూడ నడుస్తుందని రిటైర్డ్ ఎఎస్‌సి సత్యనారాయణకు, సుదర్శన్‌ల మధ్య భూవివాదం కొనసాగుతుందని, దీనిలో తన భూమిలో సత్యనారాయణ అనే అతను అక్రమంగ కాంపౌండ్ వాల్, షెడ్ నిర్మించారని మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయటంతో ఆయనకు నోటీసులు ఇవ్వటం తప్ప కమిషనర్ పట్టించుకోలేదని సుదర్శన్ తెలిపారు. దీంతో వాటిని కూల్చివేయటానికి డబ్బులు 60వేల రూపాయలు డిమాండ్ చేసినట్లు అయితే 50వేల రూపాయలు ఇస్తానని చెప్పటం జరిగిందని, గతంలో 20వేల రూపాయలు కమిషనర్‌కు ఇవ్వటం జరిగిందన్నారు. సోమవారం దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్యకు మిగిలిన 30వేల రూపాయలు లంచం ఇస్తుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. లంచం తీసుకుంటూ పట్టుబడటంతో ఆయనను అదుపులోకి తీసుకున్న ఎసిబి అధికారులు మున్సిపల్ ఆఫీస్‌లోనూ సోదాలు నిర్వహించారు.




లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడిన దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నిందితుల ఫామ్‌హౌస్ కూల్చివేత



ఫామ్‌హౌస్‌ను కూల్చివేస్తున్న అధికారులు

**శంషాబాద్, జులై 22, ప్రభాతవార్త:** నార్సింగి ప్రాంతానికి చెందిన ఎమ్మార్పీస్ నాయకుడు నరేందర్‌తోపాటు ప్రవీణ్ అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి శంషాబాద్‌లో ఫామ్ హౌస్‌లో బంధించిన సంఘటనకు సంబంధించి అటు పోలీసులు ఇటు మున్సిపల్ అధికారులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. నిందితులు ఇద్దరు వ్యక్తులను కిడ్నాప్ చేసి బంధించి చిత్ర హింసలకు గురు చేయ డానికి వినియోగించిన ఫామ్‌హౌస్‌ను సోమవారం జెసిబితో కూల్చివేశారు. అక్రమంగా ఫామ్‌హౌస్ నిర్మించి దానిని చట్టవ్యతిరేక కార్యకలాపాలకు విని యోగిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపారు. నిందితులు గత వారం ఇద్దరు వ్యక్తులను నార్సింగిలో కిడ్నాప్ చేసి శంషాబాద్‌కు తీసుకు వచ్చి ఫామ్‌హౌస్‌లో బంధించి చిత్రహింసలకు గురి చేశారు. వీరి గుట్టురట్టు చేసిన పోలీసులు నిందితులు వినియోగించిన ఫామ్‌హౌస్‌కు అనుమతులు లేవని గుర్తించారు. ఈ అక్రమ నిర్మాణంపై మునిసిపల్ అధికారులకు సంచారం అందించారు. మునిసిపల్ అధికారులు ఫామ్‌హౌస్ యజమానికి నోటీసు జారీ చేశారు. ఫామ్‌హౌస్‌లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని పోలీసుల నుంచి ఫిర్యాదు అందడంతో రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేశారు. అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడుతున్న వారిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం ఎంతో అభినందనీయమని ప్రజలు పేర్కొంటున్నారు.

## పాత జిల్లాల వారీగా సమస్యల పరిష్కారం

### అధికారులు యుద్ధప్రాతిపదికన శాఖలపరంగా సమాచారం ఇవ్వాలి

### జిఓ 317పై కేబినెట్ సబ్ కమిటీ భేటీలో నిర్ణయం

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త :** పాత జిల్లాల వారీగా ఉద్యోగుల సర్వీస్, ప్రమోషన్ అంశాలను పరిగణనలోకి తీసుకుని జీవో 317 సమస్యలను పరిష్కరించాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు వారి శాఖల పరంగా పూర్తి సమాచారం ఇవ్వనందున యుద్ధ ప్రాతిపదికన పూర్తి సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా కమిటీ చైర్మన్ దామోదర రాజనర్సింహ్మ అధికారులను ఆదేశించారు. సోమవారం తెలంగాణ సచివాలయంలో 317 జీవోపై మంత్రి దామోదర రాజనర్సింహ్మ అధ్యక్షతన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ కమిటీ సమావేశంలో9 ప్రభుత్వ శాఖలపై చర్చించారు. కాగా ఈ క్యాబినెట్ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారుల నవీన్ మిట్టల్, మహేశ్ కుమార్‌దత్ ఎక్కా, హోం శాఖ ముఖ్య కార్యదర్శి రవిగుప్తా, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ శ్రీనివాసరావు, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శరత్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థల్లో పదోన్నతులు కల్పించండి

### ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి రోనాల్డ్‌రోస్‌కు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ జెఎసి వినతి

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** గత ఏడు సంవత్సరాలుగా విద్యుత్ సంస్థల్లో ఎలాంటి పదోన్నతులు చేపట్టలేదని తక్షణమే పదోన్నతులు చేపట్టిన ఆ తర్వాతే బదలీల ప్రక్రియ చేపట్టాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ జేఏసీ ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి రోనాల్డ్‌రోస్‌ను కోరింది. ఈ మేరకు సోమవారం జేఏసీ చైర్మన్ ప్రకాశ్, కన్వీనర్ శివాజీ, కోచైర్మన్ అంజయ్య ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం విద్యుత్‌సౌధలో సిఎండీని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా వారు మాటాడుతూ ఏడున్నర సంవత్సరాలుగా పదోన్నతులు కల్పించకుండా కళ్లముందే ఉద్యోగవిరమణ చేస్తున్న వారి పరిస్థితి దయనీయంగా మారింద న్నారు. 30 యుళ్లుగా సంస్థకు సేవలిందించిన వారికి చివరి క్షణాల్లోనూ అవకాశాలు కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఏమన్నా కోర్టు పెండింగ్‌లో ఉన్నా ముందు పదోన్నతులు కల్పించి, కోర్టు తీర్పువచ్చిన తర్వాత అందుకు అనుగుణంగా అవసరమైతే మార్పులు చేసుకోవచ్చు అనే షరతులను పెట్టి పదోన్న తులు కల్పించాలన్నారు. గతంలో ఎన్నో పదోన్నతుల ను షరతులు పెట్టి ఇచ్చిన చరిత్ర ఈ సంస్థకు ఉందని, సిఎండి చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ స్పందిస్తూ ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగతిన విద్యుత్ ఉద్యోగుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం జిఎస్‌సిడిసిఎల్ సిఎండీ వరుణ్‌రెడ్డికి సైతం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు రామేశ్వర్‌శెట్టి, నాసర్ షరీఫ్, రామ కృష్ణారెడ్డి, పిఎం రాజు, కె.వెంక టేశ్వర్లు, పరమే శ్వర్, రాజేశ్, లక్ష్మయ్య, అనిల్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



సిఎండికి వినతిపత్రం ఇస్తున్న చైర్మన్ ప్రకాశ్, కన్వీనర్ శివాజీ, కోచైర్మన్ అంజయ్య తదితరులు

## రాహుల్ ప్రధాని కావడం ఖాయం

### భ్రమల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి : విహెచ్

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయమని బిజెపి ప్రభుత్వం ఎక్కవరోజులు మనగలగలేదని మాజీ పిసిసి అధ్యక్షుడు మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు జోస్యం చెప్పారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి భ్రమల్లో ఉన్నాడని నాలుగువందల సీట్లు గెలుచుకుంటామని అని ప్రగల్భాలు కొట్టిన బిజెపి మూడు వందలు కూడా ఎంపి స్థానాలు గెలుచుకోలేదని ఎద్దేవా చేశారు. సబ్‌కేసాత్ సబ్ కా వికాస్ అని నినాదాలు చేశారు కానీ కేంద్ర కేబినెట్‌లో ఒక్క మైనార్టీకి కూడా చోటు ఇవ్వలేదని దుయ్యబ్టారు. కులవృత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన చెందారు.




నారాయణగూడ చౌరస్తాలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజుల రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించాలి

### పిడిఎస్‌యు విద్యార్థుల ర్యాలీ

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 22, ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజుల రీయింబర్స్‌మెంట్ రూ. 821.57 కోట్లు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పిడిఎస్‌యుకు చెందిన అనేక మంది విద్యార్థులు సోమవారం నారాయణగూడ చౌరస్తాలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మంద నవీన్ మాట్లాడుతూ ఆరేళ్లుగా ప్రభుత్వం.. విద్యార్థులు ఫీజులు చెల్లించడం లేదని, యేడాది 4 లక్షల మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని వీరికి యేడాదికి మూడు వేల కోట్ల రూపాయలు అవసరముంటుందన్నారు. 2019 నుంచి పెండింగ్ బకాయిలు, ఫీజుల రీయింబర్స్‌మెంట్‌లో కలిపి మొత్తం 821.57 కోట్లు ప్రభుత్వం బకాయిలు ఉందన్నారు. 80 శాతం విద్యార్థులు ఫీజుల రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి విద్యను కొనసాగిస్తున్నారన్నారు. తక్షణమే ఫీజుల బకాయిలను చెల్లించాలని, లేని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు.

# మేడిగడ్డ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

### జూరాల 32గేట్లు ఎత్తివేత

### తుంగభద్రకు లక్షా 4వేల క్యూసెక్కుల వరద, మూడు గేట్లు ఎత్తివేత

### శ్రీశైలం జలాశయంలోకి 174717 క్యూసెక్కుల వరద

### 52.15టిఎంసిలకు చేరిన శ్రీశైలం నీటి మట్టం

**హైదరాబాద్, జూలై 22,ప్రభాతవార్త:** తెలుగునేలపై కృష్ణా,గోదావరి వాటి ఉప నదులు బిరబిరా పరుగులు దీస్తున్నాయి. శ్రీశైలంలోకి లక్షా 75వేల క్యూసెక్కుల వరదనీరు వస్తున్నది. గోదావరి భద్రాచలం వద్ద ఉగ్ర రూపంతో పరవళ్ళు తొక్కుతున్నది.భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 51ఫీట్లకు చేరుకొంది. ఇప్పటికే రెండవ ప్రమాద హెచ్చరిక జారీచేశారు. సోమవారం రాత్రి ఏడు గంటలకు భద్రాచలంలో గోదావరి నీటి మట్టం 49.40ఫీట్లకు చేరింది. రుతు పవన ద్రోణి సోమవారం జైసల్మేర్ ,అజ్మీర్,గుణ తూర్పు మధ్యప్రదేశ్, చత్తీస్‌గడ్ ప్రాంతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం బలహీనపడి దీనికి అనుబంధంగా సముద్ర మట్టానికి 7.6 కిమి ఎత్తు వరకు ఆవర్తనం విస్తరించి ఆగ్నే యంవైపు ఎత్తుకు వెళ్ళిన కొద్ది వంగి ఉండటంతో తెలంగాణలో ముఖ్యంగా పశ్చిమకనుమల్లో కృష్ణా,గోదావరి బేసిన్‌లో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నదుల్లో జళకల సంతరించుకొంది. కృష్ణానది దాని ఉపనదులలో వదర పరవళ్ళు తొక్కుతున్నది. తుంగభద్ర ప్రాజెక్టులోకి ఒక లక్షా ఐదువేల క్యూసెక్కుల వరద రావడంతో ప్రస్తుతం 87.42టిఎంసిల నీరు అందులో నిల్వ ఉంది. తుంగభద్ర డ్యామ్‌లో గరిష్టంగా 105.79 టిఎంసిల సామర్థ్యం ఉంది. తుంగభద్రకు చెందిన మూడు గేట్లు ఎత్తినారు.మరోవైపు జూరాలలో 32 గేట్లు తెరికి దిగువకు నీటి వదలుతున్నారు. జూరాల కుడి ఎడమ కాల్వకు మరోవైపు బీమా నెట్టంపాడు, కోయిల్‌సాగర్ ద్వారా నీటిని సాగుకు వదులుతున్నారు. మహారాష్ట్రలో భారీ వర్షాలు కురియడంతో లక్షా 60వేల నీరు ప్రాజెక్టులోకి వస్తున్నది.జూరాల పూర్తి స్థాయి నీటిసామర్థ్యం 9.657టిఎంసిలుకాగా ప్రస్తుతం అందులో7.798టిఎంసిలు ఉంది. శ్రీశైలం ప్రస్తుతం 52.15టిఎంసిల నీరు ఉంది. లాల్‌బహద్దూర్ శాస్త్రీ ఆలమట్టి డ్యామ్‌లో 137000క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది కిందకు లక్షా 50వేల క్యూసెక్కుల వరద వదలుతున్నారు. నారాయణపూర్ నుంచి ఒకలక్షా 42వలే క్యూసెక్కుల నీరు కిందికి వదలుతున్నారు. నాగార్జునసాగర్‌కు మాత్రం ఇంకా ఈ సీజన్‌లో ఎగువనుంచి నీటి వరద చేరుకోలేదు. గోదావరి ఎగువన మందగమనంతో కాళేశ్వరం నుంచి గోదవరి వరదపోటెత్తి ప్రవహిస్తున్నది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బరాజ్ వద్ద 8,68,450క్యూసెక్కుల వరద ప్రవహిస్తున్నది. మొదటి ప్రమాదహెచ్చరిక జారీచేశారు. అన్నారం బార్జెజ్ వద్ద 17200క్యూసెక్కుల నీరుప్రవహిస్తున్నది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 20వేల క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. ప్రస్తుతం ఎస్సారెస్పీలో 21.37టిఎంసిల నీరుఉంది. కడెం ప్రాజెక్టులో 5.52టిఎంసిలు, సింగూర్‌లో 13.70ఇజామ్‌సాగర్‌లో 3.33 టిఎంసిల నీరు ఉంది. ఎల్లంపల్లి నుంచి గైక్వార్డ్ ప్రాజెక్టు వరకు గోదావరిలో వరద అల్పంగా ఉంది. సమ్మక్క సాగర్ వద్ద 1015170క్యూసెక్కుల వరద కిందికి వదలినారు. సీతమ్మసాగర్ దుమ్ముగూడెం ఔట్ ఫ్లో 1186801 ఉంది ఇక్కడ అంతే ఇన్‌ఫ్లోఉంది. తెలంగాణలోని 38శాతం చెరువులు కుంటలు పూర్తిస్థాయి నీటి మట్టం చేరింది.43శాతం కుంటలుచెరువులలో సగంకంటే తక్కువ నీరు వచ్చింది.19శాతం చెరువులు కుంటలలో నీటి జాడే కానరావడంలేదు.

**1986లో భద్రాచలం వద్ద 75ఫీట్లఎత్తులో ప్రవహించిన గోదావరి:** గోదావరి నది భద్రాచలం వద్ద రెండు పర్యాయాలు రికార్డుస్థాయి ఎత్తులో ప్రవహించి ప్రజల ఆందోళనకు గురిచేసిన చరిత్ర ఉంది. 1986లో 27.02లక్షల క్యూసెక్కుల వరద సుమారు 75.60 ఎత్తుతో ప్రవహించింది. 2022లో కూడా మరోమారు 71.30ఫీట్ల ఎత్తుతో గోదావరి ప్రవహించింది, అప్పుడు 21.78లక్షల క్యూసెక్కుల నీరు అక్కడనుంచి దిగువకు ప్రవహించింది. భద్రాచలం వద్ద గోదావరి 73అడుగుల స్థాయికి చేరితే 109 గ్రామాలతోపాటు భద్రాచలం పట్టణం ముంపుకు గురవుతాయి. 48-53అడుగుల మధ్య నీరు ఉంటే చర్ల,దుమ్ముగూడెం మండంలోని 13గ్రామాలు భద్రాచలంకు ప్రాభవితం అవుతుంది. కూనవరం, వీఆర్‌పురం చింతూరు మధ్య రాకపోకలకు అతరంయా ఏర్పతుంది.

## తెలంగాణలో ఆరోగ్యశ్రీ చికిత్స ధరలు సవరింపు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

### కొత్తగా 1375 ప్యాకేజీల ధరలు పెంపు : మంత్రి దామోదర

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త :** తెలంగాణలో ఆరోగ్యశ్రీ చికిత్సల ధరలను ప్రభుత్వం సవరించింది. ఈమేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆరోగ్యశ్రీ చికిత్సలలో భాగంగా 1375 ప్యాకేజీల ధరలను సవరిస్తూ జీవో 30ని విడుదల చేసింది. మిగలిన 297 ప్యాకేజీ ధరల్లో మార్పు లేదని పేర్కొంది. ఈమేరకు సోమవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా మీడియా ప్రతినిధులకు వివరాలను వెల్లడించారు. కొత్తగా ఆరోగ్యశ్రీలో 163 చికిత్సలను చేరుస్తూ నిర్ణయం తీసుకున్నామనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సగటున 20 శాతం రేట్లు పెంచుతున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యశ్రీ జాబితాలో కొత్త చికిత్సలను చేరుస్తూ తీసుకున్న నిర్ణయం కారణంగా ప్రభుత్వంపై అదనంగా రూ.438 కోట్ల భారం పడుతుందన్నారు. అలాగే, ఆరోగ్యశ్రీకి సంబంధించి మొత్తం ఖర్చు రూ.600 కోట్లకు పెరిగిందన్నారు. ట్రస్ట్ ద్వారా దాదాపు 6 లక్షల మందికి బాసటగా నిలుస్తున్నట్లు చెప్పారు. కొత్త ప్రొసీజర్స్‌తో మరో లక్షన్నర కుటుంబాలను ఆదుకోబోతున్నామనీ, మొత్తంగా 79 లక్షల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామన్నారు. గత కొన్నేళ్లుగా రాష్ట్ర ప్రభ్వుం ఆరోగ్యశ్రీ చికిత్సలకు సంబంధించిన ధరలను సవరించలేదనీ, దీంతో సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యాలు ఎంతో ఇబ్బంది పడ్డాయన్నారు. ఇదిలా ఉండగా, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అదించే లక్ష్యంతో అప్పటి వైఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే.

# స్మిత సభర్వాల్ వ్యాఖ్యలపై దుమారం

### మండిపడుతున్న రాజకీయ పార్టీలు, సంఘాలు

### వెంటనే దివ్యాంగులకి భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్







సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దివ్యాంగులు

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** ఐఏఎస్ అధికారిణి స్మిత సభర్వాల్ దివ్యాంగులపై చేసిన ట్వీట్‌పై దుమారం రేగుతోంది. ఎక్స్‌లో ఐఏఎస్ అధికారి చేసిన పోస్టుపై వివిధ రాజకీయ పక్షాలు మండిపడుతున్నాయి. వెంటనే క్షమాపణ చెప్పాలని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగాల్లో వికలాంగుల కోటాపై స్మితా సబర్వాల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను సీపీఐఎం తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సోమవారం ఒక ప్రటకనలో తెలిపారు. ప్రతిభ అనేది ఎవరి సొత్తు కాదని.. వైకల్యాలు, శక్తి సామర్థ్యాలు, మేధోశక్తిపై ప్రభావం చూపవన్నారు. ఒక ఐఏఎస్ అధికారి వికలాంగులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తన స్థాయి దిగజారుస్తుందన్నారు. బ్రెయిలీ లిపిని అందించిన లూయిస్ బ్రెయిలీ మొదలుకొని అనేక మంది సివిల్ సర్వెంట్లు, రాజకీయవేత్తలు, డాక్టర్లు వారి వారి రంగాల్లో తమ శక్తి సామర్థ్యాలను చాటుతూ ఉన్న తస్థాయి సేవలందిస్తున్న వాస్తవం మన కళ్లముందున్నదని తెలిపారు. దివ్యాంగులపై స్మితా సభర్వాల్ చేసిన వ్యాఖ్యలను తాను సమర్థించనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు అన్నారు. అంగవైకల్యం ఉన్న వారి గురించి మాట్లాడటానికి ఐఏఎస్ అధికారిణి స్మిత సభర్వాల్‌కి ఉన్న అర్హత ఏమిటో చెప్పాలని సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ నిర్వాహకురాలు బాలలత ప్రశ్నించారు. జ్యుడిషియరీ, పార్లమెంటరీ వ్యవస్థలు తీసుకునే నిర్ణయాలకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఫీల్డ్‌లో పరిగెత్తుతూ స్మిత సభర్వాల్ ఎంతకాలం పని చేశారని నిలదీశారు. వివక్షకు గురవుతున్న వికలాంగులను స్మిత సభర్వాల్ మాటలు మరింత కుంగదీశాయని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మొదటి అపాయింట్‌మెంట్ వికలాంగురాలికి ఇచ్చారని గుర్తు చేశారు. స్మిత సభర్వాల్ తన మాటలు వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారా? లేకపోతే ప్రభుత్వం తరపున మాట్లాడుతున్నారా అనేది తేల్చాలన్నారు. కోడ్ ఆఫ్ కండెక్ట్, సివిల్ సర్వెంట్ క్రమశిక్షణా రాహిత్యం కింద స్మిత సభర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని బాలలత డిమాండ్ చేశారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నామన్నారు. ఇప్పటికైనా తాను సివిల్స్ రాస్తానని తనకంటే ఎక్కువ మార్కులు సాధించమని స్మిత సభర్వాల్‌కిసవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలో పదేళ్ల పాటు సీఎంవోలో పనిచేసి కనీసం అడ్మినిస్ట్రేషన్‌పైన అవగాహన లేకుండా మాట్లాడటం బాధాకరమన్నారు. 24 గంటల్లో స్మిత సభర్వాల్ తన మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే టాంక్‌బండ్‌పై నిరసన తెలియజేస్తామన్నారు. స్మిత సభ ర్వాల్ చేసిన పోస్టుమొత్తం దివ్యాంగ సమాజాన్ని అవమా నించిందని క్షమాపణ చెప్పిన తరువాతనే ఆమెను విధుల్లోకి తీసుకోవాలని అఖిలభారత వికలాంగుల హక్కుల జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

# ఈ బడ్జెట్‌లో రైల్వే ప్రాజెక్టులకు కేటాయింపులు జరిగేనా?

### నేడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

### యాదాద్రి ఎంఎంటీఎస్‌కు నిధుల కేటాయింపులు జరిగేనా?





**హైదరాబాద్ (తార్నాక), జులై 22 ప్రభాతవార్త:** దేశంలో అన్ని వర్గాలు బడ్జెట్ కోసం ఎదురు చూస్తున్నాయి. కేంద్ర బడ్జెట్‌ను మంత్రి నిర్మలా సీతారామన్ మం గళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు నిధులు ఏమేరకు కేటాయిస్తారో చూడాలి.

**ఎంఎంటిఎస్ రైళ్ల పెంపునకు నిధులు కేటాయిస్తారా?:** మెట్రో రెండో దశ కోసం ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టింది. కానీ దక్షిణ మధ్యరైల్వే రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో చేపట్టిన ఎంఎంటీఎస్ రెండో దశ ఇప్పటికే పూర్తి అయ్యింది. కాని రైళ్ల నగర విస్తరణకు అనుగుణంగా ఎంఎంటీఎస్ రైళ్లు లేకపోవడంతో అందుబాటులో ఉన్న వాటినే వివిధ మార్గాల్లో నడుపుతున్నారు. రెండో దశకు నిధులు కేటా యిస్తే ఔటర్ చుట్టు వివిధ ప్రాంతాల నుంచి నగరంలోకి రాకపోకలు సాగించేలా ఎంఎంటీఎస్ విస్తరణకు అవకాశం ఉంటుంది. కావునా ఎంఎంటీఎస్ రెండో దశకోసం నిధులను కేటాయించాలి. ఆయా మార్గాల్లో 121 సర్వీసులు నడిచాయి కాని ప్రస్తుతం సర్వీసుల సంఖ్య సగానికి తగ్గింది. ఎంఎంటీఎస్ రెండో దశలో భాగంగా 9 కొత్త రైళ్లను కొనుగోలు చేయాలని దక్షిణ మధ్య రైల్వే ప్రతిపాదించింది. కాని నేటికి ఒక్క రైలు అందుబాటులోకి రాలేదు. రైళ్ల సంఖ్య పెంచాల్సిన అవసరంఎంతైనా ఉందని నగర ప్రజలు పేర్కొంటున్నారు. కాజీపేట్ కోచ్‌ఫ్యాక్టరికి ఈ బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని ప్రజలు ఎదిరిచూస్తున్నారు.

**యాదాద్రికి పొడగిస్తారా:** సికింద్రాదాబాద్ నుంచి ప్రస్తుతం ఘట్కేసర్ వరకు చేపట్టిన ఎంఎంటీఎస్ రెండో దశ ప్రాజెక్టును రాయగిరి వరకు మరో 33 కిలో మీటర్లు పొడగించేందుకు 2015లో ప్రణాళికలను రూపొందించారు. ఈ ప్రాంతంలో పనులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి.

**ఓల్డ్‌సిటీ వరకు మెట్రోపెంపు కోసం నిధులను కేటాయించాలి:** ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలో మీటర్ల మేరకు మెట్రో కారిడార్ కోసం నిధులు కేటాయిస్తేనే పనులు ప్రారంభం కానున్నాయి.

**వందే మెట్రో కోసం కేటాయింపులు జరగాలి:** వందే మెట్రో రైళ్ల కోసం నగర వాసులు ఎదురు చూస్తున్నారు.ఈ ప్రాజెక్టు కోసం నిధులను కేటాయించాల్సి ఉంది. హైదరాబాద్ నుంచి 250 కిలోమీటర్ల వరకు ఈ రైళ్లను నడపాలనే ప్రతిపాదన ఉంది. దానికనుగుణంగా నిధులను కేటాయించాల్సిన అవసరం ఉంది.

# అప్రమత్తంగా ఉండండి: మంత్రి సీతక్క



**వాజేడు, జులై 22, ప్రభాతవార్త:** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖ, పంచాయతీ రాజ్‌శాఖ మాత్యులు దనసరి సీతక్క పిలుపునిచ్చారు.సోమవారం మండలంలో పర్యటించిన ఆమె బొగత జలపాతం వద్ద ఇందిరా స్త్రీ శక్తి క్యాంటిన్‌ను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలను లక్షలాదికారులను చేయాలనే దృక్పథంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉపాధి కల్పిస్తూ స్త్రీశక్తి క్యాంటిన్‌లను ప్రారంభిస్తున్నారని అందులో భాగంగా, బొగత జలపాతం వద్ద క్యాంటిన్ ను ప్రారంభించినట్లు ఆమె అన్నారు. దూర ప్రాంతాల నుండి బొగత జలపాతానికి వస్తున్న పర్యాటకులకు సరైన ఆహారం దొరకక ఇబ్బందులు పడుతున్నారని, వేలాది రూపాయలు ఖర్చు చేసుకొని రెస్టారెంట్‌లకు వెలితే రుచికరమైన భోజనం లభించడం లేదని, స్త్రీ శక్తి క్యాంటిన్‌లలో కమ్మనైన అమ్మచేతి వంట దొరుకుతుందని ఆమె అన్నారు. క్యాంటిన్ నిర్వాహకులు స్వచ్ఛమైన తెలంగాణ తెలుగు వంటకాలను చేసి పర్యాటకులకు అందించాలని రుచికరమైన ఆహారం ఉంటే సుదూర ప్రాంతాల నుండి కూడా వచ్చే పర్యాటకులు స్త్రీ శక్తి క్యాంటిన్‌ను ఆదరిస్తారని అన్నారు. పర్యాటకులందరూ స్త్రీ శక్తి క్యాంటిన్‌ను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె అన్నారు. అనంతరం తెలంగాన నయాగార అయిన బొగత జలపాతాన్ని సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. బొగత అందాలు కనువిందు చేస్తున్నాయని పర్యాటలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. అంతకు ముందు గోదావరి బ్రిడ్జి పై గోదావరి వరదను పరిశీలించిన ఆమె లోతట్టు ప్రాంతాల వారిని అప్రమత్తం చేయాలని ఎవరికి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టరన దివాకర్ టిఎస్., అడిషనల్ కలెక్టర్ శ్రీజా, ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ, మండల స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్, సీఐ కుమార్, పేరూరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో విజయ, ఎంపివో శ్రీకాంత్ నాయుడు, ఫారెస్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధనలో కవులు, కళాకారుల పాత్ర మరువలేం: మంత్రి జూపల్లి

### వైభవంగా డా. దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలు

### ప్రముఖకవి డా. జూకంటి జగన్నాథంకు డా. దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం ప్రదానం



ప్రముఖకవి జూకంటి జగన్నాథంను డా. దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారంతో సత్కరిస్తున్న మంత్రులు కృష్ణారావు, ప్రభాకర్, ప్రకాష్, వాణిప్రసాద్, మామిడిహరికృష్ణ తదితర అతిథులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సాధనలో కవులు, కళాకారుల పాత్ర మరువలేనిది, అందులో దాశరథి కృష్ణమాచార్య ప్రముఖకవి అని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, పురావస్తుశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. 2500లకు పైగా పాటలు వ్రాసి ప్రతీఒక్కరి మెప్పించి చైతన్యపరిచిన మహాకవి అన్నారు. మహబూబాబాద్‌కు దాశరథి పేరుపెట్టేందుకు ముఖ్యమంత్రిని సంప్రదించి తగిన కృషిచేస్తానని భరోసానిచ్చారు. దాశరథి కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకొంటామని భరోసానిచ్చారు. దాశరథి కవిగానేకాక పరిశోధకుడుగా, రచయితగా, విద్యావేత్తగా సాహిత్యరంగంపై చెరమని ముద్రవేశారని తెలిపారు. ఆయన పేరున సాహితీ పురస్కారాన్ని డా. జూకంటి జగన్నాథంకు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సోమవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తమంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, శాస నమండలి ఉపాధ్యక్షుడు బండప్రకాష్, డా. అలేఖ్య పుం జాల, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, ఎమ్మెల్యే కె.సత్య నారాయణ, తెలంగాణ సాంస్కృతిక, పర్యాటకశాఖ కార్య దర్శి వాణిప్రసాద్, రాష్ట్ర గేయరచయిత అందెశ్రీ, బాలా చారి తదితరులతో కలిసి ప్రముఖకవి జూకంటి జగన్నాథంను లక్ష వెయ్యినూటపదహార్లతో ఘనంగా సత్కరించి డా.దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం ప్రదానం చేసి శుభాభినందనలు తెలిపారు. సభకు వాణిప్రసాద్ స్వాగతోపన్యాసం చేశారు. సభకుముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే దాశరథి సినీ గీతాంజలి శీర్షికన దాశరథి కృష్ణమాచార్య రచించిన ఆణిముత్యాల్లాంటి సినిమా పాటలు ఆలాపన ఆహుతులను అలరించి మైమరపింపజేశాయి.

## ఎపి అసెంబ్లీలో ఆసక్తికర పరిణామం

### జగన్‌ను 'పలుకరించిన' రఘురామ కృష్ణరాజు



**విజయవాడ, జులై22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సమావేశాలు ప్రారంభమైన వెంటనే ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ రేపటికి వాయిదా పడింది. ఇదిలా ఉంటే ఎపి అసెంబ్లీకి ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు మాజీ సిఎం జగన్ వద్దకు వెళ్లి పలకరించారు. హాయ్ జగన్ అంటూ జగన్ కూర్చున్న సీటు వద్దకు వెళ్లి పలకరించారు. ఈ సమావేశాలు జరిగినన్ని రోజు అసెంబ్లీకి రావాలని జగన్‌ను కోరారు. ఈ క్రమంలోనే హాజరవుతానని జగన్ బదులిచ్చారు. కొన్ని నిమిషాల పాటు ఆసక్తికర చర్చ జరిగింది. అనంతరం జగన్‌తో జరిగిన సంభాషణ వివరాలను ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు మీడియాతో పంచుకున్నారు. అసెంబ్లీ హాల్‌లో జగన్ తన భుజంపై 2 సార్లు చేయి వేసి మాట్లాడారని చెప్పారు. కనిపించిన వెంటనే హాయ్ అని జగన్ పలకరించారని పేర్కొన్నారు. రోజూ అసెంబ్లీకి రావాలని తాను జగన్‌ను కోరానని రెగ్యులర్‌గా వస్తాను మీరే చూస్తారుగా అని జగన్ చెప్పారని రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు. తనకు జగన్ ప్రక్కనే సీట్ వేయించాలని పయ్యావుల కేశవ్‌ను కోరినట్లు రఘురామ కృష్ణ రాజు తెలిపారు. తప్పని సరిగా అంటూ లాబీల్లో నవ్వుకుంటూ శాసనసభ వ్యవహారాల మంత్రి కేశవ్ వెళ్లారు.

## జనసేన డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నాదెండ్ల మనోహర్

**అమరావతి, జులై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర శాసనసభలో జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు శాసన సభాపతికి ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమాచారం అందించారు.

## బిసి సంక్షేమం బదలీల్లో నిబంధనలకు నీళ్లు

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో అధికారుల బదిలీల్లో నిబంధనలకు నీళ్లొదులుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా బిసి సంక్షేమ శాఖ వసతి గృహ సంక్షేమ గ్రేడ్-2 అధికారుల బదిలీలు నిబంధనలకు విరుద్ధంగా చేశారంటూ పలువురు హాస్టల్ వార్డెన్లు ఆరోపిస్తున్నారు. సీనియార్టీ జాబితా తయారీలో నిబంధనలు పాటించలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సౌజ్ కేసులను పరిగణనలోకి తీసుకోకుండా బదిలీలు చేశారి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో బిసి సంక్షేమశాఖ హాస్టళ్లలో గ్రేడ్ 2 వార్డెన్లకు ఇటీవల బదిలీల ప్రక్రియ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సీనియార్టీ జాబితాను రెండు సార్లు మార్చారు. ఈ మేరకు బదిలీల్లో నిబంధనలు పాటించ లేదని తాజాగా పలువురు వార్డెన్లు వ్యతిరేకిస్తున్నారు. సౌజ్ కేసుల విషయంలో వెసులు బాటు ఉన్నా, దాన్ని విస్మరించి ఇష్టానుసారం బదిలీ చేశారని ఫిర్యాదులు ఉనానయి. జోనల్ పోస్టు అయినప్పటికీ ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లాలో పోస్టింగ్‌లు ఇచ్చారని, గ్రామీణ, ఇతర ప్రాంతాల్లో పనిచేస్తునన వారికి అవకాశం ఇవ్వలదేని చెబుతున్నారు.

## నీటి నిల్వ లేకుండా చూసుకోవాలి

### ప్రజలకు ప్రజారోగ్య శాఖ సూచనలు

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త :** తెలంగాణవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం పలు సూచనలు చేసింది. వర్షపాతం ఉష్ణోగ్రతలో క్షీణత తేమ పెరుగుదలకు దారి తీయవచ్చని ఈ కారణంగా వివిధ రకాల వైరల్ ఇన్ఫెక్షన్‌లే కాకుండా దోమలు, ఆహారం, వీటి ద్వారా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పేర్కొన్నారు. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా రాకుండా చూడాలన్నారు. దోమతెరలు కొనుగోలు చేయాలనీ, తలుపులు, కిటికీలు మూసి ఉంచడంతో పాటు క్రమిసంహారిణికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పిల్లలు తమ చేతులు, కాళ్లను కప్పి ఉంచే లేత రంగు దుస్తులు ధరించేలా చూసుకోవాలనీ, లిక్విడ్ వెపరైజర్లు, మ్యాట్‌లు, కాయిల్స్ వంటివి రసాయన దోమల వికర్శకాలను జాగ్రత్తగా వాడాలన్నారు. దోమల వృద్ధిని నివారించడానికి సెప్టిక్ ట్యాంకులు మెష్‌తో కప్పాలనీ, ఇంటి పరిసరాల్లో నిలచిపోయిన నీరు, అమర్చిన పూల కుండీలు వంటి వాటిని వదిలించుకోవడానికి ప్రతీవారం డ్రైడేను పాటించాలని సూచించారు.

## అనుమానాస్పదస్థితిలో దంపతులు, కుమారుడు మృతి

**హైదరాబాద్ (సంజీవ్‌రెడ్డినగర్), జూలై 22, ప్రభాతవార్త:** హైదరాబాద్ సనత్‌నగర్‌లోని జెక్ కాలనీలో అనుమానాస్పద స్థితిలో దంపతులు, వారి కుమారుడు మృతి చెందారు. అపార్ట్‌మెంట్ వాసులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిగ్నోడ్ ట్రాన్సిస్ట్ ప్యాకింగ్ సొల్యూషన్స్ సంస్థలో ఆర్.వెంకటేష్ (59) బిజినెస్ యూనిట్ హెడ్‌గా పనిచేస్తున్నారు. బెంగళూరుకు చెందిన వెంకటేష్ కుటుంబ సభ్యులు 2014లో జెక్ కాలనీలోని ఆకృతి ప్రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లోకి అద్దెకు వచ్చారు. ప్లాట్‌లో వెంకటేష్ భార్య మాధవి (52), కుమారుడు హరికృష్ణ (25) ఉంటున్నారు. మానసిక స్థితి సరిగాలేని కుమారుడు హరికృష్ణ బాగోగులను తల్లిదండ్రులే చూస్తుంటారు. కాగా సోమవారం విలేకరుల సమావేశంలో సనత్‌నగర్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్పిజి గ్యాస్ కారణంగా కార్బన్ మోనాక్సైడ్ అనే వాయువు బాత్రూంలో స్నానానికి వెళ్లిన హరికృష్ణ పడిపోయిన కారణంగా తండ్రి వెంకటేష్, తల్లి మాధవిలు బాత్రూమ్ డోర్‌ను నెట్టి వెళ్లి చూడగా బాత్రూంలో అమర్చిన ఎల్పిజీ గ్యాస్ సిలిండర్ నుండి వెలువడిన కార్బన్ మోనాక్సైడ్ వాయువును పీల్చి ఉండవచ్చని పోస్టుమార్టం అనంతరం అనుమానానికి దారితీస్తున్న కారణంగా శరీరంలోని అవయవాలైన లంగ్స్ పొట్టలోని వివిధ భాగాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లుగా ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసులు వెల్లడించారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఎటిఎల్‌వి ప్రయోగం సక్సెస్

### అంతరిక్ష శోభనలో మరోముందడుగు

### తక్కువ బరువుతో రాకెట్ల ప్రయోగానికి ఊతం



షార్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), జూలై 22 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు మరో ముం దడుగు వేశారు. తక్కువ బరువుతో ఖర్చు తక్కువగా రాకెట్లను ప్రయోగించడానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజి లాంచ్ వెహికల్‌ను విజయవంతంగా ప్రయోగించారు. భారత అంతరిక్ష ప్రయో గ కేంద్రం తిరుపతి జిల్లా శ్రీహరికోట నుంచి సోమవారం ఉదయం 7 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయో గించారు. ఇందులో ఎటువంటి ఉపగ్రహాలు లేవు. కేవలం భవిష్యత్ ప్రయో గాలకు ఊతమిచ్చే ఒక పరిశోధన మాత్రమేనని శాస్త్రవేత్తలు అంటు న్నారు. సాధారణంగా రాకెట్లలో హైడ్రోజన్, ఆక్సిజన్‌ను ఇంధనంగా విని యోగించి ప్రయోగాలు చేపడతారు. అయితే ఈ ఎటివి తరహా రాకెట్‌లో ఆక్సి జన్ సిలిండర్‌ను ఉపయోగించలేదు. వాతావరణం నుంచే అది ఆక్సి జన్‌ను స్వీకరించేలా పరికరాలు అమర్చారు. ఇది విజయవంతంగా అమలు జంగడంతో శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి వీక్షించిన ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్, వీఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తదితరులు ఒకరినొకరు అభినందించుకున్నారు.

## రుణమాఫీలో కోతలు పెట్టేందుకే రేషన్‌కార్డు, పిఎం కిసాన్ నిబంధనలు

### మీడియా ప్రతినిధులతో హరీష్‌రావు చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై22:** రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధన గురించి తాను ప్రశ్నిస్తే సిఎం స్పందించారు కానీ, ఉత్తర్వులు మారలేదని మాజీ మంత్రి,బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఫలితంగా క్షేత్ర స్థాయిలో రేషన్‌కార్డు, పిఎం కిసాన్ నిబంధనలు అమలై చాల మందికి రుణమాఫీ కావడం లేదని పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో సోమవారం బిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేశారు. రేషన్ కార్డు,పిఎం కిసాన్ నిబంధనలతో 30 నుంచి 40 మందికి రుణమాఫీ కాలేదని ప్రాథమిక అంచనా అని పేర్కొన్నారు. 18 ఏళ్ల దాటితే ప్రత్యేక కుటుంబంగా పిఎం కిసాన్‌లో పరిగణిస్తున్నారని,కానీ ఇక్కడ మాత్రం అమలు చేయకుండా ఆపుతున్నారని ఎద్దేవా చేశారు. కోతలు పెట్టేందుకు మాత్రమే ప్రభుత్వం రేషన్‌కార్డు,పిఎం కిసాన్ నిబంధనలు వాడుతున్నారని, కొన్ని చోట్ల మొత్తం రుణమాఫీ కావడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రేషన్‌కార్డు,పిఎం కిసాన్ నిబంధనలు తొలగిస్తూ ఉత్తర్వులను సవరించి అందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పాలనా వైఫల్యంతో విద్యుత్ శాఖను ప్రభుత్వం తీవ్ర సంక్షోభంలోకి నెడుతోందని ఆయన ఆరోపించారు. కరెంట్‌కోతలు ఉన్నాయంటే హరీశ్‌రావు తీసేయిస్తున్నారని అంటున్నారు కానీ, సమస్యను పరిష్కరించడం లేదని మండిపడ్డారు. నిర్వహణకు ఒక్క రూపాయి,పరికరాలు లేకపోగా రైతులు డీడీలు కడితే కూడా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వడం లేదని ఆక్షేపించారు.రజకులు,నాయీ బ్రాహ్మణుల ఉచిత విద్యుత్ డబ్బులను ప్రభుత్వం ఇవ్వడం లేదని,గృహజ్యోతి అమలు కూడా గందరగోళంగా ఉందని, కొంతమందికి మాత్రమే వస్తోందని తెలిపారు. మే,జూన్ నెలల పింఛన్లు ఇంకా ఇవ్వలేదని రూ.4000 ఇస్తామని,రూ.2000 కూడా సరిగా ఇవ్వడంలేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టడానికి ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. 8000 మంది ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు కూడా జీతాలు ఇవ్వడం లేదని వసతి గృహాల్లో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి జీతాలు లేక చాలా ఇబ్బందుల్లో కళ్ల నీళ్లు పెట్టుకుంటున్నారని చెప్పారు. 8 నెలల నుంచి కొత్తగా వితంతు పింఛన్లు కూడా ఇవ్వడం లేదన్న హరీశ్‌రావు,పోలీస్ శాఖకు డీజిల్ డబ్బులు కూడా విడుదల కావడం లేదని చెప్పారు. హోంగార్డులు,సాంస్కృతిక సారధి కళాకారులకు కూడా జీతాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రం మొత్తమ్మీద లక్షకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రైతుబీమా చెక్కులు కూడా ఆలస్యం అవుతున్నాయని మంత్రి తుమ్మల కూడా ఆగ్రహం వ్యక్తంచేశారని గుర్తు చేశారు.

# అందరికి నచ్చే మూవీ 'రాయన్'

నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ యాక్టర్‌గా తన 50 మైల్‌స్టోన్ మూవీ'రాయన్'కి దర్శకత్వం వహిస్తున్నారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం సందీప్ కిషన్, కాళిదాస్ జయరామ్ఇతర లీడ్‌రోడ్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. జులై 26న రాయన్ ప్రపంచ వ్యాప్తంగా



విడుదల కానుంది. ఏషియన్‌సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి తెలుగు వెర్షన్‌ను గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని, స్టార్ ప్రొడ్యూసర్ పాల్గొన్న ఈ ఈవెంట్ చాలా గ్రాండ్‌గాజరిగింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో ధనుష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఐయామ్ వెరీ లక్కీ. నా కెరీర్‌లో చాలా మంచి ఫిలిం మేకర్స్‌తో కలిసి పనిచేసే వకాశం వచ్చింది.నన్ను ఎంతగాను అభిమానించే తెలుగు ఆడియన్స్‌కి ధన్యవాదాలు. నా నుంచి కోరుకునే డైలాగ్స్, యాక్షన్, సాంగ్స్ అన్నీ రాయన్‌లో ఉన్నాయి. ఈ సినిమా తెలుగు ఆడియన్స్‌కు ఖచ్చితంగా నచ్చుతుందని నమ్ముతాను. రాయన్ నా యాభైవ సినిమా. జులై 26న రిలీజ్‌వుతుంది. థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేయండి. హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, ముందుగా ఊరుపేరు భైవరకోన సినిమాని హిట్ చేసిన ఆడియన్స్‌కి థాంక్ యూ. ధనుష్ అన్న రాయన్ సినిమాలో నన్ను నటించమని అడినప్పుడు అవార్డ్‌లా ఫీల్ అయ్యా ఆయన బ్రదర్, గురువులాంటివారు. సన్‌పిక్చర్స్‌కి థాంక్స్ టీం అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాయన్ అద్భుతమైన సినిమా. ధనుష్ యాక్టర్‌గా నేషనల్ అవార్డు గెలుచుకున్నారు. ఈ సినిమా నేషనల్ అవార్డు గెలవాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో భాగం కావడం చాలా ఆనందంగావుంది అన్నారు. యాక్టర్ ప్రకాష్ రాజ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ధనుష్ 50వ సినిమా. తను జనరేషన్‌కి స్ఫూర్తి. రాయన్ 26 వస్తోంది. మరో కొత్త అనుభవం ధనుష్ ఇంకో విశ్వరూపం. ఆల్‌దిబెస్ట్ తెలిపారు. ప్రొడ్యూసర్ దిల్‌రాజు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఆల్‌ది బెస్ట్ ధనుష్ అండ్ టీం. బిగ్‌స్టార్ కాస్ట్ తో వస్తున్న ఈ సినిమా బిగ్ సక్సెస్ సాధించిన తెలుగు తమిళ ఇండస్ట్రీలో ఎక్స్‌ట్రార్డినరీ రెవెన్యూ రావాలి కోరుకుంటున్నాను. ప్రొడ్యూసర్ సురేష్ బాబు మాట్లాడుతూ,అందరికీ నమస్కారం.ధనుష్ నేషనల్ అవార్డ్ విన్నర్స్ ట్యాలెంట్‌ని ఒక్కచోట చూడడం చాలా ఆనందంగా వుంది. టీ అందరికీ ఆల్‌ది బెస్ట్ చెప్పారు. గోపీ చంద్ మలినేని మాట్లాడుతూ, ధనుష్ ప్రతి సినిమా రిలీజ్ రోజు చూస్తాము. రాయన్ లుక్ చూసి స్టన్‌య్యాను. ఇది ధనుష్‌కి మరో నేషనల్ అవార్డు తీసుకొచ్చే సినిమా అవ్వాలని కోరుకుంటున్నాను.హీరోయిన్ అపర్ణ బాల మురళి మాట్లాడుతూ, మీ అందరి అభిమానానికి థాంక్ యూ. రాయన్ వెరీ వెరీ స్పెషల్‌మూవీ అన్నారు.

# 'రామ్ ఎన్‌ఆర్‌ఐ' ప్రీ రిలీజ్ ఈవెంట్..

బిగ్‌బాస్ ఫేమ్ అలీ రజా కథానాయకుడిగా, సీతా నారాయణన్ కథా నాయికగా నటించిన చిత్రం 'రామ్ ఎన్‌ఆర్‌ఐ'. పవర్ ఆఫ్ రిలేషన్ షిప్ అనేది ఈ చిత్రం ఉపశీర్షిక. ఈ చిత్రానికి ఎన్.లక్ష్మీ నందా దర్శకుడు. మువ్వా క్రియేషన్స్ పతాకంపై ఎస్‌ఎంకె ఫిల్మ్స్ సింగులూరి మోహన్‌కృష్ణ సమర్పణలో మువ్వా సత్య నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిం చారు. ఈ మూవీని జులై 26న విడుదల చేయబోతున్నారు. ఈ క్రమంలో మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, వీళ్ల సినిమా చేసే టైంకి కందుల దుర్గేశ్ సినిమాటోగ్రఫీ మినిస్టర్ అయ్యారు. దగ్గుబాటి పురందేశ్వరి, కోమటి రెడ్డి విషెస్ వీరికి ఉన్నాయి అన్నారు. ఎన్.లక్ష్మీ నందా మాట్లాడుతూ, నాకు సపోర్ట్ చేసిన నా టీంకు ప్రత్యేకంగా థాంక్స్. పుట్టిన ఊరికి ఏదైనా చేయాలని కోరు కున్న వారంతా ముందుకు వచ్చి నా ఈవెంట్‌ను సక్సెస్ చేశారు అన్నారు. ఎస్‌ఎంకె ఫిల్మ్స్ సింగులూరి మోహన్ కృష్ణ మాట్లాడుతూ, సినిమా అద్భుతంగా వచ్చింది. ఈ చిత్రాన్ని రిలీజ్ చేసే అవకాశం ఇచ్చిన వారందరికీ థాంక్స్ అన్నారు. లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ, సినిమా నిర్మించడం కంటే విడుదల చేయడమే పెద్ద సాహసం. ఇదొక ఫీల్ గుడ్ మూవీ. లక్ష్మీ నందా ప్రాణం పెట్టి తీశాడు అన్నారు. ప్రతాని రామ కృష్ణగౌడ్ మాట్లాడుతూ, పాటలు, ట్రైలర్ అన్నీ బాగున్నాయి. ఈచిత్రం పెద్ద హిట్ అవుతుంది అన్నారు. రామ సత్యనారాయణ మాట్లాడుతూ, ఇది గోదారోళ్ల సినిమా. తూ.గో, ప.గో జిల్లాల వ్యక్తు లంతా కలిసి చేశారు. గోదారోళ్లకు ఎంత వెటకారం ఉం టుందో..ప్రేమ కూడా అంతే ఉంటుంది అన్నారు. నిర్మాత మువ్వా సత్యనారాయణ మాట్లాడుతూ సినిమా చాలా బాగా వచ్చింది. చిత్రాన్నిచాలా ఎంజాయ్‌చేస్తూ నిర్మించాం అన్నారు. నటుడు రవి వర్మ మాట్లాడుతూ డైరెక్టర్ ఈ కథ చెప్పినప్పుడు ఎంతో రిలేట్ అయ్యాను. పుట్టిన ఊరికి ఏం చేశామని ఎంతో మంది అనుకుంటారు. అలాంటి పాయింట్‌ను తీసుకుని కథ చేయ డం గొప్ప విషయం అన్నారు. ఈ కథ ఏ ఒక్కరికీ నచ్చినా ఎంతో కొంత మార్పు వస్తుంది కదా అని అనిపించింది. ఇలాంటి మంచి చిత్రం లో కచ్చితంగా నటించాలని కోరుకున్నాను. నిర్మాత మొవ్వా సత్య నారాయణ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. ఇలాంటి చిత్రాలుఅరుదుగా వస్తుంటాయి. అందరూచూసి మా సినిమాను ఆదరించండి అని అన్నారు. సినిమా ట్రైలర్ బాగుందని, కొత్త టీం కలిసి చేసిన ప్రయత్నం పెద్ద సక్సెస్ కావాలని, ఇలాంటి కొత్త వాళ్లు ఇండస్ట్రీలోకి ఇంకా రావాలని ఈవెంట్‌కు వచ్చిన ఇతర ముఖ్య అతిథులు, తదితరులు మాట్లాడారు.



# సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'ఆపరేషన్ రావణ్'

రక్షిత్ అట్లూరి హీరోగా రాధికా శరత్‌కుమార్ ముఖ్యపాత్రలో నటిస్తున్న కొత్త సినిమా 'ఆపరేషన్ రావణ్' ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య తెలుగు, తమిళ భాషలో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'ఆపరేషన్ రావణ్' సినిమా ఈ నెల 26వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో చిత్ర విశేషాలను తన లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు. మన ఆలోచనలే మన శత్రువులు అనేది పురాణాల్లోనే ఉంది. మన ఆలోచన మనం తెలుసుకోవడమే మోక్షమని చెబుతుంటారు. యోగా,ధ్యానం చేసేది మన ఆలోచలని నియంత్రించుకోవడానికే. మనం సాధారణంగా సినిమా మన విలన్స్ భూ ఆక్రమణలు, డ్రగ్స్ అమ్మకం వంటి తప్పుడు పనులు, దౌర్జన్యం చేస్తుంటారు.ఇవన్నీ విలన్స్ యాక్టివిటీస్. కానీ మేము ఆ పనులకు కారణమైన ఆలోచనలను విజువల్‌గా చూపిస్తున్నాం. మనిషి తప్పు చేసినా ఒప్పు చేసినా దానికి ఆ ఆలోచనే కారణం. మనం ఏం పని చేసినా ఆ పనికి ముందు ఆలోచన సంఘర్షణ జరుగుతుంది చేద్దామా వద్దా అనేది. అలా ఆలోచనలకు తెర రూపమివ్వాలనే ప్రయత్నంలో భాగంగా ఈ సినిమా రూపొందించాను. ఆపరేషన్ రావణ్'లోనూ రామాయణం రిఫరెన్స్ తీసుకున్నాం. గరుత్మంతుడు,రావణుడు, గుహుడు ఇలాంటి పాత్ర ఇన్స్పిరేషన్ ఉంటుంది. రామాయణంలో రావణుడు మారువేషం వేసుకుని వచ్చాడు. మా మూవీలో మాస్క్ పెట్టుకుని వచ్చాడు. అందుకే టైటిట్‌కు 'ఆపరేషన్ రావణ్' అని పెట్టాం. ఇవాళ సమస్య వస్తే అబ్బాయిలు, అమ్మాయులు ఎలా రియాక్ట్ అవుతున్నారనేచూస్తున్నాం. అసలు ఒకమనిషి సైకోగా ఎందుకు మారుతాడు అనేది మామూవీలో చూపిస్తున్నాం. స్క్రీన్ మీద మా ఐడియా ఎంతవరకు ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుంది అనేది చూసేందుకు వెయిట్ చేస్తున్నాం.


డైరెక్టర్ వెంకట సత్య



# ఆగస్టు 15న 'మిస్టర్‌బచ్చన్'

మాస్ మహారాజా రవి తేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ మాస్ బస్టర్ కాంబినేషన్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మిస్టర్‌బచ్చన్' ప్రేక్షకులని అల్టిమేట్ ఎంటర్‌టైన్మెంట్ అందించడానికి రెడీగా వుంది. ఆగస్ట్ 15 ఇండిపెండెన్స్ డే రోజున ఈ చిత్రం థియేటర్ల లో విడుదల కానుంది. ఆగస్టు 19న రక్షా బంధన్ హాలీడేతో 5 రోజుల లాంగ్ వీకెండ్‌ను ఉపయోగించుకుంటుంది. ఈ సినిమా ప్రీమియర్ షోలు ఆగస్ట్14న జరగనున్నాయి. రవితేజ స్లిక్‌గా, స్టైలిష్‌గా కనిపిస్తున్న రిలీజ్ డేట్ పోస్టర్‌ను అదిరిపోయింది. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకోవడంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నందున రెగ్యులర్ అప్‌డేట్స్‌తో వచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మేకర్స్ ఇటీవల ఫస్ట్ సింగిల్ సితార్‌ను విడుదల చేశారు. ఈ పాట క్లాసికల్, లవ్లీ కంపోజిషన్, బ్యూటీఫుల్ లోకేషన్స్, రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ మధ్య స్టీమీ రొమాన్స్‌తో విశేషంగా అలరించి చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. సుబ్రమణ్యం ఫర్ సేల్, గద్దల కొండ గణేష్ తర్వాత మిక్కీ జె మేయర్ మిస్టర్ బచ్చన్ కోసం హరీష్‌శంకర్‌తో మళ్లీ జతకట్టారు. జగపతి బాబు, సచిన్ ఖేడేకర్ ముఖ్యపాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ గ్రాండ్ నిర్మించారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. నామ్‌తో సునా హోగా అనేది ట్యాగ్‌లైన్,అయాంక బోస్ సినిమాటోగ్రఫీ, బ్రహ్మకడలి ఆర్ట్ డైరెక్టర్, ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్. తారాగణం: రవితేజ, భాగ్యశ్రీ బోర్సే, జగపతి బాబు, సచిన్‌ఖేడేకర్ తదితరులు.

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: హరీష్‌శంకర్, నిర్మాత: టీజీవిశ్వప్రసాద్, సహనిర్మాత: వివేక్‌కూచిభొట్ల, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సమర్పణ: పనోరమా స్టూడియోస్ అండ్ టి సిరీస్, సంగీతం: మిక్కీ జేమేయర్ డీవోపీ: అయనంక బోస్, ఆర్ట్‌డైరెక్టర్: బ్రహ్మ కడలి, ఎడిటింగ్: ఉజ్వల్ కులకర్ణి, పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్, మేకప్ చీఫ్: ఐ శ్రీనివాసరాజు తదితరులు.



# 'స్కూల్ లైఫ్' సినిమా ప్రారంభోత్సవం

పులివెందుల మహేష్ హీరో, దర్శకుడు సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా నైనీషా క్రియేషన్స్, క్రౌడ్ ఫండింగ్ సంయుక్తంగా నైనీషా, రాహుల్ త్రిశూల్ నిర్మాతలుగా నిర్మిస్తున్న సినిమా స్కూల్ లైఫ్. క్రౌడ్ ఫండింగ్ ద్వారా పులివెందుల మహేష్ ఎంతో కష్టపడి తాను హీరో, దర్శకుడుగా చేస్తున్న సినిమా. నేడు ఈ సినిమాకి సంబంధించిన పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హీరో కిరణ్ అబ్బవరం, దర్శకుడు సముద్ర విచ్చేసి టీంని సపోర్ట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా హీరో, దర్శకుడు పులివెందుల మహేష్ మాట్లాడుతూ, ఈ రోజు కృష్ణానగర్ నుంచి వచ్చిన నేను ఈ స్థాయిలో ఉన్నాను అంటే కారణం మీడియా, ప్రేక్షకులు. ఈ సినిమా నా ఒక్కడిదే కాదు. సినిమా మీద ఉన్న ఇష్టంతో సినిమా కథ నచ్చిన క్రౌడ్ ఫండింగ్ ద్వారా వచ్చిన ప్రజల డబ్బుతో అలాగే నా ఇల్లు అమ్మి ఈ సినిమా తీస్తున్నాను. ప్రేక్షకుల సినిమాలో కంటెంట్ ఉంటే కచ్చితంగా సక్సెస్ చేస్తారు అని నమ్ముతాను. అదే విధంగా సినిమాలో బిజీగా ఉండి కూడా మమ్మల్మి సపోర్ట్ చేయడానికి వచ్చిన హీరో కిరణ్ అబ్బవరం, దర్శకుడు సముద్రకు అభినందనలు తెలియ జేసుకుంటున్నాను అన్నారు. నిర్మాత రాహుల్ త్రిశూల్ మాట్లాడుతూ, గతంలో నేను రాంగోపాల్ వర్మ సినిమా కథని ఓటిటి చేశాను. యాంకర్ రవి హీరోగా రాయల సీమ ప్రేమకథ అని రెండు సినిమాలు నిర్మించాను. ఇది నాకు మూడవసినిమా. ఈ సినిమా ఆదరించి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను. అదే విధంగా సినిమాలో బిజీగా ఉండికూడా మమ్మల్మి సపోర్ట్ చేయడానికి వచ్చిన హీరో కిరణ్ అబ్బవరం, దర్శకుడు సముద్రకు ప్రత్యేక అభినందనలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. దర్శకుడు సముద్ర మాట్లాడుతూ, ఈ సినిమా ఓపెనింగ్ కార్యక్రమానికి నన్న ఆహ్వానించినందుకు మహేష్‌కి రాహుల్ త్రిశూల్‌కి ధన్యవాదాలు. ఈ స్కూల్ లైఫ్ సినిమా పెద్ద సక్సెస్ అవ్వాలని ప్రేక్షకుల విజయంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. నటుడు రామ్ మాట్లాడుతూ, ఇప్పుడు స్కూల్ లైఫ్ సినిమాలో ఒక మంచి లీడ్ రోల్‌లో నటిస్తున్నాను. ఈ సినిమాలో నాకు మంచి రోల్ ఇచ్చిన మహేశ్‌కి కృతజ్ఞతలు. మమ్మల్ని సపోర్ట్ చేయడానికి వచ్చి కిరణ్ అబ్బవరం, దర్శకుడు సముద్రకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.

నటీనటులు: పులివెందుల మహేష్, సావిత్రి, కృష్ణసుమన్, ఆమని తదితరులు. టెక్నీషియన్స్: నిర్మాణం: నైనీషా క్రియేషన్స్,జెనియా ఎంటర్టైన్మెంట్స్, నిర్మాతలు: నైనీషా, రాహుల్ త్రిశూల్.





సంయుక్త మీనన్ నయా లుక్

# ఆగస్ట్ 9న 'కమిటీ కుర్రోళ్లు'


నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమాకు యదువంశీ దర్శకుడు. పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మాతలు. గ్రామీణ నేపథ్యంలో ఫ్రెండ్‌షిప్, లవ్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌లైనర్‌గా సినిమాను రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, లిరికల్ సాంగ్స్‌కు చాలా మంచి స్పందన వచ్చింది. మంచి బజ్ క్రియేట్ అయ్యింది. ఆగస్ట్‌లో వచ్చే ఫ్రెండ్ షిప్ డే వీక్ సందర్భంగా 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రం ఆగస్ట్ 9న విడుదలవుతుంది. ఈ నేపథ్యంలో.. చిత్ర సమర్పకురాలు నిహారిక కొణిదెల మాట్లాడుతూ, మా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ తొలి చిత్రం కమిటీ కుర్రోళ్లు. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ జయలక్ష్మితో కలిసి ఈ సినిమాను నిర్మించటం చాలా హ్యాపీగా ఉంది. న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయాలనే ఆలోచనతో ఎక్కువ మంది కొత్తవాళ్లతోనే సినిమాను పూర్తి చేశాం. యదు వంశీ మంచి ప్లానింగ్‌తో సినిమా అనుకున్న సమయంలోనే పూర్తి చేయడం విశేషం. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ అందరికీ నచ్చే సినిమాతో ఆగస్ట్ 9న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం అన్నారు. చిత్ర దర్శకుడు యదు వంశీ మాట్లాడుతూ, '11 మంది హీరోలు, 4హీరోయిన్స్‌ని పరిచయం చేస్తు న్నాం. వారి మధ్య స్నేహం, భావోద్వేగాలు, ప్రేమ, పల్లెటూరిలోని రాజకీయా లు, యువత పడే సంఘర్షణ అన్నింటినీ ఈ చిత్రంలో చూపించ బోతున్నాం. ఆగస్ట్‌లో ఫ్రెండ్‌షిప్ డే వారంలో ఆగస్ట్ 9న కమిటీ కుర్రోళ్ళు మూవీ రిలీజ్ అవుతుంది. ఫ్రెండ్స్ అందరితో కలిసి చూసి ఎంజాయ్ చేసేలా, సెలబ్రేట్ చేసుకునేలా సినిమా ఉంటుంది' అన్నారు.



# 'మెకానిక్ రాకీ' ఫస్ట్ లుక్ రిలీజ్

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ తన అప్ కమింగ్ మూవీ 'మెకానిక్ రాకీ'తో దీపావళి రేసులో ఉన్నారని ఇటీవల మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ అక్టోబర్ 31న విడుదల కానుంది. నూతన దర్శ కుడు రవితేజ ముళ్లపూడి రైటింగ్, డైరెక్షన్ వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి నిర్మించారు. ట్రై యాంగిల్ లవ్ స్టోరీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. మెకానిక్ రాకీ ఎక్సయిటింగ్ రైడ్‌కు శ్రద్ధా శ్రీనాథ్‌ని స్వాగతిస్తూ, మేకర్స్ ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. స్లిట్ మ్యాక్సీ డ్రెస్‌లో శ్రద్ధా శ్రీనాథ్ అల్ట్రామోడిష్‌గా కనిపిస్తోంది. చర్మిస్మాటిక్ స్టైల్‌తో కనిపించిన ఫస్ట్ లుక్ చాలా ఎట్రాక్టివ్‌గా ఉంది. హైబడ్జెట్‌తో భారీ కాన్వాస్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పనిచేస్తున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందించారు. మనోజ్ కటసాని డివొపి, అన్వర్ అలీ ఎడిటర్, క్రాంతి ప్రియం ప్రొడక్షన్ డిజైనర్. సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్. నటీనటులు: విశ్వక్ సేన్, మీనాక్షి చౌదరి, నరేష్, వైవా హర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘురామ్.

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రవితేజ ముళ్లపూడి నిర్మాత: రామ్ తాళ్లూరి, ప్రొడక్షన్ బ్యానర్: ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం: జేక్స్ బిజోయ్, డివొపి: మనోజ్ కటసాని, ప్రొడక్షన్ డిజైనర్: క్రాంతి ప్రియం, ఎడిటర్: అన్వర్ అలీ, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: సత్యం రాజేష్, విద్యా సాగర్‌జె.



# 'బృంద' ట్రైలర్ విడుదల

అమ్మాయిలు పురుషాధిక్య ప్రపంచంలో రాణించడం కష్టం. అయితే కొందరు మాత్రం అలాంటి కష్ట నష్టాలకోర్చి తమదైన ముద్రను వేస్తుంటారు. అలాంటి అరుదైన అమ్మాయేబృంద. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఎస్సైగా చేరిన బృంద సమస్యలను ఛేదించటానికి ప్రయత్నిస్తుంది. అయితే అవి గిట్టని పై అధికారులు ఆమెను సూటిపోటీ మాటలతో బాధపెడుతుంటారు. అనుకోకుండా ఓ కేసు విషయంలో ఆమెను సస్పెండ్ కూడా చేస్తారు.అసలు బృందను డ్యూటీ నుంచి ఎందుకు సస్పెండ్ చేశారు. ఆమెకు ఎదురైన సవాలేంటి? అనే విషయం తెలియాంటే 'బృంద' అనే తెలుగు వెబ్ సిరస్ చూడాల్సిందే.

సౌత్ క్వీన్‌గా అందరూ అభిమానంతో పిలుచుకునే స్టార్ హీరోయిన్ త్రిష మొట్ట మొదటి సారి ఓటీటీ రంగంలోకి అడుగు పెట్టారు. అది కూడా తెలుగు వెబ్‌సిరీస్ కావటం విశేషం. సోనీ లివ్‌లో ఆగస్టు 2న బృంద వెబ్‌సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. తెలుగులో రూపొందిన ఈ సిరీస్ తమిళ్, కన్నడ, మలయాళం, మరాఠీ, బెంగాలీ, హిందీ భాషల్లోనూ ఆకట్టుకోనుంది.ఈ సందర్భంగా సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. 'తొమ్మిదేళ్ల నుంచి ఏమైయ్యారు. మీరంతా.. నేను లేకుండా ఈ కేసుని మీరు సాల్వ్ చేస్తామనుకుంటున్నారా! చెయ్యండి..చెయ్యండి చూద్దాం.. అని బృంద తన తోటి అధికారితో కోపంగా అంటుంది. దీంతో ప్రారంభమైన బృంద ట్రైలర్‌లో ఆమె పని చేసే చోట ఎదుర్కొనే అవమానాలను, సూటిపోటి మాటలను సన్నివేశాల రూపంలో చక్కగా చూపించారు. మరో కోణంలో ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో చీకటి పడిన తర్వాత జరిగే నర బలులు గురించి కూడా చూపించారు. మరో సన్నివేశంలో యాభై మందికిపైగా చనిపోయారని పోలీస్ అధికారులు మాట్లాడుకుంటూ తమ డిపార్ట్‌మెంట్‌కే అది బ్లాక్ మార్క్ అయ్యిందని అంటుంటారు. ఇదే ట్రైలర్లో ఓ వ్యక్తిని అనుమానస్పదంగా చూపించారు. బృంద హంతకుడిని వెతుకుతుంది. ఇంతకీ ఎవరా హంతకుడు.. పోలీస్ డిపార్ట్మెంట్‌కే షాకిచ్చిన ఘటన ఏది.. బృంద కేసుని ఎలా స్వాల్వ్ చేసింది అని తెలుసుకోవాలంటే 'బృంద' వెబ్ సిరీస్ చూడాల్సిందే నంటున్నారు రైటర్, డైరెక్టర్ సూర్య మనోజ్ వంగాల. డైరెక్టర్ సూర్య మనోజ్ వంగాలతో కలిసి పద్మావతి మల్లాది దీనికి స్క్రీన్ ప్లేను సమకూర్చారు. శక్తికాంత్ కార్తీక్ సంగీతాన్ని సమకూరుస్తోన్న ఈ సిరీస్‌కు అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్, దినేష్ కె బాబు సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేస్తున్నారు. అన్వర్ అలీ ఎడిటింగ్ వర్క్ చేశారు. ఇంకా ఇందులో ఇంద్రజిత్ సుకుమారన్ జయప్రకాష్, ఆమని, రవీంద్ర విజయ్, ఆనంద్‌సామి, రాకేందు మౌళితో పాటు పలువురు ప్రముఖ నటీనటులు ఈ సిరీస్‌లో కీలక పాత్రల్లో నటించారు.



# మనం తినేది విషమా.. ఆహారమా?



చాలామంది వండుకునే తీరిక లేక తరచూ బయట తింటారు. జ్వరం వచ్చిందని ఆసుపత్రికి వెళ్తే కలుషితాహారం, నీటి వల్ల వ్యాధు బారిన పడతారు. ఇది తీవ్ర స్థాయిలో కిడ్నీలపైనా ప్రభావం చూపిస్తాయి. మనలో చాలామంది సాయంత్రమైతే చాలు వేడివేడిగా తినాలని బయటకు వెళ్తుంటాం, నచ్చిన వంటకాలను ఇంటికే ఆర్డర్లు పెట్టు కుంటాం. కానీ వాటి రుచి గురించే తప్ప నాణ్యత, శుభ్రతల్ని పెద్దగా పట్టించుకోం. ఫలితంగా తీవ్ర అనారోగ్యాలు కొనితెచ్చుకుంటున్నాం.

**కలుషిత ఆహారంతో...** బ్యాక్టీరియా, వైరస్, రసాయనాలు వంటి హానికరమైనవి ఆహార ఉత్పత్తుల్లోకి చేరితే అవి కలుషితం అవుతాయి. ప్రాసెసింగ్, రవాణా, స్టోరేజ్, వండేటప్పుడు, నిల్వ చేసేటప్పుడు.. ఇలా ఎప్పుడైనా సరే ఈ పరిస్థితి ఎదురుకావొచ్చు. సరైన పరిశుభ్రతా పద్ధతులు పాటించకపోవడం, పరుగు మందుల వినియోగ, రుచి కోసం వాడే రసాయనాలు ఇందుకు దారి తీయొచ్చు. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అధికారుల నివేదిక ప్రకారం- మన దేశంలో సుమారు 527 రకాల ఉత్పత్తుల్లో క్యాన్సర్ కారకమైన ఇథలీన్ ఆక్సైడ్ ఎక్కువగా ఉంటోందట. వీటిల్లో నిత్యం మనం వాడే పండ్లు, కూరగాయలు, పాల ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, గుడ్లు వంటివెన్నో ఉన్నాయి. ఇక, సరిగా ఉండకని మాంసం, సీఫుడ్‌లో ఉండే సాల్మోనెల్లా, కాంపిలోబ్యాక్టర్, ఈ-కోలీ వంటి బ్యాక్టీరియాలు జీర్ణాశయ ఆరోగ్యాన్ని పాడుచేస్తామయి. అలానే, ఆహార పదార్థాలను ఎక్కువ కాలం నిల్వ చేయడం వల్ల లేదా తేమతో వచ్చే బూజు (అఫ్లాటాక్సిన్) కొన్ని సార్లు ప్రాణానికి ప్రమాదకరంగా మారుతుంది. కాడ్మియం, సీసం.. వంటివి ఒంట్లో చేరితే, కాలేయం, మూత్రపిండాలు వంటి అవయవాలతో పాటు రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుంది. అవన్నీ మహిళల పునరుత్పత్తి సామర్థ్యంపైనా తీవ్ర ప్రభావం చూపుస్తాయి.

**వంటగది పాఠాలు...** ఫ్రిజ్‌లో పెడితే పదార్థాలు పాడైపోవు అనుకుంటారు చాలామంది. అందుకే కనిపించిందల్లా అందులోకి తోసేస్తారు . అవి చూడానడనికి రుచికీ బాగున్నా మన ఆరోగ్యాన్ని పాడు చేసే బ్యాక్టీరియా వాటిలో అభివృద్ధి చెదుతుంది. పాలు, పాల పదార్థాలు, మాంసం చేపలు.. వంటివాటిని బయట నుంచి తెచ్చిన రెండు గంటల్లోపే ఫ్రిజ్‌లో పెట్టేయాలి. ముఖ్యంగా గడ్డకట్టి పదార్థాలను చల్లటి నీటిలో/ మైక్రోవేవ్ అవెన్‌లో పెట్టి కరిగించడం సురక్షితం. అలాకాకుండా వాటంతటవే కరిగిపోతయానుకుంటే అది గది ఉష్ణోగ్రత వద్దకు చేరే సరికి ఆయా పదార్థాల్లోని బ్యాక్టీరియా రెండింతలవుతుంది. ఇది ఆరోగ్యానికి ప్రమాదకరం.

◆ వండిన ఆహార పదార్థాలను గది ఉష్ణోగ్రతలో ఆరు గంటల కంటే ఎక్కువ సమయం ఉంచకూడదు. ఫ్రిజ్‌లో నాలుగు రోజుల కంటే ఎక్కువ పెట్టినవి తినొద్దు. వేడివి అరవై డిగ్రీల సెల్సియస్ అంతకంటే ఎక్కువగా, చల్లటివి నాలుగు డిగ్రీల కంటే తక్కవగా ఉండేలా చూసుకోవాలి.

◆ అసలే వర్షాకాలం ఆకుకూరలపై చిన్న చిన్న



పురుగులూ, జీవలు గుడ్డుపెడతాయి. వండుకోవడానికి ముందు వాటిని ఉప్పు, పసుపు వేసి బాగా శుభ్రం చేసి ఆరబెట్టాకే ఫ్రిజ్‌లో పెట్టాలి. తరవాత మరోసారి కడిగి వండుకోవాలి. వంటకు శుభ్రమైన నీటినే వాడాలి. సురక్షిత మంచినీటి వ్యవస్థ లేనప్పుడు ఆ నీటిని మరిగించి వాడొచ్చు లేదంటే అతిసారం ముప్పు ముంచుకొస్తుంది.

◆ పచ్చి మాంసం, కోడిగుడ్లు, చికెన్, చేపలు, వంటివాటి నుంచి క్రిములు త్వరగా వ్యాపించే ప్రమాదం ఉంది. బాగా ఉడికించాకే తినాలి. వీటిని కోసేందుకు, వాడే కటింగ్ బోర్డులు, కత్తులు, పాత్రలు కడికి ఉంచాలి.

◆ వండకుండా నేరు తినే పండ్లు, ఇతర పదార్థాల పైకి బ్యాక్టీరియా, ఫంగస్ చేరితే ఆరోగ్యానికి చేటు కాబట్టి వంటకాలు, పండ్లూ విడివిడిగా పెట్టాలి. ప్యాకేజ్ ఫుడ్‌ని కొనుగోలు చేసినప్పుడు లేబుల్స్ పరిశీలించి తీసుకోవాలి.

◆ కోడిగుడ్లు కడిగి పెట్టకూడదు. కడిగితే పెంకులోని సన్నని రంధ్రాలనుంచి బ్యాక్టీరియా లోపలికి చేరి అపాయానిన తెచ్చిపెడుతుంది. కాబట్టి, వండే ముందే కడగాలి. ◻

# కేన్సర్ బాధితులకు అవగాహన కల్పిస్తూ..

**'పునర్జన్మ' దేవుడికి ధన్యవాదాలు చెబుతుంటారు కూడా. కానీ క్యాన్సర్ బాధితుల పరిస్థితే వేరు. మహమ్మారిని ఎదుర్కొనే క్రమంలో మారిన రూపం.. ఆ సంతోషాన్ని ఆవిరయ్యేలా చేస్తుంది. దీంతో ఆత్మవిశ్వాసమూ కోల్పోతారు. వారిని తిరిగి ధైర్యంగా నిలబడేలా చేస్తోంది ఆకృతి గుప్తా. అదెలాగో తెలియాలంటే ఆమె కథ తెలుసుకుందాం..**

ఆకృతిది ఢిల్లీ. అప్పుడామెకు 17 ఏళ్లు. ఇంటర్ పరీక్షలకు సిద్ధమవుతోంది. కానీ వాటికంటే పెద్ద సవాలు ఆమె ముందు నిలిచింది. వాళ్ల నాన్నకి క్యాన్సర్. ఆ వార్తను నమ్మేలోపే బతికే అవకాశాలు చాలా తక్కువ. ఆశలు వదులుకోవడం మేలన్నారు డాక్టర్లు. అది వినగానే భయంతో బిగుసుకుపోయింది ఆకృతి. కానీ ఆమె, వాళ్లమ్మ ధైర్యం కోల్పోవద్దు అనుకున్నారు. అయినా చికిత్సలో భాగంగా తండ్రి అనుభవిస్తోన్న నరకాన్ని చూసి భయపడేవారు. అది గమనించారేమో తండ్రి వేరే వ్యాపకాలపై దృష్టి పెట్టాలనుకున్నారు. ఇంకెవరికైనా సాయపడుతుందని తన క్యాన్సర్ ప్రయాణాన్ని బుక్‌లో రాయడం మొదలుపెట్టారు. కానీ తెలియకుండానే ఆ పని ఆయనలో ఉత్సాహాన్ని నింపేది. అదిచూసి బాధిపతుల కోసం ఏదైనా చేయాలనుకుంది ఆకృతి. అప్పుడే ఈ మహమ్మారి బారినపడి ఉద్యోగం కోల్పోయిన ఓ వ్యక్తిని చూసింది. అసలే శారీరకంగా, మానసికంగా కుంగిపోతున్న వారిని ఆర్థిక ఇబ్బందులు మరింత దెబ్బతీస్తాయి. అది గమనించిన ఆమె ఓ ఎన్‌జివోతో కలిసి అలాంటివారికి సాయపడే పథకాలు, ఉపాధి మార్గాలను చూపించింది.

**అవగాహన కల్పిస్తూ...** తన సాయానికి ప్రతిఫలమా అన్నట్టు ఆశ్చర్యంగా సర్జరీతో వాళ్ల నాన్న గండం తప్పింది. అప్పటిదాకా భయంలో గడిపేసిందేమో.. ఒక్కసారిగా ఆకృతికి ఏడుపు తన్నుకొచ్చేసింది. క్యాన్సర్ బాధితులే కాదు, వాళ్ల కుటుంబీకులూ తెలియకుండానేఎంత మనోవేదనను అనుభవిస్తారో అర్థమైందామెకు. 'విన్ ఓవర్ క్యాన్సర్' అనే సంస్థతో కలిసి క్యాన్సర్, అది కుటుంబాలపై చూపే ప్రభావం, ఆ సమయంలో ధైర్యంగా ఉండాల్సిన అవసరం వంటివాటిపై అవగాహన కల్పించేది. అవసరమైనవారికి ఆర్థికసాయం అందేలానూ చూసేది. ఓ వైపు నాన్నని చూసుకోవడం, మరోవైపు చదువు, సేవ ఒకరకంగా తీరికలేని రోజుల్నే గడిపింది ఆకృతి అయినా బాధితుల కుటుంబాలతో తప్పక మాట్లాడేది. ఆ క్రమంలోనే ఆమెకు 'మా స్టెక్టమీ' చేయించుకున్న ఒకామెతో పరిచయమైంది. బ్రెస్ట్ క్యాన్సర్ కారణంగా ఆమెకు ఒక రొమ్ము తొలగించారు. దీంతో ఆ స్థానంలో వస్త్రాలు, కాగితాలు, బొమ్మలను పెట్టుకోవడం, దారాలతో గట్టిగా కట్టుకోవడం లాంటివి చేసేదామె. కానీ ఒరిపిడి వల్ల చర్మం గాయపడేది. అమ్మాయిలకు శరీరం పూర్తి మారిపోవడం ఎంత పెద్ద దెబ్బో అప్పుడే ఆమెకు తెలిసింది. దీనికి ఏదైనా పరిష్కారం కనిపెట్టాలనుకుంది ఆకృతి. చాలామంది క్యాన్సర్ నుంచి బయటపడితే 'హరియర్' అనేసానతరు కానీ..వాళ్లకు కావాల్సిన ధైర్యానినన ఎవరూ అందించరు. రొమ్ముకు సర్జరీ చేయించుకున్నవాళ్లే అందుకు ఉదాహరణ. మారిన రూపాన్ని కప్పిపుచ్చడానికి ఏవేవో చేస్తుంటారు. ఈ క్రమంలో ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతారు. నిజానికి వీళ్లకి ప్రొస్థెసిస్ రొమ్ములు, ప్యాడెడ్ బ్రాలు దొరుకుతాయి. కానీ అవి ఖరీదు ఎక్కువ. కుటుంబానికి మరింత భారం కావొద్దని వాళ్లేమో నోరు తెరవరు. అమ్మ ఫ్యాషన్ డిజైనర్. తనతో కలిసి పరిశోధనలు చేసి, వివిధ వస్త్రాలతో వాళ్లకు సాయపడేలా బ్రెస్ట్ ప్రొస్థెసిస్‌లు తీసుకొచ్చా. వైద్యుల సలహాతో తగిన మార్పులు చేసి, వాటిని అందరికీ పంచామంటోంది ఆకృతి. వాటినఇ ఎయిమ్స్ స్వయంగా పరిశీలించడమే కాదు. తమ రోగులకోసం ఆరనడర్లనీ ఇచ్చింది. ఇవన్నీ చేసూనతనే టీస్, ముంబయి నుంచి సోషల్‌సైన్సెస్‌లో పిజి పూర్తిచేసింది ఆకృతి. ఆపై 2020లో 'కాన్‌ఫెమ్' ప్రారంభించి.. తక్కువ ధరకే సిలికాన్, ఫ్యాబ్రిక్ బ్రెస్ట్ ప్రొస్థెసిస్‌లు, విగ్‌లు, క్యాన్సర్ బ్రా, స్కార్ఫ్లు వంటివెన్నో తీసుకొచ్చింది. క్యాన్సర్ బాధతులతోపాటు దాన్నుంచి బయటపడినవారికి ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్, మెంటల్ వెల్‌బీయింగ్ థెరపీ, న్యూట్రిషన్ వంటి వివిధ అంశాలపై అవగాహన, తక్కువ ఖర్చుతో సెషన్లు ఇప్పిస్తోంది. ఒకప్పుడు. చిన్న పిల్లవి. ఇవన్నీ ఎందుకు? చదువుపై దృష్టిపెట్టు అనేవారంతా ఇప్పుడు నావల్ల ఎంతోమంది ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంటే ఆనందంగా ఉందనే 25 ఏళ్ల ఆకృతి వరల్డ్ ఎకనామిక్ ఫోరం నుంచి గ్లోబల్ స్టూడెంట్ ఆంత్రప్రెన్యూర్, గత ఏడాది డయానా అవార్డు, తాజాగా యంగ్ ఆంత్రప్రెన్యూర్ వంటివెన్నో పురస్కారాలను అందుకుంది ఈమె 'టెడెక్స్ స్పీకర్ కూడా. ◻



ఆకృతి

# కాఫీ, టీ ఎంత తాగాలంటే!

**కాఫీ, టీ మంచిది కాదనే మాట అనేకసార్లు వింటుంటాం కదా! అయితే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెనర్చ్ (ఔసిఎంఆర్) తాజాగా విడుదల చేసిన ఆరోగ్యసూత్రాలు ఇలా ఉన్నాయి.**

✦ చాయ్ కానీ కాఫీ కానీ అదే మానేయ మనడం లేదు.



కాకపోతే భోజన సమయంలో మంచిది కాదు. గంట ముందు లేదా తర్వాత తాగండి. కొందరు ఆహారం తీసుకునేటప్పుడు కాఫీ, టీలు తాగితే త్వరగా అరుగుతుందని, శరీరంలో పేరుకున్న నూనెను కరిగించేస్తుందని అనుకుంటారు అన్ని నిజం కాదు.

✦ అయితే కాఫీలో ఉండే టన్నిన్స్ ఐరన్స్ గ్రహించడగంలో తోడ్పడుతుంది. కనుక ఐరన్ లోపం ఏర్పడకుండా ఉంటుంది. ఎనీమియా రాదు. అయితే కాఫీ, టీల్లో కెఫిన్ ఉంటుంది కనుకన అది మోతాదు మించిన కొద్దీ మానసిక రుగ్మతలతో సహా అనేక అనారోగ్యాలువచ్చే అవకాశం ఉంది.

✦ పరగడుపున కాఫీ తాగడం చాలామందికి అలవాటు ఇది మంచిది కాదు, ఏమైనా తిన్న తర్వాతే తాగాలి. ◻

# పొట్ట తగ్గాలా..



**చాలామంది అమ్మాయిలు ఇబ్బంది పడే అంశాల్లో పొట్ట దగ్గర కొవ్వొకటి. అది తగ్గడం కోసం కడుపు మాడ్చుకోవడం, కెలోరీలు లెక్కేసుకొని తినడం, కిలోమీటర్ల కొద్దీ నడవడం వంటివెన్నో చేస్తారు. అవసరమైన పోషకాలు అందక కొత్త సమస్యలు తెచ్చుకుంటారు. అలా కాకూడదంటే కొన్ని అలవాట్లు చేసుకుని, క్రమంగా పాటించాలి అంటున్నారు నిపుణులు. అవేంటంటే...**

- అల్పాహారం మానొద్దు. ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, పీచు ఎక్కువగా ఉండే గుడ్లు, ఓట్స్, రాగి, తాజాపండ్లు, నట్స్ వంటివాటికి దానిలో చోటివ్వాలి. ఇవి మెటబాలిజాన్ని మెరుగుపరుస్తాయి. శరీరానికి కావల్సిన శక్తినివ్వడంతోపాటు జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తాయి. రోగనిరోధకతనూ పెంచుతాయి.
- రోజూ కొద్దిసేపైనా వ్యాయామానికి చోటివ్వాలి. మధ్యస్థ స్థాయి వాటికి వారంలో రెండున్నర. గంటలైనా కేటాయించాలి. కండలతో మాకేం పని అనుకోకుండా రోజూ కొంచెం సేపు బరువులు ఎత్తి దించండి. డంబుల్స్ వగైరా కొనాల్సిన పనిలేదు కానీ. రెండు వాటర్ బాటిళ్లతో చేసినా సరే! ఇంకా గుంజీళ్లనూ జోడించుకుంటే మేలు. ఇవి కొవ్వును కరిగిస్తూనే మెటబాలిజాన్నీ మెరుగుపరుస్తాయి.
- బోర్ కొట్టినా, ఒత్తిడి పెరిగినా చిరుతిళ్లవైపు మనసు మళ్లుతుంది. అందుబాటులో బాదం, తాజా పండ్లు, క్యారెట్, కీర వంటి కాయగూరల ముక్కలను దగ్గర ఉంచుకొని తింటే సరి. ఇవి ఆకలిని అదుపు చేయడమే కాదు, జీర్ణక్రియనీ మెరుగుపరుస్తాయి.
- నీళ్లు బాగానే తాగుతున్నారా? ఇదీ 'పొట్ట'కు కారణమే! కనీసం 2 లీటర్లు తాగుతున్నారో లేదో చూసుకోండి. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేస్తూనే ఆరోగ్యాన్నీ మెరుగుపరుస్తాయి. మజ్జిగ, హెర్బల్ టీ, పండ్ల రసాల రూపంలో తీసుకున్నా మంచిదే. ఇంకా ఏం తింటున్నాం, తాగుతున్నాం అన్నది గమనించుకుంటే ఉండాలి. కాబట్టి, తినేటప్పుడు ఫోన్, టీ, పుస్తకాలను దూరంగా ఉండాలి.
- . చివరగా ఒత్తిడి కూడా ఈ సమస్యకు మూలమే. పైగా త్వరగా కొవ్వు కరగకుండా చేస్తుంది. కాబట్టి, ధ్యానం, బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు వగైరా చేస్తూ దాన్నీ అదుపులో పెట్టుకోండి. శారీరకరంగా, మానసికంగా ఆరోగ్యంగా అవ్వడమే కాదు.. పొట్టదగ్గర సహా అనవసరం కొవ్వు కరగడం ఖాయం. ◻

# ఈ ఫ్యాన్ గాలిలో ప్రశాంతత..

బయట ఎండలో కాసేపు ఉంటే చాలు. సూర్యుడు మనలోని శక్తినంతా స్ట్రా వేసుకుని పీల్చుకున్నట్లే ఉంటుంది. అలాంటప్పుడు ఇంట్లోకి వచ్చీ రాగానే చల్లగాలి కావాలనుకుంటాం కదా! ఇప్పుడంటే ఏసిల వాడకం ఎక్కువయింది కానీ, నిజానికి టేబుల్ ఫ్యాన్ ఇచ్చే గాలి ప్రశాంతతే వేరు. బాగా చెమటలు పట్టి, ఉక్కపోతగా ఉన్నప్పుడు అలా ఫ్యాన్ ముందు ముఖం ఉంచితే చాలు. మనసంతా ఊహాలోకంలో రెక్కలు కట్టుకుని విహరి స్తున్న ట్లు అని పిస్తుంది. గిర గిరా తిరిగే రెక్కల గాలి, మనల్ని స్వేచ్ఛా లోకం లోకి తీసు కెళ్తుంది. అంతెం దుకు, హాయిగా సోఫాలో కూర్చుని కళ్లు మూసుకుంటే.. ఏదో సముద్ర తీరాన వీచే చల్లగాలే మనల్ని తాకుతున్నట్లు ఉంటుంది. ప్రస్తుతం హెయిర్ డ్రయ్యర్‌లు వచ్చాక మన దీన్ని పట్టించుకోవడం లేదు కానీ అంతకుముందు తలస్నానం చేశాక మన జుట్టుని ఫ్యాన్ దగ్గర ఆరబెట్టుకోవడం, ఆ ఎగురుతున్న జుట్టును చూసి చిన్నపాటి దేవకన్యగా ఫీలవడం అదో థ్రిల్. ఇక, చిన్నప్పుడు ఈ టేబుల్‌ఫ్యాన్ ముందు నిలబడి మాట్లాడితే.. జుయ్‌జుయ్‌మని శబ్దం రావడం..భలే సరదా ఆట ఏంటి? ఈ అనుభూతి మీకూ కావాలనిపిస్తోందా? అయితే, ఓసారి పంకా స్విచ్ ఆన్ చేయాల్సిందే! ◻



# ఎవరు ధర్మాత్ముడు ?

ఒకసారి 'గురవర్యా! ధర్మాత్ముడైన రాజు ఎవరో కాస్త తెలియజేయండి అంటే సూతమహర్షిని అడిగాడో ముని. అప్పుడు లోకంలో ఎందరు రాజులున్నా ధర్మాతుడైన రాజు మాత్రం జన మేజయుడు. రాజు అన్ని పనులూ చేయనవసరం లేదు. కర్తవ్యాలను నిర్వర్తిసే చాలు. దేశరక్షణ మొదటిది. తాను కానీ, తన పరివారం కానీ ప్రజల కష్టాలు తీర్చడం రెండోది. వీటిని సమర్థంగా పోషించా డాయన. సంవత్సరం పొడవునా యజ్ఞయాగాదులు నిర్వహించి లోక శ్రేయస్సు కలిగించేవాడు. ఆయనోసారి సత్రయాగం తలపెట్టినప్పుడు ఆవరణను పరిచారకులు శుభ్రం చేయసాగారు. అప్పుడు సరమ దేవత కొడుకు సారమేయుడు శునక రూపం ధరించి అక్కడి ఏర్పాట్లు చూస్తున్నాడు. కుక్క యజ్ఞ భూమిలో ఉండటం అపశకునం కనుక దాన్ని రాజు సోదరులు శ్రుత, భీమ, ఉగ్రసేనులు గాయపరిచి తరిమేశారు. సరమకు విషమం తెలిసి రాజు వద్దకు వచ్చి 'ఏ తప్పు చేయాని నా బిడ్డ నీ తమ్ముళ్లు గాయపరిచారు కనుక నీకూ, నీ ప్రజలకూ, నీ సోదరులకూ పాపం కలుగుతుంది. దీనివల్ల ప్రకృతి వైపరీతానయలు కలుగుతాయి' అని శపించి వెళ్లింది. రాజు ఆలోచించాడు. అంటే వ్యాధులూ, వరదలూ, భూకంపాలూ రావచ్చు. అలాంటి ప్రమాదాలు సంభవించకుండా ప్రకృతిని ప్రసన్నం చేసుకోవాలనుకున్నాడు. సోమశ్రవుడు అనే పురోహితుడి సాయంతో వైపరీత్యాల నుంచి కాపాడుకున్నాడు. అందుకే మహాభారత కథ జనమేజయుడు, అతణ్ణి ధర్మమార్గన నడిపించిన శునకంతో ఆరంభమైంది. అదే కుక్క యమ ధర్మరాజు రూపంలో పాండవులను ధర్మమార్గన నడిపి భారతానికి సమాప్తం పలికింది. ఈ కారణంగానే భారతం ధర్మంతో, శునకంతో మొదలై అవే అంశాలతో పరిసమాప్తమ య్యింది. అందువల్ల శక్తి ఉంది కదాని బలహీనులను అవమానించకూడదు. అదే ఈ కథలో సందేశం అంటూ వివరించాడు సేతమహర్షి. ◻



ఆధ్యాత్మికం

# పనిలో ఉన్నా ప్రేమగా !

**'బిజీ' ఎంత చిన్న పదం! కానీ ఇద్దరి మధ్యా దూరానికి కారణమయ్యే ప్రధాన కారణాల్లో ఇదీ ఒకటంటే నమ్ముతరా? భార్యాభర్తలిద్దరూ సంపాదించక తప్పని రోజులివి. అలాగని పనిలోనే మునిగి తేలితే ప్రేమించిన వారు దూరమవుతారు. అలా కావొద్దంటే..**

ఇద్దరికీ రోజంతా పనితోనే సరిపోతుంది. క్షణం తీరిక దొరకదు అనే అనుకుందాం. సాయంత్రం కాసేపైనా మాట్లాడుకునే వీలు ఉంటుందిగా! ఆ సమయం భాగస్వామితో గడపండి. పనులు, ఆఫీసు, బంధువులు, స్నేహితుల సంగతులు అన్నీ పక్కన పెట్టేయండి. మీకు సంబంధించినవే మాట్లాడుకోండి. ఫోన్, టివిల జోలికీ వెళ్లొద్దు. ఒకరు మాట్లాడుతోంటే మరొకరు శ్రద్ధగా వినాలి. ఇది ఇద్దరి మధ్యా అన్యోన్నతను పెంచుతుంది. మనిషి ఎంత దూరంగా ఉన్నా.. టెక్నాలజీ మనసుల్ని దగ్గర చేస్తోంది కదాః దాని సాయం తీసుకోండి ఒక సమయం పెట్టుకోండి. వాయిస్ ఏదా వీడియో కాల్‌లో తప్పక మాట్లాడు కోండి. కాస్త ఖాళీ దొరికినప్పుడు తిన్నావా? ఈ రోజు చాలా పనుంది, నువ్వెలా ఉన్నావ్ ఇలా చిన్నదైనా మెసేజ్ లేదా వాయిస్ మెసేజ్ పంపండి. ఓ పువ్వు, మొక్క, పెయింటింగ్, భవనం.. ఆ రోజు చూసినవాటిల్లో ఏది నచ్చినా ఫొటో,న వీడియోల రూపంలో పంచుకోండి. ప్రతిక్షణం తన గురించి ఆలోచిస్తున్నారన్న భావన ఎందుటివారికి ఎంత భరోసానిస్తుందో!◻



ఒక్కోసారి శరీరంలోని కొన్ని వ్యవస్థలు గాడి తిప్పితే ఆ ప్రభావం చర్మంపై కూడా ఉంటుంది. ప్రత్యేకించి రక్త ప్రసరణ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోతే పలు రకాల చర్మ సమస్యలు ఉత్పన్నమవుతాయి. రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉంటే శరీరంలో ఆక్సిజన్ సరఫరా శాతం క్రమంగా పెరుగుతుంది. శరీరంలోని హానికారక పదార్థాలు, విషతుల్యాలు తొలిగిపోతాయి. ఫలితంగా చర్మం లోలోపలి నుంచే నిగారింపును సంతరించుకుంఉంది అని సూచిస్తున్నారు సౌందర్య నిపుణులు. మరి వారు సూచిస్తున్నట్లు రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరును మెరుగుపరుచుకుని, అందంగా మెరిసిపోవాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..

# అందానికి అయిదు చిట్కాలు..

**1. వ్యాయామం చేయండి..** వ్యాయామాలు, వర్కవుట్లను జీవనశైలిలో భాగం చేసుకుంటే శరీర ఆరోగ్యంతో పాటు చర్మంసౌందర్యాన్ని సంరక్షించుకోవచ్చు. వ్యాయామాలు చేయడం వల్ల హృదయ స్పందనల రేటు పెరుగుతుంది. ఫలితంగా శరీరంలో రక్త ప్రసరణ భాగుంటుంది. రన్నింగ్, యోగా, హై ఇంటెన్సిటీ ఇంటర్వల్ ట్రైనింగ్.. లాంటి వ్యాయామాలను వారంలో 5 రోజులు చొప్పున కనీసం 30 నిమిషాల పాటు చేస్తే రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరు మెరుగవుతుంది.



**2. హెల్దీ ఫుడ్....** చక్కెర ఉప్పు ఎక్కువగా ఉన్న పదార్థాలను ఆహారంగా తీసుకోకపోవడం ఎంతో ఉత్తమం. వీటి స్థానంలో ఆకుపచ్చని కూరగాయలు, సిట్రస్ పండ్లను డైట్‌లో భాగం చేసుకుంటే బాగుంటుంది. ఇందులో సమృద్ధిగా ఉండే ఫైబర్ రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంతోపాటు శరీరంలో రోగ నిరోధక శక్తి పెంచుతుంది.



**3. ఫ్లూయిడ్స్ ఎక్కువగా...** ఎలాంటి రసాయన ఉత్పత్తులు వాడకుండా సహజమైన పద్ధతుల్లో అందంగా మెరిసిపోవాలంటే మంచినీటికి మించిన సాధనం మరొకటి లేదు. చర్మ సౌందర్య నిపుణులు కూడా ఎక్కువగా ఇదే మాట చెబుతుంటారు. శరీరంలో నీటి శాతం తగ్గడం వల్ల విషతుల్యాలు, హానికారక పదార్థాలు పెరిగిపోతాయి. ఈ ప్రభావం ఉండేలా జాగ్రత్త పడాలి. ఈ క్రమంలో మంచి నీటితో పాటు కొన్ని రకాల ఫ్రూట్‌జ్యూస్‌లను తీసుకున్నా మంచి ఫలితముంటుంది.

**4. ఫేషియల్ మసాజ్..** కొన్ని రకాల ఫేషియల్ మసాజ్‌ల వల్ల కూడా చర్మం సహజంగా మెరుపును సంతరించుకుంటుంది. ఈ మసాజ్‌ల వల్ల ముఖం, చర్మంపై ఉండే లింఫ్ గ్రంథులపై మరనదన జరిగి ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలు, విషతుల్యాలు తొలగిపోతాయి. అంతేకాదు. శరీరంలోని అన్ని భాగాలకు సక్రమంగా ఆక్సిజన్ అందుతుంది. ఫలితంగా చర్మం మృదువుగా, తాజాగా మారుతుంది. రోజూ కనీసం 10-15 నిమిషాల పాటు ఇలా ఫేషియల్ మసాజ్ చేసుకుంటే కొద్ది రోజుల్లోనే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మసాజ్ కోసం జేడ్ రోలర్ వంటి పరికరాలను కూడా వాడచ్చు.



**5. ఆ అలవాట్లను దూరం చేసుకోండి!...** స్మోకింగ్, మద్యపానం లాంటి అలవాట్లు ఉన్నవారు వీలైనంతవరకు వాటికి దూరంగా ఉండడం ఉత్తమం. ఇవి రక్త ప్రసరణ వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయి. ప్రత్యేకించి పొగాకు సంబంధిత పదార్థాలు రక్త ప్రవాహానికి అడ్డుపడతాయి. ఫలితంగా రక్తపోటు గుండెపోటు లాంటి సమస్యలకు లోను కావడంతో పాటు చర్మం నిగారింపును కోల్పోతుంది. ◻

# ఇంగ్లండ్‌దే టెస్ట్ సిరీస్



## 2-0 తేడాతో విండీస్ ఓటమి

**న్యూఢిల్లీ:** టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ క్రికెట్ చరిత్రలో భారీ స్కోరు నమోదు చేసింది. ట్రెంట్‌బ్రిడ్జ్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 241 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ రెండు ఇన్నింగ్స్‌ల్లో 400కు పైగా స్కోరు చేసింది. 147 ఏళ్ల ఇంగ్లీష్ క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. ఇదే మ్యాచ్‌లో వెస్టిండీస్ సైతం తొలి ఇన్నింగ్స్‌లో 400కు పైగా స్కోర్ చేయడం విశేషం. ఓ టెస్ట్ మ్యాచ్‌లో ఒకటి, రెండు, మూడు ఇన్నింగ్స్‌ల్లో 400కు పైగా స్కోర్లు నమోదు కావడం ఇదే మొదటిసారి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 416 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 425 పరుగులు చేయగా, వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 457 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 143 పరుగులు చేసింది. కాగా 385 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వెస్టిండీస్ యువ స్పిన్నర్ క్షయబ్ బషీర్ బాదేయడంతో (5/41) 143 పరుగులకే కుప్పకూలింది.
తొలి ఇన్నింగ్స్‌లో 400కు పైగా స్కోర్ చేయడంతో పాటు, 41 పరుగుల కీలకమైన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సాధించిన విండీస్ సెకండ్ ఇన్నింగ్స్‌లో చేతులెత్తేసింది. బషీర్‌తో పాటు, క్రిస్ వోక్స్ (2/28), అట్కిన్సన్ (2/49), మార్క్ వుడ్ (1/17) విండీస్ పతనాన్ని శాశించాయి. విండీస్ ఇన్నింగ్స్‌లో క్రెయిగ్ బ్రాత్‌వైట్ 47 పరుగులు, జేసన్ హోల్డర్ 37 పరుగులు, మికైల్ లూయిస్ 17 పరుగులు, జాషువ డసిల్వ 14 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు.
కాగా ఈ మ్యాచ్‌లో గెలుపుతో ఇంగ్లండ్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 తేడాతో కైవసంచేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ 121 పరుగులు, సెకెండ్ ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ 51 పరుగులు చేసిన ఓలీ పోప్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో కవెమ్ హాడ్జ్ 120 పరుగులతో సెంచరీ చేసి ఆకట్టుకోగా, ఇంగ్లండ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో హ్యారీ బ్రూక్ 109 పరుగులు, జో రూట్ 122 సెంచరీలతో సత్తా చాటారు.



## పంచ్‌కు పతకం పడేనా?

### ఒలింపిక్స్ ఆశల పల్లకిలో భారత్ బాక్సర్లు

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్ల పంచ్‌లకు పతకాలు పడతాయనే ఆశతో అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ సారి పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ నుండి 6గురు బాక్సర్లు అర్హత పొందారు. మహిళల 50 కేజీల విభాగంలో నిఖత్ జరీన్, 54 కేజీల విభాగంలో ప్రీతి పవార్, 57 కేజీల విభాగంలో జైస్మిన్ లంబోరియా, 75 కేజీల విభాగంలో లవ్లీనాలు భారత్ తరపున ఒలింపిక్స్‌లో పోటీ పడుతున్నారు. ఇక పురుషుల 51 కేజీల విభాగంలో అమిత్ పంఘాల్, 71 కేజీల విభాగంలో నిశాంత్ దేవ్ గోదాలోకి దిగుతునారు. ఈ ఆరుగురిలో అమిత్, లవ్లీనాలకు ఇవి రెండో ఒలింపిక్స్ కాగా, నిశాంత్, నిఖత్, ప్రీతి, జైస్మిన్ తొలిసారి ఒలిపిక్స్‌లో ఆడనున్నారు. వరుసగా రెండు సార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన నిఖత్ జరీన్‌పైనే అందరి దృష్టి ఉంది.
ఆసియా క్రీడల్లో, కామన్వెల్త్ గేమ్స్‌లో, ఆసియా ఛాంపియన్‌షిప్‌లో పతకాలు నెగ్గిన నిఖత్ తొలి ప్రయత్నంలోనే ఒలింపిక్ పతకం సాధించే అవకాశాలు ఉష్కలంగా ఉన్నాయి. కాగా వందేళ్ల కంటే ఎక్కువ చరిత్ర ఉన్న ఒలింపిక్స్ బాక్సింగ్ క్రీడాంశంలో భారత్ నుండి తొలిసారి 1948 లండన్ ఒలిపింక్స్‌లో ఏకంగా ఏడుగురు బాక్సర్లు పోటీపడ్డారు. ఆతర్వాత 1952 హెల్సింకి ఒలింపిక్స్‌లో నలుగురు భారత బాక్సర్లు బరిలోకి దిగారు. అయితే ఈ రెండు ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్లు ఆకట్టుకోలేకపోయారు. హెల్సింకీ ఒలింపిక్స్ తర్వాత మరో నాలుగు ఒలిపింక్స్ క్రీడల్లో భారత్ నుండి ప్రాతినిధ్యం కరువైంది. మళ్లీ 1972 మ్యూనిక్ ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్లు పోటీ పడ్డారు. అప్పటి నుండి ప్రతీ ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో 75 కేజీల విభాగంలో విజేందర్ సింగ్ కాంస్య పతకాన్ని భారత్‌కు బాక్సింగ్‌లో తొలిసారి అందించాడు. 2012 లండన్ ఒలింపిక్స్‌లో 51కేజీల విభాగంలో మేరీ కోమ్, 2020 టోక్యోఒలిపిక్స్‌లో 75కేజీల విభాగంలో లవ్లీనా బొర్గొహైన్ కాంస్యపతకాలు గెలిచారు.



## మహిళల టోర్నీలో రన్నరప్‌గా సహజ

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబ్ల్యూ75వ మహిళల టోర్నీలో తెలంగాణకు చెందిన క్రీడాకారిణి యామలపల్లి సహజ డబుల్స్‌లో రన్నరప్‌గా నిలిచింది. అమెరికాలోని ఇండియనా రాష్ట్రంలోని ఇవాన్స్‌విల్లె పట్టణంలో ఈ టోర్నీ జరిగింది. డబుల్స్ ఫైనల్లో భారత్ నుండి సహజ-జపాన్‌కు చెందిన హిరోకో కువాటా జోడీ 2-6, 0-6తో స్పెయిన్‌కు చెందిన అలీసియా లినానా-అర్జెంటీనాకు చెందిన మెలానీ క్రివోజ్ ద్వయం చేతిలో ఓడిపోయింది. సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో సహజ 7-5, 2-6, 6-7 (6ఞ8)తో రష్యాకు చెందిన ఇరీనా షమనోవిచ్ చేతిలో పోరాడి ఓటమిపాలైంది.

## నైట్ రైడర్స్‌పై ముంబై ఇండియన్స్ విక్టరీ



### 4 వికెట్ల తేడాతో గెలుపు

### ప్లే ఆఫ్స్‌లోకి అర్హత

**న్యూఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2024లో ముంబై ఇండియన్స్ న్యూయార్క్ వరుసగా రెండో ఏడాది ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. లాస్ ఏంజెలెస్ నైట్ రైడర్స్‌తో సోమవారం జరిగిన కీలక మ్యాచ్‌లో ఆ జట్టు 4 వికెట్ల తేడాతో విక్టరీ కొట్టింది. ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే ముంబై ఇండియన్స్ ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో పట్టుదలతో ఆడిన ముంబై ఇండియన్స్ న్యూయార్క్ ఎట్టకేలకు విజయం సాధించి ప్లే ఆఫ్స్‌కు చేరుకుంది. తొలుత బ్యాటింగ్‌న చేపట్టిన నైట్ రైడర్స్ రషీద్ ఖాన్ (4-0-22-3), నోష్తుష్ కెంజిగే (4-0-22-2), ట్రెంట్ బౌల్ట్ (4-0-38-2), రొమారియో షెపర్డ్ (4-0-30-1), కీరన్ పోలార్డ్ (1-0-0-1) ధాటికి 19.1 ఓవర్లలో 130 పరుగులకు ఆలౌట్ అయింది. నైట్ రైడర్స్ ఇన్నింగ్స్‌లో ఆండ్రీ రసెల్ 21 బంతుల్లో 35 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలువగా, జేసన్ రాయ్ 23 బంతుల్లో 27 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్, నితీష్ కుమార్ 15 పరుగులు, స్పెన్సర్ జాన్సన్ 10 పరుగులతో రెండంకెల స్కోర్లు చేశారు, సునీల్ నరైన్ 6 పరుగులు, ఉన్ముక్త్ చంద్ 9 పరుగులు, డేవిడ్ మిల్లర్ 6 పరుగులు, సైఫ్ బదార్ 9 పరుగులు, కోర్నే డ్రై 1 పరుగులు, ఆలీ ఖాన్ ఒక్క పరుగు చేయకుండా నిరాశపరిచారు.
ఇక 131 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 17 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి విజయ తీరాలకు చేరింది. డెవాల్డ్ బ్రెవిస్ 19 బంతుల్లో 27 పరుగులు, 5 ఫోర్లు, నికోలస్ పూరన్ 28 బంతుల్లో 35 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సర్లతో ఓ మోస్తరు స్కోర్లతో రాణించగా, ఆఖర్లో పోలార్డ్ 12 బంతుల్లో 33 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లతో నాటౌట్‌గా వీర బాదుడు బాదాడు. నైట్ రైడర్స్ బౌలర్లలో నరైన్ 2 వికెట్లు, స్పెన్సర్ జాన్సన్, డ్రై, రసెల్, ఆలీ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. ఈ ఓటమితో లాస్ ఏంజెలెస్ నైట్ రైడర్స్ టోర్నీ నుండి నిష్క్రమించింది. వాషింగ్టన్ ఫ్రీడం, శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్, టెక్సాస్ సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ న్యూయార్క్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి.

## పసికూన నేపాల్‌పై పాక్ ప్రతాపం

**న్యూఢిల్లీ:** మహిళల ఆసియా కప్‌లో పాకిస్థాన్ పసికూన నేపాల్‌పై తన ప్రతాపాన్ని చూపించింది. నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో భారత్ చేతిలో చిత్తుగా ఓడిన పాక్ నేపాల్‌పై విరుచుకు పడింది. నేపాల్ నిర్దేశించిన 109 పరుగుల లక్ష్యాన్ని పాక్ 11.5 ఓవర్లలోనే ఛేదించింది. తద్వారా గ్రూప్-ఏలో రెండో స్థానానికి ఎగబాకింది. ఈ గ్రూప్‌లో భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే తొలుత బ్యాటింగ్ చేసిన నేపాల్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 108 పరుగులు మాత్రమే చేయగలిగింది. పాక్ బౌలర్లు పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు, మైదానంలో పాదరసంలా కదిలారు. పాక్ ఆటగాళ్లు ముగ్గురు నేపాల్ బ్యాటర్లను రనౌట్ చేశారు. సైదా ఇక్బాల్ 2 వికెట్లు, ఫాతిమా సనా ఓ వికెట్ పడగొట్టారు. నేపాల్ ఇన్నింగ్స్‌లో కబిత జోషి 31 పరుగులతో నాటౌట్‌గా టాప్ స్కోరర్‌గా నిలువగా, సీతా రనా మగర్ 26 పరుగులు, పూజా మహతో 25 పరుగులు, కబిత కన్వర్ 12 పరుగులు చేశారు. ఇక స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ ఆడుతూ పాడుతూ విజయతీరాలకు చేరింది. ఓపెనర్ల గుల్ ఫెరోజా 35 బంతుల్లో 57 పరుగులు, 10 ఫోర్లు, మునీబా అలీ 34 బంతుల్లో 46 పరుగులు, 8 ఫోర్లు చేసి నాటౌట్‌తో నేపాల్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్నారు. కాగా టీమిండియా తమ తదుపరి మ్యాచ్ ఈ నెల 23వ తేదీన నేపాల్‌తో తలపడనుంది.

## ఆర్థిక సవాళ్లపై అంచనాలు

**న్యూఢిల్లీ, జులై 22:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి మంగళవారం బడ్జెట్ సమర్పిచనున్న వేళ సోమవారం ఆర్థిక సర్వేను సభ ముందుంచారు. దీంతో పాటు గణాంక అనుబంధాన్ని కూడా సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును, రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎనకమిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఎకనామిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనమిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒక రోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



మాట్లాడుతూ, ఆర్థిక సర్వేలో 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ దేశ వాస్తవ జిడిపి 6.5-7శాతం వృద్ధి చెందుతుం దని అంచనా. బడ్జెట్ 2024-25లో ఈజ్ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై చాలా నిర్ణయాలు తీసుకున్నాం. దాదాపు 11 దశల్లో దీనిపై చర్చలు జరిగాయి. ముఖ్యంగా 63 నేరాలను డీక్రిమినైజేషన్ చేయడం వల్ల ప్రస్తుతం కంపెనీలు సమర్థంగా కొనసాగుతున్నాయి అన్నారు.

## వడ్డీరేట్లను తగ్గించిన చైనా

**బీజింగ్, జులై 22:** చైనా కేంద్ర బ్యాంకు 'పీపుల్స్ బ్యాంకు ఆఫ్ చైనా' కీలక నిర్ణయం తీసుకుంది. వడ్డీరేట్లను తగ్గిస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఐదేళ్ల లోన్ ప్రైమ్ రేటుతో పాటు యేడాది రుణరేట్లను కూడా తగ్గిస్తున్నట్లు తెలిపింది. తనఖా రుణాలకు ప్రామాణికంగా తీసుకొనే ఐదేళ్ల వడ్డీరేట్లను చైనా కేంద్ర బ్యాంకు పది బేసిస్ పాయింట్లు తగ్గించి 3.85 శాతానికి చేర్చింది. యేడాది కాలపరిమితితో కూడిన రుణరేట్లను 3.35 శాతంగా నిర్ణయించింది. రుణాలు తీసుకునేటప్పుడు బ్యాంకుల్లో ఉంచాల్సిన తనఖా నిబంధనలను కూడా సులభతరం చేసింది. బాండ్ మార్కెట్‌పై ఒత్తిడిని తగ్గించడమే తమ లక్ష్యమని



పేర్కొంది. కొవిడ్ సంక్షోభం నుంచి చైనా ఆర్థిక వ్యవస్థ ఇంకా పూర్తిగా కోలుకోలేదు. ముఖ్యంగా స్థిరాస్తి రంగం కుదేలైంది. గత త్రైమాసికంలో దేశ వృద్ధిరేటు 4.7 శాతానికి కుంగింది. ప్రభుత్వం నిర్దేశించుకున్న ఐదు శాతం లక్ష్యానికి ఇది దూరంగా ఉంది. తాజా వడ్డీరేట్ల కోత నిర్ణయంతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతుందని అక్కడి ప్రభుత్వం భావిస్తోంది. స్థిరాస్తి రంగం తిరిగి కోలుకుంటుందని ఆశిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు వడ్డీరేట్లను భారీగా పెంచిన విషయం విదితమే. కొవిడ్ సమయంలో ఇచ్చిన ఉపశమన ప్యాకేజీల వల్ల వ్యవస్థలో ద్రవ్య లభ్యత పెరిగి ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయిలకు చేరింది. ధరల భారాన్ని తగ్గించడం కోసం వడ్డీరేట్లను భారీగా పెంచాయి. ఫలితంగా ద్రవ్యోల్బణం పూర్తిగా దిగి రాకపోయినప్పటికీ, కొంతమేర శాంతించింది. దీంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ సహా ప్రపంచ వ్యాప్తంగా వడ్డీరేట్లను తగ్గించే యోచనలో ఉన్నాయి. ఈ తరుణంలో చైనా నుంచి తాజా ప్రకటన రావడం విశేషం.



## స్విగ్గీలో వాటాలపై అమెజాన్ చర్చలు!

**ముంబై, జులై 22:** వేగంగా పెరుగుతున్న భారత క్విక్ కామర్స్ మార్కె ట్లోకి ఇప్పటికే పెద్ద ఆటగాళ్లు అడుగు పెట్టిన విషయం విదితమే. జెప్టో, టాటా బిగ్‌బాస్కెట్, స్విగ్గీ, జొమాటో సహా మరికొందరు తమ వ్యాపారాలను నిమిషాల్లో డెలివరీ పేరుతో కొనసాగిస్తున్నారు. ఇలాంటి సమయంలో అమెరికాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియాలో తన క్విక్ కామర్స్ వ్యాపారానికి సంబంధించిన సంభావ్య ఒప్పందం కోసం స్విగ్గీని సంప్రదించిందని ఇన్‌స్టామార్ట్ వర్గాలు చెప్పినట్లు నివేదికల ప్రకారం తెలుస్తోంది. ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్‌గా కొనసాగుతున్న స్విగ్గీ ఇప్పటికే రూ.10,400కోట్ల ఐపిఒను ఫ్లోట్ చేసేందుకు సెబి వద్ద ముసాయిదా పత్రాలను దాఖలు చేసిన క్రమంలో తాజా పరిమాణాలుచోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం అమెజాన్ కొనసాగుతున్న ప్రీ-ఐపిఒ ప్లేస్‌మెంట్ సమయంలో వాటాను కొనుగోలు చేయడం లేక ఇన్‌స్టామార్ట్ కోసం కొనుగోలును ప్రతిపాదించడంపై ఆసక్తి చూపుతున్నట్లు తెలిసింది. అయితే అధికారికంగా ఇలాంటి ప్రయత్నాలపై ఎటు వంటి ప్రకటన చేయలేదు. చర్చలుముందుకు సాగడా నికి సీటెల్‌లోని అమెజాన్ ప్రధాన కార్యాలయం నుంచి వేగవంతమైన చర్య అవసరమని మూలాలు సూచించాయి. ఒప్పందం సంక్లిష్టమైన నిర్మాణం కారణంగా ముందస్తు చర్చలు లావాదేవీకి దారి తీయకపోవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో స్విగ్గీ తన క్విక్ కామర్స్ వ్యాపారాన్ని మాత్రమే అమెజాన్‌కు విక్రయించబోదని తెలుస్తోంది. ఇదే క్రమంలో వృద్ధి మందగిస్తున్న ఫుడ్ డెలివరీ మార్కెట్‌పై అమెజాన్ ఆసక్తి చూపడం లేదని తెలిసింది. అయితే ప్రస్తుతం స్టార్టప్ సంస్థ స్విగ్గీ విలువ మొత్తం 10-12 బిలియన్ డాలర్లు ఉన్నందున కంపెనీని పూర్తిగా కొనే అవకాశాలు కనిపించడం లేదని తెలుస్తోంది. ఇది ఖరీదైన డీల్‌గా ఉన్నందున, అమెజాన్ సాధారణంగా మైనారిటీ వాటాలను తీసుకోదు.


## యూట్యూబ్‌లో అంతరాయం..



**న్యూఢిల్లీ, జులై 22:** గూగుల్‌కు చెందిన ప్రముఖ విడియో ప్లాట్‌ఫాం యూట్యూబ్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. యూట్యూబ్ యాప్, వెబ్‌సైట్‌లో ఈ అంతరాయం ఏర్పడింది. విడియోలు అప్‌లోడ్ కావడం లేదంటూ పలువురు యూజర్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం మధ్యాహ్నం 1.30 గంటల నుంచి ఈ సమస్య ప్రారంభమైంది. ఈ అంతరాయానికి గత కారణమేంటన్నది తెలియరాలేదు. యూట్యూబ్ దీనిపై ఇంకా అధికారికంగా స్పందించలేదు. కేవలం విడియోల అప్ లోడింగ్ విషయంలోనే ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో చిన్నపాటి సాంకేతిక సమస్య అయి ఉంటుందని టెక్ నిపుణులు చెబుతున్నారు.

## యేటా 78.5 లక్షల కొలువులు అవసరం

**న్యూఢిల్లీ, జులై 22:** దేశంలో శ్రామిక జనాభా క్రమంగా పెరుగుతోందని ఆర్థిక సర్వే వెల్లడించింది. వారి అవసరాలకు అనుగుణంగా వ్యవ సాయేతర రంగంలో ఉపాధి కల్పన జరగాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. 2030 నాటికి యేటా దేశ ఆర్థిక వ్యవస్థలో 78.5 లక్షల ఉద్యోగాల సృష్టి అవసర మని స్పష్టం చేసింది. పనిచేసే సామర్థ్యం ఉన్నవారందరికీ ఉద్యోగాలు అవసరం లేదని, వీరిలో కొంతమంది ఉద్యోగాలు ఇచ్చే స్థాయిలో ఉంటారని వ్యాఖ్యానించింది. మరికొందరు స్వయం ఉపాధి పొందే అవకాశం ఉందని తెలిపింది. 2023 నాటికి వ్యవసాయ రంగంలో శ్రామిక జనాభా 45.8 శాతంగా ఉన్నట్లు సర్వే వెల్లడించింది. 2047 నాటికి ఇది 25శాతానికి తగ్గుతుందని పేర్కొంది. ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహకాలు, ముద్ర, మిత్ర టెక్స్‌లైట్ వంటి పథకాలను మరింత పటిష్టం చేయడం ద్వారా వచ్చే ఐదేళ్లలో వ్యవసాయేతర రంగాల్లో పెద్దఎత్తున ఉద్యోగాలు సృష్టించే అవ కాశం ఉందని తెలిపింది. ఫలితంగా కార్మిక శక్తిని సంఘటిత రంగంలోకి తీసుకు రావా లన్న దీర్ఘకాల లక్ష్యం కూడా నెరవేరుతుందని పేర్కొంది. ఫలితంగా వారికి సామాజిక భద్రత పథకాలను విస్తరించే వెసులుబాటు ఉంటుందని వివరించింది. భూ చట్టాలు సహా ఇతర నిబంధనల ను సడలించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఉపాధి అవకాశాలను మెరుగుపరచవచ్చని సర్వే సూచించింది. వివిధ నైపుణ్యాలకు చెందిన ఉద్యోగాలపై కృత్రిమ మేధ ప్రభావం ఎలా ఉంటుందనే విషయంలో తీవ్ర అనిశ్చితి నెలకొందని ఆర్థిక సర్వే పేర్కొంది. అయితే ఈ




అధునాతన సాంకేతికత వల్ల ఆవిష్కరణలు ఊపందుకుంటున్నా యని, రాబోయే రోజుల్లో పని విధానాల్లో సమూల మార్పులు ఉండే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని రంగాల్లో పెద్దఎత్తున ఆటోమేషన్ రాబోతోందని తెలిపింది. సృజనాత్మక రంగంలో ఏఐ సాధనాల వినియోగం పెరుగుతుందని పేర్కొంది.

# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. మంగళవారం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో సూచీలు రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా మార్కెట్ అంచనాలు అందుకోని కారణంగా రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. లాంగ్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్ విషయంలో ఏమైనా మార్పుటు చేస్తారా అనే దానిపై దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సెన్సెక్స్



ఉదయం 80,408.90 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. చివరికి సెన్సెక్స్ 102 పాయింట్లు నష్టపోయి 80,502 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 21.65 పాయింట్లు క్షీణించి 24,509.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.67గా ఉంది. సెన్సెక్స్‌లో ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, ఎస్‌బిఐ, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 82.56 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2406 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.